అక్షర కలం తెలుగు దిన పత్రికలో
పదవి విరమణ, కోర్టు నోటీసులు,
జన్మదిన, వ్యాపార అభివృద్ధి కొరకు
మరియు అన్ని రకాల ప్రకటనలు
ప్రచురించబడును.
సంప్రదించండి
93962 18955
aksharakalam@gmail.com
అక్షర కలం
తెలుగు దినపత్రిక

epaper. aksharakalam. com

# అక్షర కలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

అక్షర కలం
తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న 'అక్షర కలం'తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా, నియోకవర్గాలవారిగా, జిల్లాల వారిగా విలేకరులు, యాడ్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
గమనిక : డిగ్రీ ఉత్తీర్ణులు మరియు వివిధ పత్రికలలో పని చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు
epaper.aksharakalam.com
aksharakalam@gmail.com
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ :
93962 18955

సంపుటి : 17 సంచిక : 279 | 20-11-2025 గురువారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | హైదరాబాద్ | వరంగల్ | మహబూబ్‌నగర్ | పేజీలు : 12 వెల : రూ.1.00

## నేడు బీహార్ సిఎంగా

# మరోమారు నితీశ్ ప్రమాణం

- పదోసారి ప్రమాణం చేయబోతున్న నితీశ్
- ఎన్‌డిఎ నేతగా ఏకగ్రీవంగా ఎంపిక..గవర్నర్‌కు రాజీనామా
- నేటి ప్రమాణోత్సవానికి మోడీ, అమిత్ షా తదితరుల హాజరు



వార్త 2లో

## అందరినీ ప్రేమించు..

# అందరినీ సేవించు

- ఆయన భౌతికంగా లేకున్నా మనతోనే ఉన్నారు
- ఆయన అందించిన సేవలు చిరస్థాయిగా నిలిచాయి
- సత్యసాయి శత జయంత్యుత్సవాల్లో ప్రధాని మోడీ

సత్యసాయి జయంత్యుత్సవాల్లో పాల్గొనడం తన అదృష్టమని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. పుట్టపర్తిలో నిర్వహించిన సత్యసాయి శత జయంత్యుత్సవాలకు ఆయన హాజరై మాట్లాడారు. విశ్వప్రేమకు ప్రతిరూపంగా సత్యసాయి జీవించారు. భౌతికంగా బాబా లేకున్నా... ఆయన ప్రేమ మనతోనే ఉంది.

6 లో..







2

# మారేడిమిల్లిలో మరో భారీ ఎన్‌కౌంటర్

ఏడుగురు మావోయిస్టు కీలక నేతలు హతం

టెక్ శంకర్, నంబాల తదితరులు ఉన్నట్లు సమాచారం

## పిఎం కిసాన్ నిధులు విడుదల చేసిన మోడీ

చెన్నై, అక్షరకలం ప్రతినిధి

రైతులకు పెట్టుబడి సాయం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం- కిసాన్ నిధులు విడుదలయ్యాయి. ఈ పథకం కింద 21వ విడత నిధులను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తమిళనాడులోని కోయంబత్తూరులో నిర్వహించిన ఓ కార్యక్రమంలో విడుదల చేశారు. దేశవ్యాప్తంగా తొమ్మిది కోట్ల మంది రైతుల ఖాతాల్లో రూ.18వేల కోట్లకు పైగా నిధులు జమకానున్నాయి. పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకం 2019 ఫిబ్రవరి 24న ప్రారంభమైంది. పీఎం కిసాన్ పథకం కింద దేశవ్యాప్తంగా కోట్లాది రైతు కుటుంబాలకు లబ్ధి చేకూరుతోంది. ఇప్పటి వరకు 20 విడతల్లో రూ.3.70 లక్షల కోట్లకు పైగా నేరుగా వారి ఖాతాల్లో జమ చేశారు. భూమి వివరాలు పోర్టల్‌లో నమోదై ఉండి, బ్యాంకు ఖాతా ఆధార్‌తో లింక్ అయి ఉన్న రైతులకు పథకం ప్రయోజనాలు అందుతున్నాయి.



## పాలనలో ఇందిరాగాంధీ

# ఓ రోల్‌మోడల్

- ఆమె స్ఫూర్తితో ముందుకు సాగుతున్నాం
- ఇందిరకు ఘనంగా నివాళి అర్పించిన సిఎం
- జయంతి వేడుకల సందర్భంగా మహిళలకు చీరల పంపిణీ

వార్త 2లో



## మహిళల హక్కుల

# బలోపేతానికి కృషి

రౌండ్ టేబుల్ సమావేశంలో మంత్రి సీతక్క



హైదరాబాద్,

రాష్ట్రంలో మహిళల అభివృద్ధి, ఆత్మవిశ్వాసం, హక్కుల బలోపేతం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని రాష్ట్ర పంచాయితీ రాజ్, మహిశలా శిశు, సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ అన్నారు. మహిళల సమస్యలు అనే అంశంపై రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ నేడు బేగంపేటలోని ప్రజా భవన్లో నిర్వహించిన ఒక రోజు రౌండ్ టేబుల్ సమావేశానికి మంత్రి సీతక్క హాజరయ్యారు. పలువురు మహిళా ఐఏఎస్ అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్న ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, మహిళలు ఎదుర్కొంటున్న వివక్షతను రూపుమాపే విధంగా నిపుణులు, మేధావులు, అధికారుల సలహాలు తీసుకుంటామని అన్నారు. మహిళల సంక్షేమం, భద్రత విషయంలో ... మిగతా 2లో

## శతజయంతికి ఆహ్వానం అదృష్టం

బాబా సేవలు చిరస్మరణీయం: ఐశ్వర్యా రాయ్

పుట్టపర్తి, అక్షరకలం ప్రతినిధి

సత్యసాయి శతజయంతికి తనను ఆహ్వానించడం గౌరవంగా భావిస్తున్నానని నటి ఐశ్వర్య రాయ్ బచ్చన్ పేర్కొన్నారు.. సత్యసాయి బోధనలు ప్రపంచానికి మార్గదర్శనం చేశాయన్నారు.. సత్యసాయి ట్రస్ట్ ఎన్నో విద్యా సంస్థలు పెట్టి పేదలకు ఉచిత విద్య అందిస్తోందని కొనియాడారు. తాజాగా సత్యసాయి శతజయంతి ఉత్సవ కార్యక్రమంలో ఐశ్వర్యరాయ్ ప్రసంగించారు. ప్రజలకు సత్యసాయి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. సత్యసాయి జన్మించి వందేళ్లు గడిచింది. ఆయన భౌతికంగా మనతో లేకపోయినా.. లక్షలాది మంది గుండెల్లో ఎప్పుడూ కొలువై ఉంటారు. బాబా నేర్పిన పాఠాలు అందరికీ ఆదర్శనీయమన్నారు. సత్యసాయి బాబా ఆచరించిన విధానాలు ఎప్పటికీ మనతోనే ఉంటాయన్నారు.





2

# ఐ బొమ్మ రవికి పోలీస్ కస్టడీ

## ధాన్యంను దళారులకు అమ్ముకోవద్దు

వరికొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన జూపల్లి



కొల్లాపూర్,నవంబర్ రైతులు పండించిన ప్రతీ గింజనూ రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, దళారులను నమ్మి మోసపోవద్దని రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. మద్దతు ధరలతో కొనుగోళ్లు జరుగుతున్నాయని అన్నారు. రైతులు తమ ధాన్యం అమ్మకం కేంద్రాల్లోనే అమ్ముకోవాలన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం ఎన్మన్‌బెట్ల గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రారంభించారు. ఎన్మన్‌బెట్ల నుంచి తుంకుంట గ్రామం వరకు బీటీ రోడ్డు, గ్రామానికి విద్యుత్తు సబ్ స్టేషన్‌ను మంజూరు చేయాలని గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు మంత్రిని కోరారు. వీర మాయిని చెరువుకు గతంలో టెండర్లు తీసుకున్న కాంట్రాక్టర్‌ను రద్దు చేసి కొత్త కాంట్రాక్టర్‌కు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.



2 లో..

# సింగరేణి భవన్ వద్ద కవిత ఆందోళన

అదుపులోకి తీసుకున్న పోలీసులు



# మహిళల హక్కుల బలోపేతానికి కృషి

## రౌండ్ టేబుల్ సమావేశంలో మంత్రి సీతక్క





మొదటి పేజీ తరువాయి

ఎన్నో చట్టాలు ఉన్నా.. సమాజ పోకడల వల్ల కొన్నిసార్లు ఆచరణకు నోచుకోవటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలు తమ హక్కులు తెలుసుకోలేని పరిస్థితి కొన్నిసార్లు ఎదురవుతోందని అంటూ, ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో మహిళలకు విద్యా, ఉపాధి ఉద్యోగ, భద్రత విషయాల్లో ఎలాంటి ఫెసిలిటీస్ ఇవ్వాలి అన్న అంశాలపై చర్చించి నివేదిక రూపొందించాలని సూచించారు. మహిళా విధానము ఎలా ఉంటే బాగుంటుంది అనే అంశంపై రౌండ్ టేబుల్ కన్ఫరెన్స్ ద్వారా అభిప్రాయాలు తెలుసుకొని, ఇక్కడ వచ్చే సలహాలు, సూచన ప్రాతిపదికగా మరోసారి త్వరలో భారీ సదస్సును నిర్వహిస్తామని సీతక్క వెల్లడించారు. ఉన్నారులు, పిల్లలు, మహిళలు ఉపాధి విద్య అంశాల్లో ప్రభుత్వం ఇంకా ఏమి చేయాల్సి ఉందో తెలుసుకుంటామని చెప్పారు. ఎన్నో ఆటంకాలను చేదించి దేశ ప్రధానిగా ఈ దేశ అభివృద్ధిలో ముద్ర వేసిన ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా మహిళలు ఆత్మగౌరవంతో ఎదగాలనీ ఇందిరా మహిళా శక్తి ద్వారా మహిళల ఆర్థిక సాధికారత కోసం తమ ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. మహిళా సాధికారత కోసం ప్రభుత్వాలు చట్టాలు, విధానాలు తీసుకొచ్చుకునే విధంగా.. మీరిచ్చే సూచనలు సలహాలు ఉపయోగపడుతుందని, ఈ రౌండ్ టేబుల్ సమావేశం ఒక చర్చ మాత్రమే కాదు..భవిష్యత్తు మహిళా విధానానికి పునాది వేసే చారిత్రక ఘట్టమని స్పష్టం చేశారు. సీనియర్ ఐఏఎస్ అధికారులు శైలజా రామయ్యర్, అనిత రామచంద్రన్, దివ్య , దాసరి హరిచందన లతో పాటు వివిధ రంగాల్లో ప్రముఖ మహిళా ప్రతినిధులు ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొని తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

# సింగరేణి భవన్ వద్ద కవిత ఆందోళన

## అదుపులోకి తీసుకున్న పోలీసులు

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

నాంపల్లిలోని సింగరేణి భవన్ వద్ద ఆందోళనకు దిగిన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవితను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సింగరేణిలో డిపెండెంట్ ఉద్యోగాల్ని పునరుద్ధరించాలని కోరుతూ తెలంగాణ జాగృతి, హెచ్ఎంఎస్ ఆధ్వర్యంలో సింగరేణి భవన్ ముట్టడికి యత్నించారు. సింగరేణి సమస్యలను పరిష్కరించలేని అసమర్థ ప్రభుత్వమని దుయ్యబట్టారు. కార్మికుల కోసం మెడికల్ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈక్రమంలో.. కవితతో పాటు హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్, అధ్యక్షుడు తిప్పారపు సారయ్య సహా పలువురు నాయకులను నాంపల్లి పోలీసులు అదుపులోకి తీసుకుని ఠాణాకు తరలించారు. సింగరేణి భవన్‌ను కవిత ముట్టడిస్తుందన్న సమాచారంతో పోలీసుల భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కాగా.. పోలీసుల కళ్లుగప్పి ఆమె ఆటోలో సింగరేణి భవన్‌కు చేరుకుని ముట్టడికి ప్రయత్నించారు.

# ఐ బొమ్మ రవికి పోలీస్ కస్టడీ

## ఐదురోజుల కస్టడీకి కోర్టు అనుమతి

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

పైరసీ సైట్ 'ఐబొమ్మ' నిర్వాహకుడు ఇమంది రవి అరెస్టైన తరవాత పోలీసులు కస్టడీ కోరారు. ఈ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ప్రధాన నిందితుడు రవి కస్టడీకి అనుమతిస్తూ హైదరాబాద్ నాంపల్లి కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఐదు రోజుల కస్టడీకి అనుమతిస్తూ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. రేపటి నుంచి ఐబొమ్మ రవిని కస్టడీలోకి తీసుకుని పోలీసులు ప్రశ్నించనున్నారు. పైరసీ మాఫియాకు సంబంధించిన వివరాలు రాబట్టే పనిలో పోలీసులు ఉన్నారు.వారం రోజుల పాటు ఇమంది రవిని కస్టడీకి ఇవ్వాలని నాంపల్లి కోర్టులో సైబర్ క్రైమ్ పోలీసులు పిటిషన్ దాఖలు చేశారు. ఇరు పక్షాల వాదనలు విన్న జడ్జి.. రవిని ఐదు రోజుల పాటు పోలీసు కస్టడీకి అనుమతించారు. కస్టడీ విచారణలో మరిన్ని కీలక అంశాలు వెలుగులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికే ఈ కేసుపై ఈడీ దృష్టి సారించింది. తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన పైరసీ మూవీ రాకెట్ ఐబొమ్మ కీలక సూత్రధారి రవిని సైబర్ క్రైమ్ పోలీసులు గత శనివారం కూకట్‌పల్లిలో అరెస్టు చేశారు. ఓటీటీ వేదికల్లోని కంటెంట్ సహా కొత్తగా రిలీజ్ అయిన సినిమాలు పైరసీ చేస్తూ సినీ పరిశ్రమకు తీవ్ర నష్టం కలిగించాడు. గత ఏడేళ్లుగా ఐ బొమ్మ, బప్పం, ఐవిన్, ఐరాధ టీవీ పేర్లతో వెబ్‌సైట్‌లు నిర్వహించాడు.

# నేడు బీహార్ సిఎంగా మరోమారు నితీశ్ ప్రమాణం

**పాట్నా, అక్షరకలం ప్రతినిధి**

బిహార్‌లో నితీశ్ కుమార్ సారథ్యంలో ఎన్డీయే కొత్త ప్రభుత్వం గురువారం కొలువు తీరనుంది. బిహార్ ప్రస్తుత అసెంబ్లీ గడువు ముగియనుండటంతో ముఖ్యమంత్రి పదవికి నితీశ్ కుమార్ బుధవారం సాయంత్రం రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్‌ను సమర్పించారు. ఎన్డీయే సభ్యుల మద్దతు లేఖను గవర్నర్‌కు అందజేశారు. ప్రభుత్వ ఏర్పాటుకు తమను ఆహ్వానించాలని గవర్నర్‌ను కోరారు. ఇందుకు గవర్నర్ సానుకూలంగా స్పందించారు. నితీశ్ రాజీనామాను వెంటనే ఆమోదించారు. నితీశ్ వెంట గవర్నర్‌ను కలిసి వారిలో ఎల్‌జేపీఆర్‌వీ చీఫ్ చిరాగ్ పాశ్వాన్, ఆర్ఎల్ఎం చీఫ్ ఉపేంద్ర కుష్వాహ తదితరులు ఉన్నారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటు దిశగా బుధవారం ఉదయం నుంచి పాట్నాలో వేగంగా పరిణామాలు చోటుచేసుకున్నాయి. జేడీయూ ఎమ్మెల్యేలు సమావేశమై పార్టీ శాసనసభా పక్ష నేతగా నితీశ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బీజేపీ లెసిస్లేచర్ పార్టీ నేతలు సైతం సమావేశమై పార్టీ నేతలు సామ్రాట్ చౌదరి, విజయ్ సిన్హా ఉప ముఖ్యమంత్రులుగా తిరిగి కొనసాగించాలని నిర్ణయించారు. అనంతరం ఎన్డీయే సమావేశం జరిగింది.

# మారేడిమిల్లిలో మరో భారీ ఎన్‌కౌంటర్

## ఏడుగురు మావోయిస్టు కీలక నేతలు హతం

## టెక్ శంకర్,నంబాల తదితరులు ఉన్నట్లు సమాచారం

**విశాఖపట్టణం అక్షరకలం ప్రతినిధి**

మారేడిమిల్లిలో బుధవారం జరిగిన మరో ఎన్‌కౌంటర్‌లో ఏడుగురు మావోయిస్టు కీలక నేతలు హతమయ్యారు. వీరంతా హిడ్మా ఎన్‌కౌంటర్‌లో తప్పించుకున్న వారేనని పోలీసులు అనుమానిస్తున్నారు. సౌత్ జోనల్ కమిటీ సభ్యుడు, ఆంధ్రా ఒరిస్సా బోర్డర్ ఇన్చార్జి జోగారావు అలియాస్ టెక్ శంకర్ ఎన్‌కౌంటర్‌లో చనిపోయారు. అలాగే పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు నంబాల కేశవరావు ప్రొటెక్షన్ టీం కమాండర్, డివిజనల్ కమిటీ సభ్యురాలు జ్యోతి కూడా ఎన్‌కౌంటర్‌లో మృతి చెందారు. మావోయిస్టు పార్టీ కమ్యూనికేషన్ టీం ఛీఫ్, సౌత్ జోనల్ కమిటీ మెంబర్ సురేష్ అలియాస్ రమేష్, ఏరియా కమిటీ సభ్యులు జాగరగొండ ఏరియా మిలిషియా కమాండర్ లోకేష్ అలియాస్ గణెలిష్ కూడా హతమయ్యారు. వీరితో పాటు జాగరగొండ డిప్యూటీ కమాండర్, ఏరియా కమిటీ సభ్యుడు శ్రీను అలియాస్ వాసు.. జాగరగొండ డివిజనల్ కమిటీ, ఏరియా కమిటీ సభ్యురాలు అనిత, ఇదే కమిటీలో సభ్యురాలు షమ్మి ఎన్‌కౌంటర్‌లో మరణించారు. మొత్తం ఏడుగురు మావోయిస్టులు మరణించినట్టు అధికారులు ధృవీకరించారు. వీరి తలలపై లక్షల రివార్డు ఉందని స్పెషల్ ఇంటలిజెన్స్ బ్యూరో చెబుతోంది. మారేడుమిల్లిలో ఎన్‌కౌంటర్, ఏపీలోని ఐదు జిల్లాల్లో పట్టుబడిన మావోయిస్టులకు సంబంధించిన వివరాలను అడిషనల్ డీజీ మహేష్ చంద్ర లడ్డా మీడియాకు వివరించారు. మారేడుమిల్లిలో ఎన్‌కౌంటర్, ఏపీలో ఐదు జిల్లాలో పట్టుబడిన మావోయిస్టులకు సంబంధించిన వివరాలను అడిషనల్ డీజీ మహేష్ చంద్ర లడ్డా మీడియాకు వివరించారు. అంతేకాకుండా ఈరోజు కూడా ఏజెన్సీలో నక్సల్స్, పోలీసులకు మధ్య కాల్పులు జరిగినట్లు తెలిపారు. ఉదయం ఏడు గంటల సమయంలో ఏజెన్సీలో కాల్పులు జరిగాయని.. ఏడుగురు నక్సలైట్స్ చనిపోయారని తెలిపారు. వీరిలో నలుగురు పురుషులు, ముగ్గరు మహిళలు ఉన్నారన్నారు. వారిని పూర్తిగా గుర్తించాల్సి ఉందని చెప్పారు. మారేడుమిల్లిలో మంగళవారం జరిగిన ఎన్‌కౌంటర్ ప్రాంతానికి ఐదు కిలోమీటర్ల దూరంలో ఈఎన్‌కౌంటర్ జరిగినట్లు వెల్లడించారు. చనిపోయిన వారిలో జోగారావు అలియాస్ టెక్ శంకర్ ఒక్కరినే గుర్తించామని తెలిపారు. శ్రీకాకుళానికి చెందిన జోగారావు పదేళ్లుగా మావోగా ఉన్నారని.. ఇతర సమాచారాన్ని త్వరలోనే వెల్లడిస్తామని ఏడీజీ తెలిపారు. డీజీ ఇంకా మాట్లాడుతూ.. ఛత్తీస్‌గఢ్ నుంచి ఏపీకి రావాలని మావోయిస్టులు ప్రయత్నం చేస్తున్నారన్నారు. నిఘా వర్గాలు వారి కదలికలపై ప్రత్యేక దృష్టి పెట్టారని అన్నారు. నవంబరు 17న కీలకమైన ఆపరేషన్



చేపట్టామని.. నిన్న మారేడుమిల్లిలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు అగ్రనేత హిడ్మా, మరో ఐదుగురు ఎన్ కౌంటర్‌లో చనిపోయినట్లు చెప్పారు. వాళ్ల నుంచి సేకరించిన సమాచారంతో ఎక్కడెక్కడ మావోయిస్టులు ఉన్నారని దృష్టి పెట్టామని అడిషనల్ డీజీ వెల్లడించారు. ఎన్టీఆర్, కృష్ణా, కాకినాడ, కోనసీమ, ఏలూరు జిల్లాల నుంచి యాభై మంది మావోయిస్టులను పట్టుకున్నట్లు తెలిపారు. ఎక్కడా ఎవరికీ ప్రమాదం జరగకుండా ఆపరేషన్ పూర్తి చేశామన్నారు. రాష్ట్ర చరిత్రలో ఇంతమంది కీలక వ్యక్తులను పట్టుకోవడం ఇదే ప్రథమమన్నారు. కేంద్ర, రాష్ట్ర, ఏరియా, కమిటీ సభ్యులు, ప్లాటూన్ టీంలను పట్టుకున్నట్లు తెలిపారు. వారిని నుంచి వెపన్స్ 45, 272 రౌండ్స్, రెండు మ్యాగజైన్, 750 గ్రాముల వైర్, ఇతర సామాగ్రిని స్వాధీనం చేసుకున్నామన్నారు. తమ ఫీల్డ్ సిబ్బంది ప్రణాళిక ప్రకారం ఆపరేషన్ పూర్తి చేశారన్నారని.. ఇందులో పాల్గొన్న వారందరికీ అభినందనలు తెలియజేశారు. ఇంటిలిజెన్స్ విభాగం ఈ విషయంలో బాగా పని చేసిందని కొనియాడారు. ముందే సమాచారం వచ్చినప్పటికీ వారిపై నిఘా పెట్టామని.. వారి ఆలోచనలు, కార్యకలాపాలను గమనించినట్లు వివరించారు. అన్నీ సెట్ చేసుకున్నాక ఒకేసారి వారందరినీ పట్టుకున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కొంతమంది ఇటీవల సరెండర్ అయ్యారని.. వాళ్ల ద్వారా సమాచారం వెళితే ఇబ్బందులు ఉంటాయని మావోలు భావించారన్నారు. అందుకే కొన్ని రోజులు షెల్టర్ తీసుకునేందుకు ఏపీలో పలు ప్రాంతాలను ఎంచుకున్నారనట్లు చెప్పుకొచ్చారు. మళ్లీ సమయం చూసి వాళ్ల ప్రాంతాలకు వెళ్లాలని నిర్ణయించుకున్నారని.. మావోల మూవ్‌మెంట్, ప్లాన్లపై ఇతర సమాచారం లేదన్నారు. హిడ్మాను పట్టుకున్నాక చంపామనే ప్రచారంలో నిజం లేదని అడిషనల్ డీజీ మహేష్ చంద్ర లడ్డా స్పష్టం చేశారు. మరోవైపు పట్టుబడ్డ 50 మంది మావోయిస్టులను కమాండ్ కంట్రోల్ రూమ్‌కు తరలించారు. భారీ భద్రత నడుమ మావోయిస్టులను ఏలూరు , కాకినాడ, కోనసీమ, కృష్ణ, ఎన్టీఆర్ జిల్లాల నుంచి కమాండ్ కంట్రోల్ రూమ్‌కు పోలీసులు తరలించారు. అలాగే ఆ పరిసర ప్రాంతాల్లో భారీగా పోలీసులను మోహరించారు. ఇప్పటికే 5 జిల్లాల ఎస్పీలు ,రేంజ్ ఐజీలు కమాండ్ రూమ్‌కు చేరుకున్నారు. మావోయిస్టుల నుంచి స్వాధీనం చేసుకున్న రైఫిల్స్, పిస్టల్స్, డిటోనేటర్లు, మ్యా÷–జగైన్లు ,మొబైల్స్, సిమ్ కార్డులు,పెన్ డ్రైవ్‌లు, విప్లవ సాహిత్యం, హిడ్మా ఫొటోలను స్వాధీనం చేసుకుని కమాండ్ కంట్రోల్ రూమ్‌కు పోలీసులు తరలించారు. మరోవైపు మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో భద్రతా బలగాల కూంబింగ్ కొనసాగుతోంది. మృతదేహాలను రంపచోడవరం ఏరియా ఆస్పత్రికి తరలించారు. మిగిలిన మావోయిస్టులు లొంగిపోవడం మంచిదన్నారు. జర్నలిస్టులకు హిడ్మా లేఖ రాయడం గురించి తెలియదు. హిడ్మా ఎదురుకాల్పుల్లోనే చనిపోయారు. ఆయన్ను పట్టుకున్నాక చంపారనే విషయంలో వాస్తవం లేదు. మావోయిస్టు రహిత ఆంధ్రప్రదేశ్ కోసం కృషి చేస్తున్నాం. మావోయిస్టుల ప్లాన్ ఏంటో, కానూరులో ఎందుకున్నారో దర్యాప్తు చేస్తున్నాం. త్వరలో చాలా మంది లొంగిపోతారు. అరెస్టుల వల్ల భయపడాల్సిన అవసరం లేదు. ఛత్తీస్‌గఢ్‌లో చాలా చోట్ల దాడులు జరుగుతున్నాయి. దీంతో అక్కడి నుంచి ఇతర ప్రాంతాలకు మావోయిస్టులు వెళ్తున్నారు. ఈక్రమంలో వారు పట్టుబడుతున్నారని ఏడీజీ తెలిపారు.

# పాలనలో ఇందిరాగాంధీ ఓ రోల్‌మోడల్

## ఆమె స్ఫూర్తితో ముందుకు సాగుతున్నాం

## ఇందిరకు ఘనంగా నివాళి అర్పించిన సిఎం


## జయంతి వేడుకల సందర్భంగా మహిళలకు చీరల పంపిణీ

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

పరిపాలనలో ఇందిరా గాంధీ ఒక రోల్ మోడల్ అని సిఎం రేవంత్ రెడ్డి కొనియాడారు. బలహీన వర్గాలకు ఇందిరమ్మ పాలన సువర్ణ అధ్యాయమని సీఎం రేవంత్ చెప్పారు. భూ సంస్కరణలతో పేదలకు భూ పంపిణీ చేశారని గుర్తుచేశారు. పాకిస్తాన్‌ను విడగొట్టి బంగ్లాదేశ్‌ను ఏర్పాటు చేశారని, ప్రపంచ దేశాల బెదిరింపులకు ఇందిరమ్మ భయపడలేదని సీఎం రేవంత్ తెలిపారు. మాజీ ప్రధాని, దివంగత ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా.. నెక్లెస్ రోడ్డులోని ఇందిరా గాంధీ విగ్రహానికి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇందిరా గాంధీ స్ఫూర్తితో రాష్ట్రంలో ప్రజా పాలన చేస్తున్నామని, మహిళలకు స్థానిక సంస్థల్లో ప్రాతినిధ్యం ఇస్తున్నామని సీఎం చెప్పారు. వెయ్యి ఆర్టీసీ బస్సులకు మహిళలను ఓనర్లను చేశామని గుర్తుచేశారు. ఇందిరాగాంధీ పాలన దేశానికి దిక్సూచి అని సీఎం రేవంత్ కొనియాడారు. వైఎస్ఆర్ హయంలో 25 లక్షల ఇందిరమ్మ ఇండ్లు కట్టించారని, డబుల్ బెడ్రూం ఇండ్లు ఇస్తామని చెప్పి బీఆర్ఎస్ మోసం చేసిందని సీఎం విమర్శించారు. రాష్ట్రంలో 4 లక్షల ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తున్నామని, ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో మహిళలను భాగస్వామ్యులను చేస్తున్నామని సీఎం రేవంత్ చెప్పారు. 65 లక్షల చీరలను గ్రామీణ ప్రాంతాల ప్రజలకు పంపిణీ చేస్తామని, డిసెంబర్ 9 వరకూ ఇంటింటికీ చీరల పంపిణీ కొనసాగిస్తామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కోటి మంది మహిళలకు కోటి చీరలు పంపిణీ చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. మార్చి ఫస్ట్ నుంచి 8 వరకూ రెండో విడతలో చీరల పంపిణీ ఉంటుందని, రెండో విడతలో 35 లక్షల చీరలను పట్టణాల్లో పంపిణీ చేస్తామని సీఎం రేవంత్ తెలిపారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ చీరల పంపిణీని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. పలువురు మహిళలకు చీరలను ఆయన పంపిణీ చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, దామోదర రాజనర్సింహ, వాకిటి శ్రీహరి, కొండా సురేఖ, సీతక్క పాల్గొన్నారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయనున్నారు. నేటి నుంచి తెలంగాణ తల్లి అవతరణ దినోత్సవం డిసెంబరు 9 నాటికి



గ్రామీణ ప్రాంతాల్లో చీరల పంపిణీ ప్రక్రియను పూర్తి చేయనున్నారు. రెండో దశలో మార్చి 1 నుంచి అంతర్జాతీయ మహిళా దినోత్సవం మార్చి 8 వరకు పట్టణ ప్రాంతాల్లో అందజేయనున్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా చీరల పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. పంపిణీని మండల కేంద్రాల్లో ఘనంగా నిర్వహించాలని చెప్పారు. ఇందుకు నియోజకవర్గానికో ప్రత్యేక అధికారిని నియమించనున్నట్లు తెలిపారు. మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేలా ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. మహిళలకు చీరలు పంపిణీ చేసి.. వారి వివరాలు సేకరించాలని ఆదేశించారు. దీని ద్వారా భవిష్యత్తులో సంక్షేమ పథకాలు వర్తిస్తాయని వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో 65 లక్షల మంది మహిళలకు, మున్సిపాలిటీల్లో 35 లక్షల మంది మహిళలకు చీరల పంపిణీ చేస్తామని వివరించారు.ఇందిరమ్మ స్ఫూర్తితో మా ప్రభుత్వం ముందుకు వెళ్తోంది. మహిళలు పెట్రోల్ బంకులు నిర్వహించుకునేలా ప్రోత్సహించాం. ఆర్టీసీలో వెయ్యి బస్సులకు మహిళలను యజమానులను చేశాం. మహిళల సంక్షేమంతో పాటు ఆర్థిక ఉన్నతి కలిగించే కార్యక్రమాలు చేపట్టాం. ఆడబిడ్డల పేరుతోనే ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నాం. రాజకీయాల్లోనూ మహిళలకు తగిన ప్రాధాన్యత కల్పించాం. కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలని లక్ష్యంగా పెట్టుకుని ప్రభుత్వం పనిచేస్తోంది. తెలంగాణ ఆడబిడ్డలకు ప్రభుత్వం తరఫున సారె పెట్టి గౌరవించాలని భావించాం. అందుకే కోటి మంది ఆడబిడ్డలకు కోటి చీరలు పంపిణీ చేయాలని నిర్ణయించాం. మహిళా మంత్రులు, మహిళా ఎమ్మెల్యేలు, మహిళా అధికారులు ఇందిరమ్మ చీర కట్టుకోవాలి. మీరే బ్రాండ్ అంబాసిడర్‌గా మారి ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని చాటాలని సీఎం అన్నారు.



# బంగ్లా న్యాయప్రక్రియ సక్రమంగా లేదు

## హసీనా కుమారుడు సాజీబ్ వాజెద్ జోయ్

**ఢాకా,**

బంగ్లా న్యాయ పక్రియను బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా కుమారుడు సాజీబ్ వాజెద్ జోయ్ తీవ్రంగా వ్యతిరేకించారు. తన తల్లి పట్ల బంగ్లా సర్కారు సరైన రీతిలో ప్రవర్తించడం లేదన్నారు. బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా కుమారుడు సాజీబ్ వాజెద్ జోయ్ మీడియాతో మాట్లాడారు. భారత్‌లో ఆశ్రయం పొందుతున్న షేక్ హసీనాను అప్పగించాలని ఇటీవల బంగ్లాదేశ్ డిమాండ్ చేసింది. ఈ నేపథ్యంలో హసీనా కుమారుడు సాజీబ్ మాట్లాడుతూ బంగ్లా న్యాయ పక్రియను ఆయన వ్యతిరేకించారు. తన తల్లి పట్ల బంగ్లా సర్కారు సరైన రీతిలో ప్రవర్తించడం లేదన్నారు. సరిహద్దు వెంట ఉగ్రవాదం పెరుగుతున్నట్లు కూడా సాజీద్ భారత్‌ను హెచ్చరించారు. ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడారు. భారత్ తన తల్లికి ఆశ్రయం కల్పించినందుకు ప్రధాని మోదీకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అయితే తన మాతృమూర్తిని చంపేందుకు మిలిటెంట్లు ఎ÷-లాన్ చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. షేక్ హసీనా అప్పగింతపై వచ్చిన అభ్యర్థనను వాజిద్ తిరస్కరించారు. తప్పుడు రీతిలో తన తల్లిపై కేసులు పెట్టారని ఆయన ఆరోపించారు. సుమారు 17 మంది జడ్జీలను తొలగించి విచారణ కొనసాగించారని, పార్లమెంట్ ఆమోదం లేకుండానే చట్టాలను సవరించారని, డిఫెన్స్ అటార్నీలను కోర్టుకు రానివ్వలేదని అన్నారు. అప్పగింత కోసం బంగ్లాదేశ్ చేసిన రిక్వెస్టు భారతీయ అధికారులు తిరస్కరిస్తారని భావిస్తున్నట్లు చెప్పారు. మా అమ్మ ప్రాణాలను భారత్ రక్షించిందని, ఒకవేళ ఆమె బంగ్లాదేశ్‌ను వీడిచిపెట్టకుంటే, మిలిటెంట్లు ఆమెను చంపేవాళ్లు అని అన్నారు. హసీనా ప్రభుత్వం సమయంలో అరెస్టు చేసిన వేల మంది ఉగ్రవాదులను యూనుస్ ప్రభుత్వం రిలీజ్ చేసినట్లు ఆరోపించారు. బంగ్లాదేశ్‌లో ప్రస్తుతం లష్కరే తోయిబా స్వేచ్ఛగా ఆపరేట్ చేస్తున్నట్లు చెప్పారు. బంగ్లా ఉగ్రవాదం పట్ల ప్రధాని మోదీ తీవ్ర ఆందోళన చెందుతున్నట్లు తెలుస్తోందన్నారు.

# రాష్ట్రంలో పెరుగుతున్న చలితీవ్రత

## ఏజెన్సీలో మరింత పడిపోతున్న ఉష్ణోగ్రతలు

**హైదరాబాద్,**

రాష్ట్రంలో చలిగాలుల తీవ్ర పెరుగుతోంది. దీనికితోడు రాత్రపూట చలి పెరిగింది. ఏజెన్సీ జిల్లాల్లో చలి పంజావిసురుతోంది. కొన్ని జిల్లాలలో వచ్చే రెండు రోజులు తీవ్రమైన చలి గాలులు వీస్తాయని వాతావరణశాఖ ఒక ప్రకటనలో హెచ్చరించింది. సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, నిర్మల్, ఆదిలాబాద్‌లో ఎల్లో అలర్ట్ జారీ చేసినట్టు పేర్కొన్నది. ఆదిలాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, ఆసిఫాబాద్, కుమ్రంభీం, నిర్మల్ జిల్లాలతోపాటు మరో ఐదు జిల్లాలలో తీవ్రమైన



చలిగాలులు వీచే అవకాశం ఉన్నదని తెలిపింది. కనిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 4 నుంచి 5 డిగ్రీల సెల్సియస్ వరకు తగ్గే అవకాశం ఉన్నదని పేర్కొన్నది. కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్-యూలో కనిష్ఠ ఉష్ణోగ్రతలు 6.8 డిగ్రీలు, సంగారెడ్డి జిల్లా కోహిర్‌లో 7.8 డిగ్రీలు, రాజన్నసిరిసిల్ల జిల్లా రుద్రంగిలో 8.0 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైనట్టు వెల్లడించింది. రాష్ట్రవ్యాప్తంగా 14 డిగ్రీలలోపు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని, చలిగాలుల తీవ్రత నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యులు హెచ్చరించారు. బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశాలున్నాయని వాతావరణ శాఖ తెలిపింది. ఈ నెల 19నాటికి దక్షిణ అండమాన్ సముద్రం మీదుగా ఉపరితల ఆవర్తనం ఏర్పడే అవకాశం ఉన్నదని ప్రకటించింది. దీని ప్రభావంతో ఈ నెల 22న ఆగ్నేయ బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉన్నదని వెల్లడించింది. ఇది వాయుగుండంగా మారే అవకాశం ఉన్నదని పేర్కొన్నది. ఈ అల్పపీడనం ప్రభావంతో ఈ నెల 24 నుంచి 27వరకు తెలంగాణ, కోస్తా, రాయలసీమ జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని తెలిపింది. చలికి వర్షాలు తోడైతే ప్రజల ఆరోగ్యం దెబ్బతినే అవకాశాలుంటాయని.. చిన్నారులు, వృద్ధులు అప్రమత్తంగా ఉండాలని తెలిపింది.

# దండకారణ్యం నుంచి ఏపిలోకి నక్సల్స్

## పలు జిల్లాల్లో ఆపరేషన్ నిర్వహించిన పోలీసులు

## ఏలూరులో 15మందిని అదుపులోకి తీసుకున్నట్లు సమచారం

**విజయవాడ,**

మావోయిస్టుల కదలికలతో ఏపీలో హై అలర్ట్ కొనసాగుతోంది. అడవిలో నుంచి ఏపీకి వచ్చిన మావోయిస్టుల కోసం భద్రతాబలగాల గాలింపు చర్యలు చేపట్టాయి. ఇప్పటికే విజయవాడలో 27మంది మావోయిస్టులను అరెస్టు చేసిన పోలీసులు.. ఎన్టీఆర్, కృష్ణా, ఏలూరు, కాకినాడ, అల్లూరి జిల్లాల్లో సెర్చింగ్ ఆపరేషన్ నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలోనే కాకినాడ జిల్లా కొప్పవరంలో ఇద్దరు మావోయిస్టులను అరెస్టుచేశారు. అలాగే ఏలూరులో 15 మంది మావోయిస్టులను అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. అల్లూరి జిల్లాలో మంగళవారం ఉదయం జరిగిన ఎన్‌కౌంటర్‌పై ఏపీ ఇంటెలిజెన్స్ చీఫ్ మహేశ్ చంద్ర కీలక ప్రకటన చేశారు.



ఛత్తీస్‌గఢ్‌లోని పరిణామాలతో మావోయిస్టులు ఏపీకి రావాలని చూస్తున్నారని మహేశ్ చంద్ర తెలిపారు. మావోయిస్టు కార్యకలాపాలపై నిఘా ఉంచామని పేర్కొన్నారు. మావోయిస్టుల కదలిలకపై ఇంటెలిజెన్స్ నుంచి రెండు రోజుల క్రితం పక్కా సమాచారం వచ్చిందని చెప్పారు. మావోయిస్టులు ఏపీ నుంచి కార్యకలాపాలను తిరిగి ప్రారంభించాలని చూశారని వెల్లడించారు. అలాగే ఏపీలోని ఎన్టీఆర్, కృష్ణా, ఏలూరు, కాకినాడ జిల్లాల్లో 31 మంది మావోయిస్టులను అరెస్టు చేశామని మహేశ్ చంద్ర తెలిపారు. అరెస్టయిన వారిలో 9 మంది మావోయిస్టులు కేంద్ర కమిటీ సభ్యుడు దేవ్‌జీ అనుచరులుగా గుర్తించామని వెల్లడించారు. మిగిలినవారంతా సౌత్ బస్తర్ జోనల్ కమిటీ సభ్యులు అని పేర్కొన్నారు.

# ఏటా ధాన్యం కొనుగోళ్లలో తకరారు

## రైతులకు సకాలంలో అందని భరోసా

## పండించిన పంటలు అమ్ముకోవడంలో తంటాలు

**హైదరాబాద్,**



ఏటా ధాన్యం కొనుగోళ్ల సమయంలో తకరారు తప్పడం లేదు. రైతులు ఆందోళన చెందుతున్నా పట్టించుకోవడం లేదు. మార్కెట్ కమిటీలు ఉత్సవవిగ్రహాలుగా మారాయి. ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనూ ఇదే పరిస్థితి ఉంది. ఇప్పుడు రైతుల పక్షాన ఆందోళన చేస్తున్న బిఆర్ఎస్, వైకాపాలు తమ హయాంలో లోపాల గురించి మాట్లాడడం లేదు. గతంలో రైతుల ఆందోళనలను తక్కువచేసారు. అందుకే ఎవరు అధికారంలో ఉన్నా పరిస్థితుల్లో మార్పు రావడం లేదు. ఇకపోతే రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్లు నత్తనడకన సాగుతున్నాయి. కొండంత లక్ష్యం పెట్టుకున్న ప్రభుత్వం కొంటున్నది మాత్రం కొంతే. తేమ, తాలు, రంగుమారిందంటూ కొర్రీలు పెడుతుండటంతో అన్నదాతలు రోజుల తరబడి కొనుగోలు కేంద్రాల్లోనే పడిగాపులు కాస్తున్నారు. ఈ నెలాఖరు నాటికి 40 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని పౌరసరఫరాల శాఖ లక్ష్యంగా పెట్టుకున్నది. కానీ ఇప్పటి వరకు కొనుగోలు చేసింది 15 లక్షల టన్నులు మాత్రమే.



వానకాలం ధాన్యం కొనుగోళ్ల ప్రణాళిక ప్రకారం అక్టోబర్‌లో 6.89 లక్షల టన్నులు, నవంబర్‌లో 32.95 లక్షల టన్నులు, డిసెంబర్‌లో 27.03 లక్షల టన్నులు, జనవరిలో 8.12 లక్షల టన్నులు కొనుగోలు చేయాలి. దీని ప్రకారం నవంబర్ నెలాఖరు వరకు 39.84 లక్షల టన్నుల కొనుగోలు చేయాలి. కానీ, 15 లక్షల టన్నులతో సరిపెట్టింది. ఇందులో దొడ్డు ధాన్యం 8 లక్షల టన్నులు కాగా సన్నధాన్యం 7 లక్షల టన్నులు ఉంది. వానకాలం సీజన్‌లో 65.96 లక్షల ఎకరాల్లో వరి సాగు కాగా 159 లక్షల టన్నుల ధాన్యం ఉత్పత్తి అవుతుందని సర్కారు అంచనా వేసింది. ఇందులో 80 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నది. ఇందుకోసం సుమారు రూ. 20 వేల కోట్ల నిధులు అవసరం. సర్కారు వైఖరిని చూస్తుంటే కొనుగోళ్ల లక్ష్యం నెరవేరేనా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ధాన్యం కొనుగోలు ప్రారంభించి దాదాపు రెండు నెలలు కావొస్తున్నది. కానీ ఇప్పటికి మొత్తం కేంద్రాలు ప్రారంభించకపోవడం గమనార్హం. ఈ సీజన్‌లో మొత్తం 8,332 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్టు పౌరసరఫరాల శాఖ ప్రకటించింది. కానీ ఇప్పటి వరకు 7,300 కేంద్రాలను మాత్రమే ప్రారంభించింది. అంటే ఇంకా వెయ్యికి పైగా కేంద్రాలు ప్రారంభానికి నోచుకోకపోవడం గమనార్హం. ల్గ÷తులు తమ ధాన్యం విక్రయించిన 48 గంటల్లోనే వారి ఖాతాల్లో డబ్బులు జమ చేస్తామంటూ అధికారులు, అటు ప్రభుత్వ పెద్దలు గొప్పగా ప్రకటించారు. కానీ వారి ప్రకటనలు కాగితాలకే పరిమితమయ్యాయి. రైతులు తమ ధాన్యం విక్రయించి వారాలు గడుస్తున్నా డబ్బులు అందడంలేదు. ప్రస్తుతం రైతులకు రూ. 2 వేల కోట్లకు పైగా చెల్లింపులు పెండింగ్‌లో ఉన్నాయి. ధాన్యం కొనుగోళ్లు, చెల్లింపుల విషయంలో ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపై రైతులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు.

# హిడ్మా ఎన్‌కౌంటర్ వేళ బెజవాడలో కలకలం

## భారీగా నక్సల్స్‌ను అరెస్ట్ చేసిన పోలీసులు

## 27మంది మావోలను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్పీ వెల్లడి

**విజయవాడ,**

మావోయిస్టు అగ్రనేత మద్వి హిడ్మా ఎన్‌కౌంటర్ వేళ విజయవాడలో మావోయిస్టుల కలకలం రేగింది. కానూరు కొత్త ఆటోనగర్‌లో మావోయిస్టులు ఉన్నట్లు సమాచారం అందడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. పోలీసులు, గ్రేహౌండ్స్, ఆక్టోపస్ బృందాల ఆధ్వర్యంలో ఆపరేషన్ నిర్వహించారు. మావోయిస్టులు ఉన్న ప్రాంతాన్ని చుట్టుముట్టారు. ఈ క్రమంలో విజయవాడ నగరంలో భారీగా 27మంది మావోయిస్టులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. . కొత్త ఆటోనగర్‌లో మావోయిస్టులు ఉన్నారన్న సమాచారంతో కృష్ణా జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఆధ్వర్యంలో అక్టోపస్, గ్రే హౌండ్స్ బలగాలు సెర్చ్ ఆపరేషన్ నిర్వహించి 27 మంది మావోలను అదుపులోకి తీసుకున్నారు. దీనిపై కృష్ణా ఎస్పీ మీడియాతో మాట్లాడుతూ వివరాలను వెల్లడించారు. మావోయిస్టు పార్టీ అగ్రనేత హిడ్మా ఎన్ కౌంటర్ అనంతరం కొత్త ఆటోనగర్‌లో 27 మందిని అదుపులోకి తీసుకున్నామని.. నేడు ఇది చాలా మేజర్ ఆపరేషన్ అని చెప్పుకొచ్చారు. దేవ్ జీ సెంట్రల్ కమిటీ అధ్యక్షులు, అతనితో పాటు ఉన్న తొమ్మిది మంది ప్రొటెక్షన్ టీంను పట్టుకున్నామన్నారు. మిగతా వారు కూడా నక్సల్ ఆపరేషన్‌లో కీలకంగా ఉన్నట్లు చెప్పారు. డీజీపీ పర్యవేక్షణలో ఈ మొత్తం నడిచిందని తెలిపారు. ఈ ఆపరేషన్‌కు సంబంధించిన పూర్తి వివరాలను బుధవారం డీజీపీ వెల్లడిస్తారని అన్నారు. వెపన్స్ కూడా స్వాధీనం చేసుకున్నామన్నారు. ఛత్తీస్‌గఢ్ నుంచే వారంతా వివిధ మార్గాల్లో విజయవాడకు వచ్చినట్లు తెలిపారు. పట్టుబడిన వారిలో 21 మంది మహిళలు, ఆరుగురు పురుషులు ఉన్నారన్నారు. రాష్ట్ర పోలీసుకు వచ్చిన సమాచారంతో ఈ ఆపరేషన్ మొత్తం సాగిందని తెలిపారు.హిడ్మా ఇక్కడ నుంచే వెళ్లారనేది ఇంకా స్పష్టత లేదని ఎస్పీ అన్నారు. వారందరినీ పూర్తిగా విచారణ చేశాక వివరాలు తెలుపుతామని.. పోలీసులకు ఉండే్గ÷ర్ ఫోర్స్‌తో వారు ఎదురు తిరిగలేరన్నారు. ఐదు జిల్లాల్లో నేడు ఈ ఆపరేషన్ జరిగిందని.. కృష్ణా జిల్లా పరంగా తమ ఆపరేషన్ వివరాలు తెలియజేసినట్లు చెప్పారు. డేటా మొత్తం తీసుకుని, విచారణ ముగిశాక అన్ని విషయాలు తెలుస్తాయన్నారు. ఇది ఇండస్ట్రియల్ ఏరియా అని.. లేబర్ చాలా మంది ఉంటారని తెలిపారు. బయటి రాష్ట్రాల నుంచి వచ్చే వాళ్ల లాగానే మావోయిస్టులు కూడా వచ్చారని.. తమకు సమాచారం వచ్చాక నిఘా పెట్టి నేడు పట్టుకున్నామని వెల్లడించారు. గన్నవరం, పెనమలూరు, కంకిపాడు పోలీసు టీంలు పాల్గొన్నాయన్నారు. మావోయిస్టులు ఏదో ప్రణాళికతోనే ఇక్కడ మకాం వేశారని.. అన్ని విషయాలు విచారణ అయ్యాక చెబుతామని ఎస్పీ విద్యాసాగర్ నాయుడు పేర్కొన్నారు.

# రాజధాని ఢిల్లీలో మరోమారు బాంబు బెదరింపులు

## పాటియాల కోర్టు తదితర ప్రాంతాల్లో స్క్వాడ్ తనిఖీలు

న్యూఢిల్లీ,

దేశ రాజధాని ఢిల్లీలో బాంబు బెదిరింపులు కలకలం రేపాయి. రాజధానిలోని పలు కోర్టులు, పాఠశాలలే లక్ష్యంగా బెదిరింపులు వచ్చాయి. అప్రమత్తమైన పోలీసులు వెంటనే భద్రతా చర్యలు చేపట్టారు. బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌తో తనిఖీలు చేపట్టారు. సాకేత్ కోర్టు, పాటియాలా హౌస్ కోర్టు, తీస్ హజారీ కోర్టు సహా ఇతర జిల్లా కోర్టులకు మంగళవారం ఉదయం బాంబు బెదిరింపులు వచ్చాయి. అంతేకాదు నగరంలోని ద్వారకా, ప్రశాంత్ విహార్ ప్రాంతాల్లోని సీఆర్‌పీఎఫ్ పాఠశాలలను లక్ష్యంగా చేసుకొని బెదిరింపులకు పాల్పడ్డారు. అప్రమత్తమైన పోలీసులు వెంటనే భద్రతా చర్యలు చేపట్టారు. బృందాలుగా విడిపోయి కోర్టులు, పాఠశాలల ప్రాంగణాలకు చేరుకున్నారు. ముందు జాగ్రత్త చర్యగా కోర్టు ప్రాంగణాలతోపాటూ పాఠశాలలను ఖాళీ చేయించిన అధికారులు బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌తో తనిఖీలు చేపట్టారు. అంతేకాదు, నగరంలోని అన్ని జిల్లా కోర్టుల్లోని సిబ్బందిని అప్రమత్తం చేసి భద్రతా తనిఖీలు చేపట్టారు. ప్రస్తుతం సోదాలు కొనసాగుతున్నాయి. మరోవైపు ఈ బెదిరింపు మెయిల్‌పై అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. రాజధానిలో భారీ ఉగ్ర కుట్రకు ప్లాన్ అంటూ వార్తలు వస్తున్న వేళ బాంబు బెదిరింపులు కలకలం రేపాయి.

# మైనర్ ర్యాష్ డ్రైవింగ్‌కు నిండు గర్భిణి మృతి

## రోడ్డు దాటుతుండగా వేగంగా వచ్చి ఢీకొన్న కారు

## ఆస్ట్రేలియాలోని సిడ్నీలో ఘటన

**సిడ్నీ,**

ఓ మైనర్ ర్యాష్ డ్రైవింగ్‌కు 8 నెలల గర్భిణి మృత్యువాత పడింది. ఆస్ట్రేలియాలోని సిడ్నీలో ఈ ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. రోడ్డు దాటుతుండగా అతివేగంగా వస్తున్న కారు ఢీకొట్టడంతో భారత్‌కు చెందిన ఈ మహిళ మృతి చెందారు. మృతురాలు 8 నెలల గర్భిణి కావడం మరింత విషాదకరం. గత వారాంతంలో జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. భారత్‌కు చెందిన 33 ఏళ్ల సమన్విత ధారేశ్వర్ కుటుంబం హార్న్స్‌బై ప్రాంతంలో నివాసముంటోంది. 8 నెలల గర్భిణి అయిన సమన్విత తన భర్త, మూడేళ్ల కుమారుడితో కలిసి సమీపంలోని పార్క్ వద్దకు వాకింగ్‌కు వెళ్లారు. ఈ క్రమంలోనే ఫుట్‌క్రాస్ వద్ద రోడ్డు దాటుతుండగా.. వేగంగా వచ్చిన బీఎండబ్ల్యూ కారు ఆమెను బలంగా ఢీకొట్టింది.ఈ ఘటనలో తీవ్రగాయాలపాలైన సమన్వితను హుటాహుటిన సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. అయితే, అప్పటికే ఆమె ప్రాణాలు కోల్పోయినట్లు వైద్యులు ధ్రువీకరించారు. గర్భస్థ శిశువు ప్రాణాలు కూడా దక్కలేదని తెలిపారు. మరికొన్ని వారాల్లో డెలివరీ కావాల్సిఉండగా.. ఈ లోగా రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో సమన్విత భర్త కన్నీరుమున్నీరుగా విలపించారు. ప్రమాదానికి కారణమైన బీఎండబ్ల్యూ కారును నడిపింది 19 ఏళ్ల ఆరోన్ పపాజోగ్లుగా గుర్తించారు. నిందితుడిని అరెస్టు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. మృతురాలు సమన్విత స్థానికంగా ఉన్న సాఫ్ట్‌వేర్ కంపెనీలో టెస్ట్ అనలిస్ట్‌గా పనిచేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ ఘటనతో ఆమె కుటుంబం విషాదంలో మునిగిపోయింది.

# నిజామాబాద్ టౌన్‌ప్లానింగ్‌లో ఎసిబి సోదాలు

## పలు ఫిర్యాదులు రావడంతో రంగంలోకి ఎసిబి

**నిజామాబాద్,**

నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో అవినీతి నిరోధక శాఖ అధికారులు దాడులు నిర్వహించారు. మున్సిపల్ కార్పొరేషన్ భవనంలోని టౌన్ ప్లానింగ్ విభాగంలో ఏసీబీ డీఎస్పీ శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు. ఉదయం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలోని వివిధ విభాగాలలో తమ పనుల నిమిత్తం జనాలతో హడావిడిగా ఉన్న సమయంలో ఒక్కసారిగా ఏసీబీ అధికారులు వచ్చి నేరుగా టౌన్ ప్లానింగ్ కార్యాలయంలోకి వెళ్లారు. దీంతో ఏం జరిగిందోనని అధికారులు, సిబ్బంది ఆందోళనకు గురయ్యారు. టౌన్ ప్లానింగ్ విభాగంపై పలు ఆరోపణలు రావడంతో ఏసీబీ దాడులు నిర్వహిస్తున్నట్లు తెలిసింది. టౌన్ ప్లానింగ్ విభాగంలో పలువురు సిబ్బంది పై పలు ఫిర్యాదులు రావడంతో అవినీతి నిరోధక శాఖ అధికారులు దాడులు నిర్వహించినట్లు సమాచారం. కాగా, టౌన్ ఎ÷-లానింగ్ కార్యాలయంలో ఏసీబీ బృందం్గ÷ళ్లెను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. పూర్తి సమాచారం తనిఖీల అనంతరం వెల్లడిస్తామని ఏసీబీ అధికారి పేర్కొన్నారు.

# ఆత్మాహుతని సమర్థిస్తూ సంచలన వీడియో

## బయటపడ్డ డాక్టర్ ఉమర్ నబీకి చెందిన వీడియో

న్యూఢిల్లీ,

ఢిల్లీ పేలుడు కేసులో రోజుకో కొత్త విషయం వెలుగులోకి వస్తోంది. తాజాగా ఎర్రకోట వద్ద ఆత్మాహుతి దాడికి పాల్పడిన డాక్టర్ ఉమర్ నబీకి చెందిన సంచలన వీడియో బయటకు వచ్చింది. పేలుడుకు ముందు అతడు సూసైడ్ బాంబింగ్ గురించి మాట్లాడాడు. అందులో అతడు ఆత్మాహుతి దాడిని సమర్థిస్తూ మాట్లాడాడు. సూసైడ్ బాంబింగ్ గురించి అందరూ తప్పుగా అర్థం చేసుకుంటారని.. వాస్తవానికి అదొక బలిదాన ఆపరేషన్‌గా అతడు అభివర్ణించారు. 'ఆత్మాహుతి బాంబు దాడికి వ్యతిరేకంగా అనేక వాదనలు ఉన్నాయి. మరణంపై ఉన్న సహజ అంచనాలకు వ్యతిరేకంగా ఓ వ్యక్తి నిర్దిష్ట సమయంలో, నిర్దిష్ట ప్రదేశంలో కచ్చితంగా చనిపోతాడని భావించడాన్ని బలిదాన ఆపరేషన్ అంటారు' అంటూ ఉమర్ ఆ వీడియోలో వ్యాఖ్యానించారు. ప్రస్తుతం ఈ వీడియో సంచలనం రేపుతోంది.


అక్షరకలం
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# భారత్‌కు తలనొప్పిగా బంగ్లా పరిణామాలు !

ఏదేశాన్ని తిన్నగా బతకనీయకుండా ఆటలాడడం అమెరికాకు అలవాటుగా మారింది. అన్ని దేశాలపైనా ఆంక్షలు విధించడం, మోయలేని సుంకాలు విధించడం, బెదిరించడం పరిపాటిగా మారింది. తాజాగా రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తే, 500 శాతం పన్నులు విధిస్తామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరించారు. ప్రపంచ దేశాలన్నీ తన కనుసన్నల్లో ఉండాలన్న కోరిక అమెరికాలో బలంగా నాటుకుంటోంది. అందుకు అవసరమైన అన్ని కుయుక్తులు పన్నుతోంది. ఒక్కో దేశంలో వేలుపెడుతూ వాటిని కంట్రోల్ చేస్తోంది. ఇజ్రాయిల్‌ను అడ్డం పెట్టుకుని పాలస్తీనాపై దాడికి తెగించింది. ఇరాన్, ఖతార్‌లపైనా విరుచుకు పడింది. అలాంటి అవకాశం లేని చోట్ల రాజకీయంగా వేలుపెట్టి అక్కడున్న పాలకులను మార్చేస్తోంది. ఒక్క భారత్‌లోనే అది సాధ్యం కావడం లేదు. చైనాలో అస్సలు సాధ్యం కాదు. భారత్ అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం కావడం, విభిన్న మతాలు, కులాల సమాహారం కావడంతో ఇక్కడ దాని పప్పులు ఉడకలేదు. ఇక్కడా రకరకాల ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. ఇటీవలి వరుస ఆందోళనలు చూస్తుంటే సిఐఎ బాగా పని చేస్తోందన్న విమర్శలు ఉన్నాయి. మన పక్కనే ఉన్న బంగ్లాదేశ్‌లో హసీనా ప్రభుత్వాన్ని గద్దె దించడంలో పరోక్షంగా అమెరికా పాత్ర ఉంది. అలాగే పాక్‌ను మరోమారు దువ్వుతున్నారు. నేపాల్‌లో గొడవలు సృష్టించారు. భారత్‌ను దెబ్బతీసేందుకు చుట్టుపక్కల దేశాల్లో అలజడులు సృష్టిస్తున్నారు. రష్యా నుంచి చమురు కొనుగోళ్లపై ఆంక్షలు విధించారు. వీసాల విషయంలో అనేక రకాల నిబంధలను పెట్టారు. బంగ్లాదేశ్‌నే తీసుకుంటే అక్కడా అలజడుల వెనక అమెరికా హస్తం ఉందని అంతర్జాతీయ నిపుణులు ఆరోపిస్తున్నారు. ఇతరదేశాల్లో వేలు పెట్టడం వల్ల తాము చాలా నష్టపోయామని అమెరికా ఇంటిలిజెన్స్ చీఫ్ తులసీగబ్బార్ ఆమధ్య అంగీకరించారు. అయినా వెనకటి గుణమేల మారు అన్న చందంగా అమెరికా పరిస్థితి ఉంది.

బంగాదేశ్‌లనే తీసుకుంటే అక్కడ హసీనాను గద్దె దించడం, యూనస్‌ను గద్దెనెక్కించడం చకచకా జరిగి పోయాయి. ఇప్పుడు హసీనాకు ఉరిశిక్షను కూడా విధించారు. దాదాపు రెండు దశాబ్దాల క్రితం రసాయన ఆయుధాల పేరుతో ఇరాక్‌పై దాడిచేసి అక్కడ సద్దాం హుస్సేన్ ప్రభుత్వాన్ని అమెరికా గద్దె దింపింది. అలాగే సద్దాంను విచారణ పేరుతో బంధించి ఉరితీసే వరకు నిద్రపోలేదు. సరిగ్గా ఇప్పుడు బంగ్లాదేశ్‌లో జరుగుతున్న తీరు కూడా ఇరాక్‌ను పోలివుంది. హసీనా భారత్‌కు అనుకూలంగా ఉండడాన్ని అమెరికా జీర్ణించుకోవడం లేదని అర్థం అవుతోంది. అందుకే ఆమెను పదవీచ్యుతురాలిని చేశాక భారత్‌లో ఆశ్రయం పొందారు. ఇప్పుడు బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా మరణశిక్షకు అర్హురాలని అక్కడి ట్రిబ్యునల్ నిర్ణయించింది. ముగ్గురు సభ్యుల ఈ ట్రిబ్యునల్ హసీనా ఎన్నో దుర్మార్గాలకు పాల్పడిందని ఏకరువు పెట్టింది. తనకు వ్యతిరేకంగా నిరసన చేస్తున్నవారిని కాల్చిపారేయమని ఆమె ఆదేశించారని, డ్రోన్లు, హెలికాప్టర్లు ఉపయోగించి మరీ నిరసనకారులపై మారణాయుధాలతో విరుచుకుపడమని భద్రతాబలగాలను ఒత్తిడిచేశారని న్యాయమూర్తులు తేల్చారు. అధికారంలో కొనసాగడానికి అత్యంత అమానుషంగా ప్రవర్తించా రంటూ, తీవ్రంగా గాయపడిన నిరసనకారులను సకాలంలో ఆస్పత్రికి తరలించడానికి కూడా భద్రతాదళాలు నిరాకరించాయని న్యాయమూర్తులు ప్రకటించారు. తీర్పు ఇవ్వడంలో జాప్యం జరిగినందుకు క్షమించమని కూడా ఒక న్యాయమూర్తి అన్నారు. తీర్పు వెలువడగానే, యూనిస్ ప్రభుత్వం హసీనాను తమకు అప్పగించమని డిమాండ్ చేయడం చూస్తూనే ఉన్నాం. ట్రిబ్యునల్ తీర్పు ఎలా రాబోతున్నదో ఊహకు అందనిదేమీ కాదు. సరిగ్గా యాభైయేళ్ళక్రితం జరిగిన సైనిక కుట్రలో తండ్రి, తల్లి, ముగ్గురు సోదరులను కోల్పోయి, ఆరేళ్ళపాటు భారత్‌లో ఇందిర నీడన తలదాచుకొని, తిరిగి స్వదేశంలో కాలూని అధికారాన్ని చేజిక్కించుకున్న హసీనా గతం ఇప్పుడు అందరికీ గుర్తుకువస్తోంది. జియావుర్ రహ్మాన్ భార్య ఖలీదాజియామీద అలుపెరగని, సాహసోపేత పోరాటాలు చేశారు. ఇద్దరు బేగంల మధ్య సాగిన ఆధిపత్య పోరాటంలో ముజబూర్ రహ్మాన్ కుమార్తె పైచేయి సాధించారు. ఖలీదా సహా బీఎన్పీ అధినాయకుల నిర్బంధాలు, ఆ పార్టీకి అండగా ఉన్న జమాతే వంటి ఇస్లామిక్ ఛాందసశక్తులను అధికారికంగానూ, అనధికారికగానూ హసీనా చీల్చిచెండాడారు. హసీనా పాలనలో బంగ్లాదేశ్ వేగంగా వృద్ధిచెందింది. మౌలిక



సదుపాయాల ప్రాజెక్టులు పూర్తయ్యాయి, పేదరిక నిర్మూలనలోనూ మంచిపేరు తెచ్చుకుంది. తనకు వ్యతిరేకంగా సాగిన విద్యార్థి ఉద్యమంపట్ల హసీనా నిర్దయగా వ్యవహరించారన్నదీ వాస్తవమే. ఆ తరువాత ఆమె దిగివచ్చినా, అప్పటికే పరిస్థితి చేజారింది. రిజర్వేషన్ వ్యతిరేక ఉద్యమం తన లక్ష్యాన్ని సాధించు కున్న తరువాత నిజానికి చల్లారినా, స్వల్పకాలంలోనే తిరిగి రాజుకోవడం వెనుక జమాత్ ఇస్లామి, బీఎన్పీ ఉండటంతో ఆమె కఠినంగా వ్యవహరించాల్సి వచ్చిందని అంటారు. పాకిస్థాన్ ఒత్తిడి కారణంగా అమెరికా, దాని మిత్రదేశాలు కొన్ని ఆమెకు పూర్తి వ్యతిరేకంగా వ్యహరించాయి. ఆమె ఢిల్లీ పారిపోయి వచ్చిన తరువాత, బంగ్లాదేశ్‌లో అప్పటినుంచి ఇప్పటివరకూ సాగిన పరిణామాలన్నీ ఆమె పట్ల ఏయే శక్తులు ఏ లక్ష్యాల సాధనకోసం కత్తికట్టాయో తెలియచెబుతాయి. గృహనిర్బంధంలో ఉన్న ఖలీదా విదేశీ చికిత్సతో ఎన్నికలకు సిద్ధపడటం, వేలాదిమంది జమాత్ యోధులు జైళ్ళ నుంచి బయటకు రావడం, ముజబూర్ రహ్మాన్ విగ్రహాలను మాత్రమే కాదు, ఆయన ఆధ్వర్యంలో సాగిన విముక్తి పోరాటాన్ని సైతం చరిత్ర నుంచి చెరిపేసి, అప్పట్లో ఊచకోతకోసిన పాకిస్థాన్‌ను ఘనంగా ఊరేగించడం చూస్తూనే ఉన్నాం. ఓ రకంగా పాకిస్థాన్ ఈ వ్యవహారంలో కీలక పాత్ర పోషించిది. ఇలా భారత్‌కు వ్యతిరేకంగా పాక్‌ను, బంగ్లాదేశ్‌ను ఎగదోయడం వెనక ఎవరున్నారన్నది వేరుగా చెప్పాల్సిన పనిలేదు. ఇప్పటికే పలుమార్లు ఆమె అప్పగిం చాలని యూనిస్ ప్రభుత్వం కోరుతూ వచ్చింది. ఇప్పుడు ఉరిశిక్ష విధించారు. కనుక భారత్ మీద ఒత్తిడి పెంచేందుకు ఇప్పుడు మరో ఆయుధం చేతికి అందివచ్చింది. ఇదంతా పెద్దన్న ఆడిస్తున్న నాటకమని తెలుసుకోవడానికి పెద్దగా తెలివి తేటలు అక్కర్లేదు.

# సిపిఐ శతాబ్ది వసంతాల ఉత్సవాల బస్సు జాత



**అక్షరకలం - నల్గొండ టౌన్**

నల్గొండ జిల్లా కేంద్రంలోని గడియారం సెంటర్లో బుధవారం గద్వాల నుండి ప్రారంభమైన సిపిఐ ప్రచార బస్సు జాతకు నల్గొండ జిల్లా సమితి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నెల్లికంటి సత్యం శాసనమండలి సభ్యులు, కామ్రేడ్ ఎం. బాలనరసింహ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాట్లాడారు. భారతదేశంలో 1925 డిసెంబర్ 26న ఆవిర్భవించిన భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ భారతదేశానికి సంపూర్ణం స్వాతంత్రం కావాలని పిలుపునిచ్చిన ఏకైక రాజకీయ పార్టీ సిపిఐ మాత్రమే బ్రిటిష్ వారి నుండి మన దేశానికి విముక్తి కొరకు విరోచితమైన పోరాటాలు చేసింది. బ్రిటిష్ ప్రభుత్వ ఆగ్రహానికి గురై ఆనాడు నిషేధానికి గురైన పార్టీ సిపిఐ. ఈ జాత తిరిగే ప్రాంతాలలో జరుగు సభలలో అన్ని వర్గాల ప్రజలు పార్టీ కార్యకర్తలు పాల్గొని జాతర విజయవంతం చేయగలరని డిసెంబర్ 26వ తేదీన ఉద్యమాల ఖిల్లా అయిన ఖమ్మం పట్టణంలో జరిగే బహిరంగ సభలో వేలాదిగా పాల్గొని ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం ఉద్యమాలు నిర్వహించి భారత కమ్యూనిస్టు పార్టీ మద్దతు తెలుపగలరని విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మాజీ కార్యదర్శి ఆదిరెడ్డి, శ్రవణ్, ఆర్ రెడ్డి, వీరస్వామి, వెంకటేశ్వర్లు, రామచందర్, నరసింహ, కె ఎస్. రెడ్డి, ముత్యాలు, శ్రీను వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి కేసులో ఇద్దరు వ్యక్తులు అరెస్టు

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 19:**

జిల్లాలోని తాండూర్ మండలం మాదారం పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేయడం జరిగిందని తాండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ దేవయ్య




తెలిపారు. బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గోలేటి ప్రాంతానికి చెందిన అడ్డూరి జగన్, జంగంపల్లి ప్రశాంత్ అనే ఇద్దరు యువకులు మాదారం వన్ ఇంక్లైన్ సమీపంలో గంజాయి తీసుకువస్తున్నట్లు లభించిన విశ్వసనీయ సమాచారం మేరకు వెంటనే మాదారం ఎస్ఐ సౌజన్య, పోలీస్ సిబ్బందితో కలిసి అక్కడికి వెళ్లి, ఆ ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని, విచారించడం జరిగిందన్నారు. ఆ ఇద్దరు వ్యక్తుల నుండి 120 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకొని, కేసు నమోదు చేసి అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. ఎక్కడైనా గంజాయి విక్రయిస్తున్నట్లు సమాచారం అందితే వెంటనే తమకు తెలియజేయాలని వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు.

# నందికొండ లో పడకేసిన పారిశుద్ధ్యం..

**రోడ్లపై ఏరులై పారుతున్న డ్రైనేజీ మురికి నీరు..**

**మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల ఆగ్రహం**



**అక్షర కలం నాగార్జునసాగర్...**

పట్టణంలో రోడ్లపై ఏరులై పారుతున్న డ్రైనేజీ మురికి నీరు,ఆవేదన వ్యక్తం చేస్తున్న పట్టణ ప్రజలు,బుధవారం నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ పరిధిలో పైలాన్ కాలనీ పదవ వార్డు ప్రజలు తెలిపిన వివరాల ప్రకారం గత కొంతకాలంగా మురుగునీటి పారుదల వ్యవస్థ రోడ్లపై

నిలిచిపోవడంతో కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామనరు. కొంతకాలంగా ఇక్కడి రోడ్లన్నీ కలుషితమైన డ్రైనేజీ నీటితో నిండి పొంగి పోరులుతుంది, మురుగునీటి కాలుష్యం తో అనేక అనారోగాలు తలెత్తుతున్నాయి,ముఖ్యంగా డెంగు,మలేరియా,వంటి దోమలు విపరీతంగా పెరిగిపోయాయి,ఈ నేపథ్యంలో డెంగ్యూ ,మలేరియా వంటి విష జ్వరాలు సంభవిస్తున్నాయి,మున్సిపల్ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా,ఇంతవరకు శాశ్వత పరిష్కారం చూపకపోవడంపై కాలనీ వాసులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి,ప్రజా ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని వెంటనే డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని, కాలనీవాసులు కోరుతున్నారు.

# పలువురు బాధిత కుటుంబాలను పరామర్శించిన రాష్ట్ర మంత్రి వివేక్

**అక్షర కలం, మందమర్రి నవంబర్ 19:**

నియోజకవర్గ పర్యటనలో భాగంగా రాష్ట్ర కార్మిక, మైనింగ్





శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి పట్టణంలో పలు బాధిత కుటుంబాలను పరామర్శించారు. పట్టణంలోని ప్రాణహిత కాలనీకి చెందిన తాళ్ల రమేష్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా రమేష్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం పట్టణ ఆటో యూనియన్ అధ్యక్షుడు, అంబేద్కర్ యువజన సంఘం నాయకుడు మొయ్య రాంబాబు సత్యమని లావణ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో చనిపోగా, వారి కుటుంబాన్ని పరామర్శించి, రాంబాబు సతీమణి లావణ్య చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. అనంతరం పట్టణంలోని బిజెపి నాయకుడు రాంటెంకి దుర్గారాజ్ కుమారుడు ఇటీవల గుండెపోటుతో మరణించగా, దుర్గారాజ్ కుటుంబ సభ్యుల పరామర్శించారు. అదేవిధంగా అంగడి బజార్ ప్రాంతానికి చెందిన దూలం కనకయ్య గౌడ్ సతీమణి అనారోగ్యంతో మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నోముల రమేష్ గౌడ్, ఆకుదారి శ్రీనివాస్ లను సైతం పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్, నాయకులు సోత్కు సుదర్శన్, మంద తిరుమల్ రెడ్డి, బత్తుల రమేష్, పుల్లూరి లక్ష్మణ్, గుడ్ల రమేష్, మాయ తిరుపతి, సట్ల సంతోష్, సోత్కు ఉదయ్, ఆకారం రమేష్, బండి శంకర్ గౌడ్, ఎండి జమీల్, సుకూర్, మంకు రమేష్ లు పాల్గొన్నారు.

# ఇందిరా గాంధీ ఆశయాలను కొనసాగించాలి

**అక్షర కలం, మందమర్రి నవంబర్ 19:**

దేశ మాజీ ప్రధాని, భారతరత్న ఇందిరా గాంధీ పేద ప్రజల సంక్షేమం కొరకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి, వాటిని అమలు చేసి, పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా



నిలిచిపోయారని, ఆమె ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నోముల



ఉపేందర్ గౌడ్, సీనియర్ నాయకుడు సోత్కు సుదర్శన్ లు పిలుపునిచ్చారు. ఇందిరా గాంధీ 108వ జయంతిని పురస్కరించుకొని, పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం బి 1 క్వార్టర్ ఆవరణంలో బుధవారం ఇందిరాగాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ముందుగా ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి, కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ, ఇందిరా గాంధీ చిన్నతనం నుండే దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నారని, గాంధీజీతో కలిసి ఆమె నిరాహారదీక్షలో సైతం పాలు పంచుకున్నారని గుర్తు చేశారు. దేశానికి ఇందిరా గాంధీ ప్రధానమంత్రి అయిన తర్వాత దేశంలో పేద ప్రజలు ఉండొద్దనే లక్ష్యంతో గరీబ్ హటావో నినాదంతో పేద ప్రజల్లోకి వెళ్లి, అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారని, ఇల్లు లేని వారికి ఇల్లు లాంటి అనేక సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందించిన ఘనత ఆమెకు దక్కుతుందని, అదేవిధంగా బ్యాంకులను జాతీయ చేయడం లాంటివి అనేక గొప్ప పనులు చేస్తూ, ప్రజలకు చేరువయ్యారని కొనియాడారు. ప్రతి ఒక్కరూ ఇందిరా గాంధీ ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పుల్లూరి లక్ష్మణ్, ఎండి జమీల్, పైడిమల్ల నర్సింగ్, కనకం రాజు, ఎండి సుకూర్, జమల్పూర్ నర్సోజి, మాయా తిరుపతి, మహంతు అర్జున్, సట్ల సంతోష్ గౌడ్, వడ్లూరి సునీల్ కుమార్, బేర వేణుగోపాల్, నూతి అంజి, ఓరుగంటి సురేందర్, తూముల శ్రీనివాస్, ధనుకు రాజేష్ లు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి పూర్వ విద్యార్థుల సాయం



**వలిగొండ నవంబర్ 19 అక్షరకలం:**

మండల పరిధిలోని రెడ్లరేపాక గ్రామానికి చెందిన కందుల ఉపేందర్ 2006 సంవత్సరంలో రెడ్లరేపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టీచర్ గా సేవలందించిన ఆయన ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో 2006-07 సంవత్సరానికి చెందిన విద్యార్థులు,వారి పిల్లల పేరు మీద 15000 రూపాయలను ఫిక్స్ డిపాజిట్ చేసిన బాండ్ పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో 2006 - 07 సంవత్సరానికి చెందిన గాడిపల్లి పోషయ్య,పాల్వంచ శ్రీకాంత్, మహేష్,బోదాసు బాలరాజు,జువ్వగాని శ్రీకాంత్,నోముల మమత,శైలజ,రజిత,తదితరులు పాల్గొన్నారు. --------

# బెంగళూరుతో పట్టపగలే దోపిడీ

## ఎటిఎంకు తరలిస్తున్న డబ్బుతో పరార్

**బెంగళూరు,**

పట్టపగలే నడిరోడ్డుపై భారీ దొంగతనం జరిగింది. పన్ను అధికారులమంటూ వచ్చిన దుండగులు ఏడు కోట్ల రూపాయలతో పరారీ అయ్యారు. కర్ణాటక రాజధాని బెంగళూరు లో ఈ ఘటన చోటుచేసుకుంది. మీడియా కథనాల ప్రకారం.. బెంగళూరులోని జేపీ నగర్‌లో ఉన్న ఒక ప్రైవేటు బ్యాంక్ బ్రాంచ్ నుంచి క్యాష్ వ్యాన్‌లో ఏటీఎంకు నగదు తరలిస్తున్నారు. ఆ వ్యాన్ అశోకా పిల్లర్ ప్రాంతంలో ఉండగా.. అకస్మాత్తుగా ఒక కారు అడ్డుగా వచ్చింది. అందులో వ్యక్తులు నగదు ఉన్న వాహనం వద్దకు వచ్చి.. పన్ను విభాగ అధికారులమని, పత్రాలు చూపించాలని హడావుడి చేశారు. వ్యాన్ సిబ్బంది స్పందించేలోపే.. వారిని, డబ్బును కారులోకి బలవంతంగా ఎక్కించారు. కొంతదూరం కారుపోనిచ్చి, ఆ సిబ్బందిని బలవంతంగా దింపేశారు. తర్వాత ఆ డబ్బుతో పరారయ్యారు. దీనిపై సమాచారం అందుకున్న పోలీసులు ప్రత్యేక బృందాలతో గాలింపు చేపట్టాయి. సీసీటీవీ దృశ్యాలను పరిశీలిస్తున్నాయి. కరడుగట్టిన దోపిడీ ముఠాలు దీనివెనక ఉండొచ్చని అధికారులు అనుమానిస్తున్నారు.

# భూమి విషయంలో ఎస్ఐ జోక్యం

## ట్యాంక్ ఎక్కి మహిళ నిరసన

**మహబూబాబాద్,**

తమ భూమి తమకు చెందకుండా ఎస్సై అడ్డుపడుతున్నాడంటూ, దీని వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఓ మహిళ ట్యాంక్ ఎక్కి నిరసన తెలిపింది. తమ భూమి విషయంలో ఎస్ఐ జోక్యంపై చర్యలు తీసుకోవాలని కోరింది. అయితే పోలీసులు సర్ది చెప్పి ఆమెను దింపారు. మహిళ తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ డివిజన్ కేంద్రానికి చెందిన మంగళంపల్లి ప్రసాద్‌కు ఇద్దరు సోదరులు. తమ తండ్రి వారసత్వంగా వచ్చిన 22 గుంటల వ్యవసాయ భూమిని ముగ్గురికి కాకుండా.. ఇద్దరికీ మాత్రమే పంపిణీ చేశాడు. దీంతో ప్రసాద్.. గత నెలలో తొర్రూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. దీన్ని పట్టించుకోకుండా ఎస్సై ఉపేందర్.. ప్రసాద్, ఆయన భార్య ఏకాంతను ఇబ్బందులకు గురిచేస్తున్నాడు. వారికి రావాల్సిన ఏడు గుంటల భూమిని దక్కకుండా చేస్తున్నాడని ఏకాంత.. తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఉన్న వాటర్ ట్యాంక్‌పైకి ఎక్కి నిరసన తెలిపింది. సమాచారం అందుకున్న పోలీసులు.. సంఘటన స్థలానికి చేరుకుని ఆమెకు సర్ది చెప్పి.. కిందికి దింపేందుకు ప్రయత్నాలు చేసారు. ----------

అక్షరకలం
తెలుగు దినపత్రిక

# మళ్లా ఏమౌస్తదో..?

## కేంద్ర ప్రభుత్వం మానవ హక్కులను హరించి వేస్తుంది : ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

**చిట్యాల : అక్షర కలం (నవంబర్ 10)**

తెలంగాణ ప్రాంతాన్ని నిజాం నిరంకుశ పాలన విముక్తి కోసం పోరాటం చేసిన పార్టీ భారతీయ కమ్యూనిస్టు పార్టీ అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. ఖమ్మంలో జరగబోయే సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభకు గద్వాల నుండి ఖమ్మం వరకు జరుగుతున్న బస్సు యాత్ర బుధవారం రోజున నల్గొండ జిల్లా చిట్యాల పట్టణానికి చేరుకుంది. ఈ



సందర్భంగా బస్సు యాత్రకు నకరేకల్ సిపిఐ నియోజకవర్గ సమితి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ 100 సంవత్సరాల భారత కమ్యూనిస్టు పార్టీ చరిత్రలో ఎన్నో ఉద్యమాలు జరిగాయని, సిపిఐ కార్మిక హక్కుల కోసం పోరాటం చేసి వారి హక్కుల సాధనలో ఎంతో కృషి చేసిందన్నారు. నిజాం నిరంకుశ పాలన నుండి తెలంగాణ విముక్తి కోసం సాయుధ రైతాంగ పోరాటంలో కీలక పాత్ర పోషించిందని, భూస్వామ్య వ్యవస్థ నుండి దున్నేవాడికే భూమిపై హక్కు ఉండే విధంగా పోరాటాలు సాగించారని అన్నారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుత ప్రభుత్వం బీసీ 42% రిజర్వేషన్ల ను అడ్డుకొని బీసీల నోటి దగ్గర ఉన్న అన్నాన్ని లాగేసుకునే ప్రయత్నం బీజేపీ చేసిందని విమర్శించారు. సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వాలు ప్రయత్నాలు చేయాలి కానీ బూటకపు ఎన్ కౌంటర్ పేరుతో మానవ హక్కులకు భంగం కలిగిస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక, రైతుల వ్యతిరేక చట్టాలను చేసి కార్మికులకు, హర్షకులకు అన్యాయం చేస్తుందని , కార్మిక కర్షకుల హక్కుల కోసం భారత కమ్యూనిస్టు పార్టీ ఎల్లప్పుడు పోరాటం చేస్తుందని ప్రతి ఒక్కరు వాటికోసం కలిసి రావాలని అన్నారు. ఈ బస్సు యాత్రలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, ఎన్ బాల నరసింహా, నల్గొండ జిల్లా సహాయ కార్యదర్శి లోడంగి శ్రావణ్ , ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు కురిమిద్దె శ్రీనివాస్, సహాయ కార్యదర్శి జగన్, గీత పనివారిలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొడిగ సైదులు , జిల్లా యాదయ్య, సిపిఐ చిట్యాల మండల నాయకులు పాల్గొన్నారు.

## వచ్చేనెలలో పంచాయతీ ఎన్నికలు.!


### పాత పద్ధతిలోనే రిజర్వేషన్లు

### పార్టీపరంగా 42 శాతం ఇస్తామంటున్న కాంగ్రెస్

### నల్లగొండ జిల్లాలో 33 మండలాలు 869 గ్రామపంచాయతీలు

**అక్షరకలం ప్రతినిధి, నల్గొండ**

పాలకవర్గాలు లేక గాడితప్పుతున్న పంచాయతీలకు మరో నెల రోజుల్లో పునరుజ్జీవం రానుంది. స్థానిక సంస్థల ఎన్నికలకు రాష్ట్ర మంత్రిమండలి ఆమోదం తెలపడంతో, రాష్ట్ర ఎన్నికల సంఘం ఎన్నికల నిర్వహణకు సిద్ధమవుతోంది. జిల్లా అధికారులు ఎన్నికలకు సమాయత్తం అవుతున్నారు. ఎన్నికలు 50 శాతం రిజర్వేషన్ విధానంతో నిర్వహించనున్నారు. అయితే, కాంగ్రెస్ మాత్రం 42 శాతం బీసీ రిజర్వేషన్లు పార్టీపరంగా ఇస్తామని చెబుతోంది. ఈ ప్రకటనతో గ్రామాల్లో తిరిగి రిజర్వేషన్ లెక్కలపై చర్చలు మొదలయ్యాయి. ఇటీవల బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలవుతాయనే ఊహల్లో ఉన్న నాయకుల్లో మళ్లీ పాత విధానంతో నైరాశ్యం నెలకొంది.



### కోర్టు తీర్పుల ప్రభావం...

రెండు నెలల క్రితం ప్రభుత్వం బీసీలకు అదనపు రిజర్వేషన్లు ఇవ్వాలని నిర్ణయించగా, మొత్తం 50 శాతం దాటిపోవడంతో కోర్టులు వాటిపై స్టే విధించాయి. కేంద్ర ఆర్థిక సంఘం నిధుల గడువు మార్చి వరకే ఉండటంతో, ముందుగా పంచాయతీ ఎన్నికలు ముగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో బీసీలకు 24 శాతం మేర మాత్రమే రిజర్వేషన్లు అమలులోకి రానున్నాయి.

### జనరల్ స్థానాలపై ఆశలు...

నల్గొండ జిల్లాలోని 33 మండలాల్లో 869 గ్రామ పంచాయతీలకు డిసెంబర్ లో ఎన్నికలు జరుగనున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీల ప్రకారం బీసీలకు 42 శాతం అవకాశాలు ఇవ్వాలనుకుంటుండగా, కోర్టు ఆంక్షల కారణంగా ఆ ప్రయత్నం ఆగిపోయింది. అయితే పార్టీ అంతర్గతంగా బీసీ అభ్యర్థులకు ప్రాధాన్యం ఇస్తామని చెబుతోంది. అదే సమయంలో జనరల్ స్థానాలపై ఆశలు పెంచుకున్న ఓసీ, బీసీయేతర వర్గాల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది.

### మారుతున్న లెక్కలు...

పాత రిజర్వేషన్ విధానం అమలవుతుండడం తో, రెండునెలల క్రితం చేసిన లెక్కలన్నీ మార బోతున్నాయి. సెప్టెంబర్ లో ప్రభుత్వం 42 శాతం బీసీ రిజర్వేషన్లను కేటాయించిన పంచాయతీ మ్యాపులు ఇప్పుడు మారనున్నాయి. ఐదేళ్ల క్రితం ఉన్న రిజర్వేషన్ల కొనసాగుతాయా, లేక కొత్త లెక్కలతో మార్పులు వస్తాయా అన్న చర్చ పల్లెల్లో మొదలైంది.

### ఆదేశాలు రాగానే...

సర్పంచ్ ఎన్నికల విధులు, రిజర్వేషన్ల ప్రక్రియ లో మార్పులకు సంబంధించి ఇప్పటి వరకు అధికారిక ఆదేశాలు అందలేదని,ఉన్నతాధికారుల ఆదేశాలు అందగానే పంచాయతీ ఎన్నికల పనులను చేపడతామని సంబంధిత అధికారులు పేర్కొంటున్నారు.

## అవగాహన లోపం తోనే శిశు విక్రయాలు, బాల్యవివాహాలు

### వాటి నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత

### ఎంపీఓలు తక్షణమే కార్యదర్శులతో సమావేశాలు నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

### మిర్యాలగూడ, దేవరకొండ డివిజన్ల పరిధిలోనే సంఘటనలు

### ఇకపై పునరావృత్తం కాకుండా చూడాలని ఆదేశం

**అక్షరకలం ప్రతినిధి, నల్గొండ**

ఆడ శిశువుల అక్రమ విక్రయాలు, బాల్యవివాహాలు, బాలికలపై లైంగిక అత్యాచారాల వంటివి జరగకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. జిల్లాలోని మిర్యాలగూడ, దేవరకొండ డివిజన్ల పరిధిలో ఇలాంటి సంఘటనలు చోటు చేసుకంటుంన్న నేపథ్యంలో గ్రామస్థాయిలో విలేజ్ చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ (విసిపిసి) లను బలోపేతం చేసే విషయంపై బుధవారం ఆమె కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మున్సిపల్ కమిషనర్లు, సిడిపిఓలు, సూపర్వైజర్లు, ఎంపీ ఓలతో సమావేశం నిర్వహించారు. విసిపిసిలలో పంచాయతీ కార్యదర్శి, అంగన్వాడి టీచర్, గ్రామ పాలన అధికారి, గ్రామ పోలీస్ అధికారి సభ్యులుగా ఉంటారని తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ స్థాయిలో ప్రజలకు అవగాహన లేకపోవడం వల్ల ఆడపిల్లలను అక్రమంగా దత్తత ఇవ్వడం, బాల్య వివాహాలు చేస్తున్నారని తెలిపారు. అలాగే మాయమాటలు చెప్పి యుక్తవయసు రాకముందే అమ్మాయిలను గర్భవతులుగా చేయడం వంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నయని, వీటన్నిటిని తగ్గించడంలో గ్రామస్థాయిలో పంచాయతీ కార్యదర్శి, ఎంపీఓలు పంచాయతీ క్రియాశీలక పాత్ర పోషించాల్సి ఉందన్నారు. ఈ విషయంపై ఎంపీఓలు తక్షణమే పంచాయతీ కార్యదర్శులతో సమావేశాలు నిర్వహించాలని ఆదేశించారు. ఏ గ్రామంలో ఇకపై ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడాల్సిన బాధ్యత ఉందని, ఎక్కడైనా ఇలాంటి సంఘటనలు సంభవించినప్పుడు గ్రామపంచాయతీ కార్యదర్శి మొదలుకొని సంబంధిత వ్యక్తులందరూ స్పందించాల్సిన అవసరం ఉందని, విషయాన్ని ఆశమాసిగా తీసుకోవద్దని, సీరియస్ గా తీసుకోవాలని చెప్పారు. విలేజ్ చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీల సమావేశాలను ఈ నెల 30లోగా పూర్తి చేయాలని, ఇందుకు షెడ్యూల్ తయారు చేసుకొని విడతల వారీగా సమావేశాలు నిర్వహించాలని చెప్పారు. ఈ సమావేశాల్లో ఆడ శిశువుల అక్రమ దత్తత, బాల్యవివాహాలు, బాలికలు యుక్త వయసులో గర్భం దాల్చడం తదితర అంశాల పై చర్చించాలని, పై అంశాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. బాల్యవివాహాలు అరికట్టే బాధ్యత తల్లిదండ్రులపై కూడా ఉందని అన్నారు. పై అంశాలకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని కిందిస్థాయి వరకు తీసుకువెళ్లాలని, ఇందుకుగాను జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో సమాచారానికి సంబంధించిన కరపత్రాలు, పోస్టర్లు, పాటలు, కళారూపాల ద్వారా, ప్రత్యేకించి లంబాడా భాషలో తయారు చేయిస్తున్నామని, గ్రామస్థాయి చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీల సమావేశాలు నిర్వహించే ముందే గ్రామాలలో మైకుల ద్వారా వీటన్నిటిని ప్రచారం చేయించాలని తెలిపారు. ముఖ్యంగా ఫోక్సో చట్టం, బాలవివాహాలు, చిన్న వయసులోనే గర్భం దాల్చడం, అక్రమ దత్తత ,మత్తుమందులకు బానిసలు కాకుండా ఉండే అంశాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, గుర్తించిన తండాలు, గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు కల్పించిన తర్వాత మరోసారి పరిస్థితిని సమీక్షించడం జరుగుతుందని ఆమె తెలిపారు. గ్రామ చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీల సమావేశాలకు తనతో పాటు, జిల్లా ఎస్పీ, అదనపు కలెక్టర్, ఏఎస్పీ, జిల్లా స్థాయి అధికారులు హాజరవుతారని ఆమె వెల్లడించారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్, స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.




## ఝాన్సీ లక్ష్మీబాయి పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలి



**చిట్యాల : (నవంబర్ 18) అక్షర కలం**

నల్గొండ జిల్లా చిట్యాల పట్టణంలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో 'స్త్రీ శక్తి దివస్' ను పట్టణంలోని సాయి భారతి కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిట్యాల పట్టణ కార్యదర్శి , మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఉపాధ్యక్షుడు కొంపల్లి సూర్య మాట్లాడుతూ భారత వీరనారి, మొదటి స్వాతంత్రోద్యమంలో ధైర్యసహసాలను చూపించిన రాణి ఝాన్సీ లక్ష్మీబాయి జీవితం ప్రతి ఒక్క విద్యార్థి ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఝాన్సీ లక్ష్మీబాయి నాయకత్వం, త్యాగం, మాతృభూమి విముక్తి కోసం ఆమె చేసిన త్యాగాలను ఎంతో విలువైనవని అన్నారు., ఆమె స్ఫూర్తిని , ధైర్యసహసాలను , ఆత్మవిశ్వాసం , నాయకత్వ లక్షణాలను ప్రతి ఒక్క అమ్మాయి అలవర్చుకోవాలని ఆమె పోరాట స్ఫూర్తిని స్మరించుకోవడం భారత పౌరుల యొక్క బాధ్యత అని అన్నారు ఈ కార్యక్రమంలో చిట్యాల పట్టణ ఉపాధ్యక్షుడు గణేష్ . యశ్వంత్ , ఫణింద్ర , శశి , కావ్య , మాధురి తదితరులు పాల్గొన్నారు.

## స్మశాన వాటిక కోసం వెయ్యి సంతకాల సేకరణ

**మందమర్రి/ చెన్నూర్ నవంబర్ 19 అక్షర కలం ప్రతినిధి:-**


మందమర్రి పట్టణంలోని యాపల్ అంగడి బజార్, పాత బస్టాండ్ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న తీవ్ర సమస్య అయిన స్మశాన వాటిక లేమిపై స్మశాన వాటిక సాధన కమిటీ ఆధ్వర్యంలో బుధవారం సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ ప్రాంతంలో స్మశానం లేకపోవడం వల్ల దశాబ్దాలుగా పడుతున్న ఇబ్బందులను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడమే ఈ కార్యక్రమాన్ని చేపట్టమని తెలిపారు. ఏడు దశాబ్దాల సమస్య యాపల్ అంగడి బజార్, పాత



బస్టాండ్ పరిసర ప్రాంతాల ప్రజలు గత సుమారు 70 సంవత్సరాలుగా స్మశాన వాటిక లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, గతంలో కేకే టు ప్రాంతం వద్ద ఉన్న స్థలాన్ని స్మశాన వాటిక కోసం ఉపయోగించారు. ఇటీవల ఆ స్థలం కూడా కబ్జాకు గురి కావడంతో సమస్య మరింత జటిలమైందని, వెయ్యికి పైగా సంతకాలు సేకరించి, ఈ దీర్ఘకాలిక సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. స్మశాన వాటిక సాధన కమిటీ సభ్యులు వాడవాడలా తిరిగి, పాత బస్టాండ్ ప్రాంతంలో ప్రత్యేకంగా శిబిరం ఏర్పాటు చేసి సంతకాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో సుమారు 1000కి పైగా సంతకాలను స్వీకరించినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. సేకరించిన సంతకాలను తహశీల్దార్ కార్యాలయంలో అందజేసి, సమస్య తీవ్రతను తెలియజేయాలని, స్మశానవాటిక సాధించేంతవరకు తమ పోరాటాన్ని కొనసాగిస్తామని కమిటీ సభ్యులు ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## భూమిని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకొని న్యాయం చేయాలి

వలిగొండ నవంబర్ 19 అక్షరకలం:మండల పరిధిలోని ఆరుర్ గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 708లో గల బోగారం మంజుల పేరు మీద ఉన్న ఒక ఎకరం 32 గుంటల భూమిని,గ్రామానికి చెందిన కొంత మంది నాయకులు కబ్జా చేశారని,బోగారం కిష్టయ్య ఆరోపించారు.బుధవారం వలిగొండ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా తమ పేరు మీద ఉన్న అసైన్డ్ భూమిని గ్రామానికి చెందిన కొంత మంది నాయకులు కబ్జా చేసి భూమి మీదికి రాకుండా చేస్తున్నారని,నాతో పాటు మరి కొంత మంది భూములను కూడా కబ్జా



చేశారని ఆరోపించారు.ఇదే విషయంపై ఇటీవల జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేశామని,అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలన్నారు.

## ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేసేందుకు కుట్రలు

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 19:**

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం విద్య వ్యతిరేక విత్తనాలు అవలంబిస్తూ, ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేయడానికి కుట్రలు పన్నుతుందని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్యు) జిల్లా ప్రధాన కార్యదర్శి డి శ్రీకాంత్, జిల్లా ఉపాధ్యక్షుడు పి సికిందర్ లు ఆరోపించారు. జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం పిడిఎస్యూ పట్టణ మహాసభను నిర్వహించారు. ఈ మహాసభకు పిడిఎస్యూ నాయకుడు కే కార్తీక్ సభాధ్యక్షత వహించగా, సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డి శ్రీకాంత్, ఉపాధ్యక్షుడు పి సికిందర్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీకాంత్, సికిందర్ లు మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు ఉదయం గ్రామీణ ప్రాంతం నుండి వచ్చి సాయంత్రం వరకు కళాశాలలో ఉన్నప్పటికీ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం లేక తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందని, ప్రభుత్వం మధ్యాహ్న భోజనం పెడతామని కమిటీలు వేసినప్పటికీ, అది కమిటీలకే, మాటలకే పరిమితమైందే తప్ప ఎక్కడ అమలు గాని పరిస్థితి ఉందని విమర్శించారు. ప్రభుత్వం స్పందించి, ప్రభుత్వ జూనియర్



కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పెట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చేముందు విద్యారంగంలో ఉన్న సమస్యలు పరిష్కరించడంలో ప్రధాన పాత్ర పోషిస్తామని చెప్పి, అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యార్థుల గురించి పట్టించుకునే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విద్యా కాషాయకరణ పెంచి పోషిస్తూ, విద్యార్థుల మెదళ్లను మతోన్మాదం వైపు మళ్లించే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు.



కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జాతీయ విద్యా విధానానికి వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అనంతరం సంఘం మంచిర్యాల పట్టణ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం మంచిర్యాల పట్టణ నూతన అధ్యక్షుడిగా ఎస్ అంజి పటేల్, ఉపాధ్యక్షుడిగా డి వంశీ, ప్రధాన కార్యదర్శిగా కే కార్తీక్, సహాయ కార్యదర్శిగా ఎన్ సాయి, కోశాధికారిగా ఏ శంకర్ ల తోపాటు 15 మందితో పట్టణ నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యూ నాయకులు రాహుల్, అంజి, అనిల్, సింధు, నవ్య, ఐశ్వర్య, విద్యార్థులు పాల్గొన్నారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలపై నిరంతర పర్యవేక్షణ అవసరం....

- అధికారులు సమన్వయంతో పని చేయాలి....
- ఉమ్మడి జిల్లా అభివృద్ధి నా ప్రధాన లక్ష్యం...
- మెదక్ లో త్వరలో క్యాన్సర్ ఆస్పత్రి....
- 69లక్షల59 వేలతో బస్సు ఏర్పాటు చేసి జిల్లా వ్యాప్తంగా ప్రజలకు క్యాన్సర్ వైద్య సేవలు...
- మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు....





**మెదక్, నవంబర్ 19( అక్షర కలం):-**

జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు మానిటరింగ్ కమిటీ (దిశ ) సమీక్ష సమావేశం ఈరోజు జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో జరిగింది. ఈ సమావేశానికి ఎంపీ రఘునందన్ రావు అధ్యక్షత వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ , డిఆర్ఓ భుజంగరావు, డిఆర్డిఓ శ్రీనివాసరావు తదితర జిల్లా శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి పథకాల ప్రగతి, పథకాల అమలులో ఎదురయ్యే సమస్యలు, వీటి పరిష్కారం, బడ్జెట్ వినియోగం, లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ, నిధుల వినియోగం తదితర అంశాలను సమీక్షించారు. గత సమావేశంలో చేసిన సిఫార్సులపై తీసుకున్న చర్యలపై వివరమైన చర్చ జరిగింది.జిల్లాలో అమలు చేస్తున్న కేంద్ర, రాష్ట్ర పథకాలు వ్యవసాయ, విద్య, ఆర్ అండ్ బి, పీఎంఏవై, జాతీయ గ్రామీణ జీవనోపాధి , రహదారి అభివృద్ధి, ఇతర సంక్షేమ పథకాలు ఎంపీ అధికారులను సమర్థవంతమైన అమలు, ప్రజలకు లబ్ధి చేకూరే విధంగా కార్యక్రమాలు తీర్చిదిద్దాలని సూచించారు. అభివృద్ధి కార్యక్రమాలపై ఫీల్డ్ లెవల్ మానిటరింగ్ పెంచాలని, ప్రయోజనాలు నిజమైన లబ్ధిదారులకు చేరేలా చూడాలని తెలిపారు.సమావేశములో చర్చించిన నూతన అంశాలు, పరిష్కరించాల్సిన సమస్యలు, శాఖల సూచనలు తదితర అంశాలపై తగిన చర్యలు తీసుకోవాలని బాధ్యత వహించే అధికారులకు మార్గదర్శకాలు ఇవ్వడం జరిగింది. సమావేశ వివరాలకు సంబంధించిన ప్రొసీడింగ్స్ అధికారిక వెబ్సైట్లో కూడా పొందుపరిచేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సందర్భంగా ఎంపీ రఘునందన్ తో మాట్లాడుతూ అధికారులందరూ సమన్వయంతో పనిచేసి, మెదక్ జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించాలన్నారు. ప్రజల్లో క్యాన్సర్ పట్ల అవగాహన పెంపొందించడానికి భారత ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని ఇందులో భాగంగా మెదక్ లో నూతన క్యాన్సర్ హాస్పిటల్ ను నిర్మాణం చేపట్టేందుకు . జిల్లా కలెక్టర్ గారి ప్రత్యేక చొరవతో 1000 గజాల స్థలం ఏర్పాటు చేసే విధంగా పటిష్ట కార్యచరణ ద్వారా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులు, కొత్త పథకాలు ప్రతి ఇంటికి చేరవేసే విధంగా దిశ కమిటీ లో చర్చించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో పెండింగ్ ఉన్న నేషనల్ హైవే అంశాలు అటవీ శాఖ అనుమతులు నరసాపూర్ ప్రాంతంలో కొత్తగా ఏర్పాటు చేస్తున్న నేషనల్ హైవే 765 డి.జి రోడ్డుకు సంబంధించి, గుమ్మడిదల నర్సాపూర్ ఎలివెంటల్ క్యారిడార్ డి. పి. ఆర్ సంబంధించి చర్చించడం జరిగిందని తెలిపారు. ప్రైవేట్ సంస్థల యాజమాన్యాన్ని ఒప్పించి మొట్టమొదటిసారిగా దేశంలోనే ఏ జిల్లాలో ప్రారంభం కాని విధంగా మెదక్ జిల్లాలో 1000 గజాల స్థలం లో క్యాన్సర్ ఆస్పత్రి నిర్మించి క్యాన్సర్కు చికిత్సలు అందించే విధంగా జిల్లా కలెక్టర్ గారి చొరవతో త్వరితగతిన ఈ కార్యక్రమం ముందుకు పోతుందన్నారు. దేశంలోనే 736 జిల్లాలో ఎక్కడా ప్రారంభం కానీ ప్రిలిమినరీ క్యాన్సర్ టెస్టింగ్ మెదక్లో ప్రారంభం కావడం శుభ పరిణామంగా పేర్కొన్నారు. జిల్లాలు ప్రతి వారం మండల కేంద్రంలో క్యాన్సర్ ప్రిలిమినరీ పరీక్షల కొరకు ఒక బస్సు తయారు చేస్తున్నట్లు భారత్ రాజ్ నిక్ సంస్థ ముందుకు వచ్చిందని పీడీఎల్ పటాన్చెరువు వారు ఒక బస్సు కొనుగోలు చేసి ఇవ్వడానికి సి ఎస్ ఆర్ నిధులు కింద లెటర్ అందజేయడం జరిగింది అన్నారు. ఈ బస్సు ద్వారా ప్రతి మండల కేంద్రంలో హై స్కూల్ ఆవరణలో క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపులు ఏర్పాటు చేసి చికిత్స చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. దాదాపు 69 లక్షల 59 వేల రూపాయలతో భారత్ డైనమిక్ లిమిటెడ్ సంస్థలు బస్సు కొనుగోలు చేసి ఇవ్వడానికి ముందుకు వచ్చినందుకు ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు కృతజ్ఞతలు తెలిపారు. రఘునందన్ రావు కూతురు స్వయానా డాక్టర్ కావడంతో బస్సు ఏర్పాటు చేసి జిల్లా వ్యాప్తంగా క్యాన్సర్ కు వైద్య సేవలు అందిస్తుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ దిశ మీటింగ్లో చర్చించిన అంశాలను, సమస్యలను అధికారులు పష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ భుజంగరావు, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు,జిల్లా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## దళారులను నమ్మి మోసపోవద్దు

**వలిగొండ నవంబర్ 19 అక్షరకలం:¬**

ౖరైతులు పత్తి విక్రయించే సమయాల్లో దళారులను నమ్మి పత్తి రైతులు మోసపోవద్దని వలిగొండ రామన్నపేట,వ్యవసాయ మార్కెట్ కమిటి ౖచైర్మెన్ భూక్యా బీమా నాయక్ అన్నారు.బుధవారం మండల పరిధిలోని నర్సాయిగూడెం ఎస్టిఎల్ ఎంటర్ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్ జిమ్మింగ్ మిల్లును ప్రారంభించి మాట్లాడారు.పత్తి రైతులు పత్తిని విక్రయించ సమయంలో దళారులను నమ్మి



మోసపోవద్దని,ప్రభుత్వ కొనుగోలు (సీసీఐ) కేంద్రాల్లో మాత్రమే కొనుగోలు చేసి ప్రభుత్వ మద్దతు ధర పొందాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్టిఎల్ ఎంటర్ప్రైజెస్ యజమాన్యం నవీన్ కుమార్,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు గుండు దానయ్య,ముత్యాలు,ఊక్కుర్తి చంద్రయ్య,మార్కెట్ కార్యాలయ సూపర్వైజర్ రమేష్,సిబ్బంది భాస్కర్, వెంకటేష్,రైతులు తదితరులు పాల్గొన్నారు,

# అందరినీ ప్రేమించు.. అందరినీ సేవించు





## ఆయన భౌతికంగా లేకున్నా మనతోనే ఉన్నారు

## ఆయన అందించిన సేవలు చిరస్థాయిగా నిలిచాయి

## సత్యసాయి శత జయంత్యుత్సవాల్లో ప్రధాని మోడీ

**పుట్టపర్తి,**

సత్యసాయి జయంత్యుత్సవాల్లో పాల్గొనడం తన అదృష్టమని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. పుట్టపర్తిలో నిర్వహించిన



సత్యసాయి శత జయంత్యుత్సవాలకు ఆయన హాజరై మాట్లాడారు. విశ్వప్రేమకు ప్రతిరూపంగా సత్యసాయి జీవించారు. భౌతికంగా బాబా లేకున్నా... ఆయన ప్రేమ మనతోనే ఉంది. సత్యసాయి బోధనల ప్రభావం దేశమంతా కనిపిస్తోంది. కోట్ల మంది ఆయన భక్తులు మానవ సేవ చేస్తున్నారు. సత్యసాయి ప్రేమ సూత్రాలు ఎందరినో



ఆలోచింపజేశాయన్నారు. బాబా బోధనలు లక్షల మందికి మార్గం చూపాయి. 'అందరినీ ప్రేమించు.. అందరినీ సేవించు'.. ఇదే ఆయన నినాదం. చాలా మంది జీవితాలను సత్యసాయి సమూలంగా మార్చేశారు. లక్షల మందిని




అందరికీ సేవ చేయాలి.. ఇదే బాబా నినాదమని వివరించారు. గుజరాత్ భూకంపం వచ్చినప్పుడు బాబా సేవాదళ్

సేవలందించిందని గుర్తుచేశారు. పేదలకు ఎప్పుడు ఆపద వచ్చినా.. బాబా సేవాదళ్ ఆదుకుంటుందని




సేవామార్గంలో నడిపించారు. ప్రజల కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టారు. తాగునీరు, వైద్యం, విద్య వంటి రంగాల్లో విశిష్ట సేవలు అందించారు. పుట్టపర్తి పవిత్ర భూమిలో ఏదో మహత్తు ఉంది. సత్యసాయి సంస్థలన్నీ ఇలాగే ప్రేమను పంచుతూ వర్ధిల్లాలని మోదీ అన్నారు. అంతకు ముందు సత్యసాయి జీవితం, బోధనలు, సేవల స్మారకార్థంగా రూపొందించిన రూ.100 నాణెం, 4 తపాలా బిళ్లలను ప్రధాని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్కల్యాణ్, మంత్రి లోకేశ్, క్రికెట్ దిగ్గజం సచిన్ తెందూల్కర్,నటి ఐశ్వర్యారాయ్ తదితరులు పాల్గొన్నారు. పుట్టపర్తికి రావడం ఎంతో సంతోషంగా ఉందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. సత్యసాయి జయంతి వేడుకల్లో పాల్గొనడం తన అదృష్టమని పేర్కొన్నారు. సత్యసాయి బాబా బోధనలు ఎంతోమందికి మార్గం చూపాయని కొనియాడారు.ప్రేమ, శాంతితో కూడిన వసుధైక కుటుంబ భావన సత్యసాయిదని తెలిపారు. విశ్వశాంతి, విశ్వసేవను బాబా మనకు చాటి చెప్పారని అన్నారు. మానవ జీవితంలో సేవ చాలా ముఖ్యమని సత్యసాయి చెప్పారని గుర్తుచేశారు. అందరినీ ప్రేమించాలి..



ప్రశంసించారు. తాగునీరు, వైద్యం, విద్య వంటి రంగాల్లో విశిష్ట సేవలందించారనిపేర్కొన్నారు.



అక్షర కలం
తెలుగు దినపత్రిక

## 26న జరిగే నిరసన ప్రదర్శన ను జయప్రదం చేయాలి

### సిఐటియు ఏఐకేఎస్ ఏఐకే డబ్ల్యూయూ




**మిర్యాలగూడ 19 నవంబర్ అక్షర కలం**

కార్పొరేట్ అనుకూల, ప్రజా వ్యతిరేక విధానాల మార్పు కై సిఐటియు, ఏఐకేఎస్, ఏఐఏడబ్ల్యూయూ సంయుక్తంగా ఈనెల 26న జిల్లా కేంద్రాలలో జరిగే నిరసనలు, ప్రదర్శనలు జయప్రదం చేయాలని సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు కోరారు. బుధవారం స్థానిక ప్రజా సంఘాల కార్యాలయంలో నిరసన ప్రదర్శన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాన్య ప్రజల జీవనాధారులపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దాడులు చేస్తున్నాయని, వాటిని తిప్పి కొట్టేందుకు కార్మిక, కర్షక ఐకపోరాటాలు అవసరం ఏర్పడిందని చెప్పారు. కేంద్రంలో కార్పొరేట్ మతతత్వ శక్తుల ప్రాబల్యం పెరిగిపోతుందని దాని ఫలితంగా కార్మిక, కర్షకులకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. శ్రామికుల ప్రజాస్వామ్య హక్కులను, రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని కోరారు. కేంద్రం అవలంబిస్తున్న కార్పొరేట్ అనుకూల విధానాలను ప్రజా వ్యతిరేక విధానాల మార్పు కోసం బలమైన ఉద్యమాలు చేయాలని చెప్పారు దీనికోసం ఈనెల 26న జిల్లా కేంద్రంలో నిరసనలు ప్రదర్శనలు చేస్తున్నామని రైతులు, కార్మికులు, వ్యవసాయ కూలీలు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు రవి నాయక్, డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, బావాండ్ల పాండు, పాదూరి శశిధర్ రెడ్డి, తిరుపతి రామ్మూర్తి, పాల్వాయి రాంరెడ్డి, కోట శ్రీనివాస్ రెడ్డి, గోవింద్ రెడ్డి, పిల్లుట్ల సైదులు, పూలమ్మ, సుకన్య, కరిమున్నిసా, లక్ష్మీనారాయణ, పాషా తదితరులు పాల్గొన్నారు.

## వీరనారి ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి వేడుకలు



**మందమర్రి/ చెన్నూర్ నవంబర్19 అక్షర కలం ప్రతినిధి:-**

స్వాతంత్ర్య సమరయోధురాలు ఝాన్సీలక్ష్మీబాయి జయంతి వేడుకలను రిటైర్డ్ ఆర్మీ జవాన్ ప్రస్తుత సింగరేణి ఎస్ అండ్ పిసి ఉద్యోగి రాజేష్ పీవ్ హాల్, రాణి పివ్ హాల్ దంపతుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మందమర్రి పట్టణంలోని సింగరేణి పాఠశాలలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఝాన్సీ లక్ష్మీబాయి చిత్రపటానికి పూలమాల వేసి కేక్ కట్ చేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానో పాధ్యాయులు జె. పురుషోత్తం మాట్లాడుతూ.. ఝాన్సీ లక్ష్మీబాయి1828 వారణాసిలో జన్మించారు. మణికర్ణికా తంబేగా నామకరణం చేశారు. ఆమె భారత స్వాతంత్ర్య పోరాటంలో ముఖ్యమైన నాయకురాలని, చిన్నతనం నుంచి విలువిద్యలు గుర్రపు స్వారీ కత్తి యుద్ధం నేర్చుకుని1857 ఆంగ్లేయుల పాలనకు వ్యతిరేకంగా జరిగిన మొదటి భారత స్వాతంత్ర్య సంగ్రామంలో ఆమె ప్రముఖ పాత్ర పోషించి, ఆమె ధైర్యానికి దేశభక్తికి ప్రతికగా నిలిచారు. ఝాన్సీ రాణి చిన్నతనం నుండి దేశ స్వాతంత్రం కోసం పోరాడి 1858 జూన్ లో మరణించారు. భారత దేశ చరిత్రలో ఒక వీరవనితగా స్వాతంత్ర్య సమరయోధురాలిగా గౌరవించబడిందని, ఆమె ధైర్యం దృఢ సంకల్పం నేటికీ అనేక మందికి ప్రేరణ నిస్తాయని, విద్యార్థులు పాఠశాల స్థాయి నుండి దేశభక్తిని పెంపొందించుకోవడంతో పాటు స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకోవలసిన అవసరం ఉందన్నారు. రాజేష్ పివ్ హాల్ మాట్లాడుతూ.. విద్యార్థులు దేశభక్తి భావాన్ని పెంపొందించే లక్ష్యంతో పాఠశాలలో స్వాతంత్ర్య సమరయోధులు, మహనీయుల జయంతి, వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎం. జీవన్, దేవమ్మ, అనుపమ, రూపాలత, ఆశాజ్యోతి, రవీందర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## సాగర్ లో ఘనంగా ఇంద్ర గాంధీ జయంతి వేడుకలు..

**అక్షర కలం నాగార్జునసాగర్**

నందికొండ మున్సిపాలిటీలో హరిత విప్లవం , పేదరిక నిర్మూలనకై కృషి చేసిన భారతదేశపు మొదటి ప్రధాని భారతరత్న ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా బుధవారం నాడు హిల్ కాలనీ లో ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళుల అర్పించిన శాసనసభ్యులు కుందూర్ జయవీర్ రెడ్డి.అనంతరం మాట్లాడుతూ ఉక్కు మహిళా ఇందిరమ్మ ఇప్పటికీ పేదల సంక్షేమ సిద్ధాంతం అని , తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ,ప్రజా పాలనకు ఆమెనే స్ఫూర్తిదాయకం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి , హాలియా మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి , టౌన్ ప్రెసిడెంట్ రామకృష్ణారెడ్డి ,కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజా రమేష్ యాదవ్ ,జంగయ్య , బాలాజీ , నాగరాజు ,శంకర్ ,సురేష్ , యోహన్ ,సోషల్ మీడియా టీం ఖాసీం ,భాను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ,అభిమానులు ,తదితరులు పాల్గొన్నారు.



# అరచేతిలో "మీ సేవ"లు

### సర్వీసులను సరళతరం చేస్తూ ప్రభుత్వం నిర్ణయం
### వాట్సాప్ మాధ్యమం ద్వారా అందుబాటులోకి
### మొబైల్ ఫోన్ ద్వారానే సర్టిఫికెట్స్ పొందే అవకాశం
### నల్లగొండ జిల్లాలో 135 మీసేవ కేంద్రాలు

**అక్షరకలం ప్రతినిధి, నల్గొండ**

ఉన్నత చదువులకోనమో..ఉద్యోగానికి దరఖాస్తు చేసేందుకో.. విద్యార్థుల ప్రవేశాల కోసమో.. అన్నింటికీ కుల, ఆదాయ, నివాస ధ్రువీకరణ, తదితర పత్రాలు తప్పనిసరి. వీటన్నింటికోసం ఇకనుంచీ రోజుల తరబడి వేచిచూడటం, మీసేవ కేంద్రాలు, రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరగడం ఉండదు. వీటితో పాటు దాదాపు 35 శాఖల సేవలను మొబైల్ ద్వారా వాట్సాప్ నంబర్ నుంచే అందుబాటులోకి తెస్తున్నామని మంగళవారం హైదరాబాద్ లో జరిగిన ప్రారంభ కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు.

### అవస్థలు దూరం....

రెవెన్యూ సేవలు పొందడానికి దరఖాస్తులు సమర్పించేందుకు మీసేవ కేంద్రాల చుట్టూ తిరిగే అవస్థలు ఇకనుంచి దూరం కానున్నాయి. మీసేవ కేంద్రాల ద్వారా అందే సేవలన్నీ నేరుగా వాట్సాప్ లోనే అందుబాటులోకి రానున్నాయి. ఇంటి నుంచే ధ్రువీకరణ పత్రాలు, విద్యుత్ బిల్లులు, ఆస్తిపన్ను చెల్లింపులు, తదితర సేవలను సులభంగా పొందవచ్చు. ఈ సాంకేతిక విప్లవం ద్వారా ప్ర భుత్వ సేవలు మరింత చేరువ కానున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం డిజిటల్ గవర్నెన్స్ లో భాగంగా మరో విప్లవాత్మక ముందడుగు వేసింది. దీంతో నల్గొండ జిల్లాలోని వున్నా 135 మీసేవ కేంద్రాల్లో అందించే అన్ని రకాల ప్రభుత్వ సేవలను ఇకపై నేరుగా వాట్సాప్ ద్వారా అందుబాటులోకి తెస్తోంది.

### విప్లవాత్మక ముందడుగు...

ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఈ కొత్త




డిజిటల్ సేవను తాజాగా మంగళవారం హైదరాబాద్ లో ప్రారంభించారు. రాష్ట్రంలో డిజిటల్ గవర్నెన్స్ను ముందంజలో ఉంచాలని, రాష్ట్ర పౌరులకు మరింత నాణ్యమైన సేవలందిం చేందుకు ముఖ్యమంత్రి నిర్దేశించిన లక్ష్యాలకు అను గుణంగా ఈ చర్యలు తీసుకుంటున్నామని మంత్రి స్పష్టం చేశారు. మొదటి దశలో సర్టిఫికెట్ సేవలను వాట్సాప్లో పొందవచ్చు. క్రమంగా మీసేవ ప్లాట్ ఫామ్ ద్వారా అందుబాటులో ఉన్న 580 కు పైగా సేవలు కూడా వాట్సాప్ ఛానల్ కిందకు తీసుకొస్తారు. ఈ వినూత్న సేవతో ట్రాన్సెక్షన్లు సులభతరం కానున్నాయి.

### అన్ని సేవలూ మీచేతిలోనే...

ఆదాయ, కుల, నివాస, జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు, మార్కెట్ వాల్యూ సర్టిఫికెట్లు, మ్యారేజ్ రిజిస్ట్రేషన్ వంటి అన్నిరకాల సర్టిఫికెట్లకు వాట్సాప్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. విద్యుత్, నీటి, ఆస్తి పన్ను, రెవెన్యూ, ఆర్టీఏ, పోలీసు, జీహెచ్ఎంసీ, హెచ్ఎమ్ఏఏ, పౌరసరఫరాలు, పంచాయతీరాజ్, దేవాలయాల సేవలు పొందవచ్చు.

### సేవలు ఎలా పనిచేస్తాయంటే..?

ఈ డిజిటల్ సేవను ఉపయోగించడం చాలా సులభం. ముఖ్యంగా మొబైల్ ఫోన్ ను ఉపయో గించే గ్రామీణ ప్రాంత ప్రజలకు ఇది మరింత ఉపయోగకరంగా ఉంటుంది. ముందుగా అధికారిక మీసేవ వాట్సాప్ నంబర్ 80969 58096ను ఫోన్లో సేవ్ చేసుకోవాలి.ఆ నంబర్ కు 'ఏజీ' లేదా 'మెనూ' ఆప్షన్ టైప్ చేసి పంపిస్తే అందుబాటులో ఉన్న ప్రభుత్వ సేవల జాబితా వస్తుంది. ఆధార్ ఆధారిత ధృ వీకరణ ప్రక్రియను పూర్తి చేసి అవసరమైన సేవను ఎంచుకోవాలి. దరఖాస్తు ఫారమ్ వాట్సాప్ ఇంటర్ఫేస్ ద్వారా పూరించవచ్చు.అవసరమైన డాక్యుమెంట్లు, స్కాన్ చేసిన ప్రతు లను వాట్సాప్ లోనే అప్లోడ్ చేయవచ్చు. ఫీజును ఆన్లైన్ పేమెంట్ గేట్వే ద్వారా సురక్షితంగా చెల్లించవచ్చు.దరఖాస్తు స్టేటస్, అప్డేట్స్ అన్నీ వాట్సాప్ లోనే ఎప్పటికప్పుడు సంక్షిప్త సందేశం రూపంలో వస్తాయి. సర్టిఫికెట్ లేదా డాక్యుమెంట్ రెడీ అయిన వెంటనే దాని డౌన్లోడ్ లింక్ నేరుగా వాట్సాప్ లోనే వస్తుంది.

### ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి...

### దుర్గారావు (ఈ - జిల్లా మేనేజర్ నల్గొండ )

ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. మీసేవ నిర్వాహకులు నిర్దేశించిన చార్జీలను మాత్రమే వసూలు చేయాలి. అధిక చార్జీలు వసూలు చేస్తే తగు చర్యలు తీసుకుంటాం.

## ఇందిరమ్మ చీరలు ప్రతి మహిళకు అందాలి

### రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 19:**

మంచిర్యాల, నవంబర్ 19 : ప్రభుత్వం మహిళల అభివృద్ధి, సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని, ఇందులో భాగంగా ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకొని అందిస్తున్న ఇందిరమ్మ చీరలు ప్రతి మహిళకు అందేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తెలిపారు. బుధవారం హైదరాబాద్ లోని రాష్ట్ర సచివాలయం నుండి ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ప్రతి మహిళకు ఏకరూప చీరల పంపిణీ పై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, గ్రామీణ అభివృద్ధి అధికారులు, సెర్ప్ అధికారులు, జిల్లా, మండల మహిళా సమాఖ్య ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతూ, ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో ప్రతి మహిళకు చీర అందేలా అధికార యంత్రాంగం సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ప్రభుత్వం మహిళలు ఆర్థిక స్వావలంబన పొందేందుకు మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పెట్రోల్ బంకులు నడిపించేలా ప్రోత్సహిస్తుందని, మరిన్ని మహిళా సంఘాలు ఈ అవకాశాన్ని వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు. మహిళల గౌరవం పెంచే విధంగా స్వయం సహాయక సంఘాల సభ్యులకే కాకుండా రేషన్ కార్డుదారులందరికీ చీరలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. వడ్డీ లేని రుణాలు అందిస్తూ మహిళల ఆర్థిక అభివృద్ధికి చేయూత అందించడం జరుగుతుందని, మహిళా సంఘాలకు బస్సులు అందిస్తూ వారిని ప్రోత్సహిస్తుందని తెలిపారు. వ్యాపారం చేయడానికి వెసులుబాటు ఉన్న ప్రతి రంగంలో మహిళలకు అవకాశం కల్పించడం జరుగుతుందని తెలిపారు. పెట్రోల్ బంకులు, సోలార్ పవర్ ప్లాంట్లు, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ, ఇందిరమ్మ క్యాంటీన్లు, ఇందిరా మహిళా శక్తి బజార్లు మహిళల ఆధ్వర్యంలో ఏర్పాటు, రాష్ట్ర, జాతీయస్థాయిలో మహిళల ద్వారా ఉత్పత్తులను ప్రోత్సహించడం జరుగుతుందని, కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా, ఆడబిడ్డల అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. ఇందిరాగాంధీ 108వ జయంతి సందర్భంగా రాష్ట్రంలోని మహిళలకు చీరలు అందించడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గాల వారీగా అధికారులను నియమించి స్థానిక ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో విడతల వారీగా మహిళలకు చీరలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, మహిళల ఉన్నతి - తెలంగాణ ప్రగతి నినాదంతో చీరల పంపిణీ జరుగుతుందని తెలిపారు. చీరల పంపిణీ సమయంలో ముఖ గుర్తింపు, ఆధార్ తీసుకోవాలని, సి పెక్ సర్వే వివరాల ఆధారంగా పంపిణీ జరపాలని తెలిపారు. మున్సిపాలిటీలు, పట్టణ ప్రాంతాలలో మార్చి నుండి 35 లక్షల చీరలు, గ్రామీణ ప్రాంతాలలో నవంబర్ 19 నుండి డిసెంబర్



గ్రామీణ ప్రాంతాలలో 65 లక్షల చీరలు అందించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాస్థాయి మహిళా



9వ తేదీ వరకు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమ నిర్వహణ సమయంలో అన్ని స్థాయిల ప్రజాప్రతినిధులకు సమాచారం అందించాలని, కార్యక్రమం సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రాష్ట్ర మంత్రి సీతక్క మాట్లాడుతూ, ఇందిరమ్మ స్ఫూర్తితో ఉక్కు సంకల్పంతో ఎదిగేందుకు ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని, ప్రతి మహిళ ఎదగడానికి ప్రభుత్వం వడ్డీ లేని రుణాలు అందించడం జరుగుతుందని తెలిపారు. సెర్ప్ సిఈఓ దివ్య దేవరాజన్ మాట్లాడుతూ, కార్యచరణ ప్రకారంగా చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని, మొదటి విడతలు సమాఖ్యల ఆధ్వర్యంలో సుమారు 50 డిజైన్స్ నుండి చీరలను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని చెన్నూరు మండలం కిష్టంపేటలోని రైతు వేదిక నుండి రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్ హాజరుకాగా, జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి అదనపు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి అంజయ్య, ఏపిఎంలు, డిపిఎంలు, మండల సమాఖ్య అధ్యక్షులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## కేరళ లక్కీడ్రా పేరుతో సైబర్ మోసం

**మందమర్రి/ చెన్నూర్ నవంబర్ 19 అక్షర కలం ప్రతినిధి:-**

మందమర్రి మండలం ఊరు రామకృష్ణాపూర్ నివాసి యూట్యూబ్లో ప్రసారమైన కేరళ లక్కీ డ్రా పేరుతో వచ్చిన మోసపూరితమైన వీడియోను చూసి ఏకంగా రూ. 56,299/- పోగొట్టుకున్నారు. లాటరీల పేరుతో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని, ఈ సంఘటన మరోసారి తీవ్రంగా హెచ్చరిస్తోంది. బాధితుడు యూట్యూబ్లో కనిపించిన కేరళ లక్కీ డ్రా వీడియోను చూసి, అందులోని వివరాల మేరకు కేవలం రూ. 20/- చెల్లించి, ఫోన్పే ద్వారా లాటరీ టికెట్ కొనుగోలు చేశారు. అనంతరం బాధితుడి సెల్ కు గుర్తు తెలియని నెంబర్ నుండి వాట్సాప్ మెసేజ్ వచ్చింది. అందులో లక్కీ డ్రా ద్వారా భారీ మొత్తం రూ. 5,00,000/- గెలుచుకున్నట్లు తెలిపారు. ఈ బహుమతిని పొందాలంటే ప్రాసెస్ ఫీజు క్రింద రూ. 4,999/- చెల్లించాలని కోరగా, బాధితుడు ఆ మొత్తాన్ని చెల్లించారు. ఆ తర్వాత, మోసగాళ్లు అదే నెంబర్ కి మరో సారీ రూ. 10,000/- ఇంకోసారి రూ. 20,000/- చెల్లించాలని ఒత్తిడి చేయగా, బాధితుడు ఆ డబ్బులు కూడా పంపారు. కొన్ని రోజుల తర్వాత, రూ. 9,500/- మళ్లీ రూ. 9,000/- పంపమని ఒత్తిడి చేయడంతో, గెలుచుకున్న డబ్బులు వస్తాయనే ఆశతో బాధితుడు ఈ మొత్తాన్ని కూడా చెల్లించారు. చివరిగా



రూ. 7,799/- కూడా పంపించడంతో, మొత్తం మీద మోసగాళ్లు బాధితుడి నుండి రూ. 56,299/- వసూలు చేసినట్లు మందమర్రి ఎస్సై రాజశేఖర్ తెలిపారు. ఈ మోసం పై బుధవారం కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని, ప్రజలు ఇలాంటి సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. లాటరీ మెసేజీలను నమ్మవద్దు

గుర్తు తెలియని వ్యక్తుల నుండి వచ్చే మెసేజీలు లాటరీ/బహుమతి గెలిచారనే సందేశాలను, కాల్స్ను ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మకండి. ఫీజుల పేరుతో డబ్బు కట్టవద్దని, బహుమతిని అందుకోవడానికి ప్రాసెసింగ్ ఫీజు, ట్యాక్స్, ఇన్సూరెన్స్ వంటి ఏ కారణంతో డబ్బు అడిగినా, అవి 100% మోసపూరితమైనవిగా గుర్తించలని, వ్యక్తిగత వివరాలు మీ బ్యాంక్ వివరాలు, ఒటీపీ, సివివి వంటి అత్యంత ముఖ్యమైన వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికీ తెలియజేయవద్దని, ప్రజలు ఇలాంటి మోసాలకు గురైతే, వెంటనే సమీప పోలీస్ స్టేషన్లో లేదా సైబర్ క్రైమ్ హెల్ప్లైన్ నెంబర్ 1930 కు ఫిర్యాదు చేయాలని ఎస్సై రాజశేఖర్ విజ్ఞప్తి చేశారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం.

– ట్రాన్స్కో ఏఈ వెంకటనారాయణ.




(అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి, నవంబర్ 19.)

మరికల్‌బీ నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలో 132/33 సబ్‌స్టేషన్లో విద్యుత్ మరమ్మత్తుల కారణంగా గురువారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ట్రాన్స్కో ఎ ఈ, వెంకటనారాయణ తెలిపారు. మరికల్, తీలేరు, ఇబ్రహీంపట్నం, పసుపుల, ఎలిగండ్ల, గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందన్నారు. కాబట్టి వినియోగదారులు ఇట్టి అంతరాయాన్ని గమనించి, సహకరించగలరని కోరుతున్నారు.

# జిల్లా బీసీ యూత్ జేఏసీ చైర్మన్ గా కట్టెకోలు దీపేందర్.

అక్షరకలం నల్లగొండ



జిల్లా బీసీ యూత్ జేఏసీ చైర్మన్ ఎన్నిక సమావేశం బీసీ జేఏసీ కార్యాలయంలో బుధవారం బీసీ జేఏసీ చైర్మన్ మునాస ప్రసన్నకుమార్ అధ్యక్షతన నిర్వహించారు బీసీ యూత్ జేఏసీ ఎన్నిక సమావేశంలో వివిధ కుల సంఘాల అధ్యక్షులు, నాయకులు, బీసీ సంఘాల అధ్యక్షులు, నాయకులు పాల్గొని బీసీ యూత్ జేఏసీ జిల్లా చైర్మన్గా కట్టెకోలు దీపేందర్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం జిల్లా బీసీ యూత్ జేఏసీ చైర్మన్ కట్టెకోలు దీపేందర్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించి తనమీద నమ్మకంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్న అన్ని కుల సంఘాల అధ్యక్షులకు బీసీ సంఘాల అధ్యక్షులకు నాయకులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. జిల్లాలో ఉన్న బీసీ యువకులందర్నీ ఏకతాటిపైకి తీసుకువచ్చి బీసీ ఉద్యమాన్ని ఉధృతం చేసి రిజర్వేషన్లు సాధించుకుని రాజ్యాధికారం దిశగా అడుగులు వేయడానికి తన శాయశక్తులా కృషి చేస్తానన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ పరంగా 42 శాతం రిజర్వేషన్లు కల్పించి ఎన్నికలకు వెళ్లాలని చూస్తే సహించేది లేదని రాజ్యాంగబద్ధంగా రిజర్వేషన్లు కల్పించిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.

# మహిళల ఉన్నతి..తెలంగాణ ప్రగతి.....

– ఆడబిడ్డ లకు సారె గా ఇందిరమ్మ చీర...

రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి....

మెదక్, నవంబర్ 19(అక్షర కలం):-

ఇందిరమ్మ చీరల పంపిణి కార్యక్రమం పైన సచివాలయం నుండి బుధవారం అన్ని జిల్లాల కలెక్టర్లు, మహిళా సమాఖ్య సభ్యులతో ప్రారంభమైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించగా..ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, వాకాటి శ్రీహరి, సిఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు,ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూఇందిరాగాంధీ జయంతి సందర్భంగా కోటి మంది మహిళలకు కోటి ఇందిరమ్మ చీరల పంపిణీని ప్రారంభించుకున్నామన్నారు. ఆడబిడ్డలకు సారె, చీర పెట్టడం తెలంగాణ సంప్రదాయం ఇందులో భాగంగా ఆడబిడ్డలకు ఇందిరమ్మ చీరలను పంచాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రక్రియకు సంబంధించి ప్రతీ నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించాలన్నారు నియోజకవర్గాల్లోని అన్ని మండల కేంద్రాల్లో విడతల వారీగా ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో ఇందిరమ్మ చీరల పంపిణీ చేపట్టాలన్నారు. ఒక పండగ వాతావరణంలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టాలన్నారు. మహిళల ఉన్నతి–తెలంగాణ ప్రగతి కార్యక్రమం పేరుతో ఇందిరమ్మ చీరల పంపిణీ చేపట్టండన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కల్పించడమే కాదు, వాటికి మహిళలను యజమానులను చేశామన్నారు స్కూల్స్ లో యూనిఫారం కుట్టే కుట్టుపని బాధ్యత మహిళా సంఘాలకే అప్పగించామన్నారు ఇందిరమ్మ క్యాంటీన్లు, శిల్పారామంలో 3 ఎకరాల్లో ఇందిరా మహిళా శక్తి బజార్ ఏర్పాటు చేశాం ఆన్ లైన్ మార్కెట్ కోసం అమెజాన్ తో సంప్రదింపులు చేస్తున్నాం , జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మహిళలు తయారు చేసిన ఉత్పత్తులకు గుర్తింపు తెచ్చే ప్రయత్నం చేస్తున్నామన్నారు. కోటి మంది మహిళలలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళుతోందన్నారు. పూర్తి వివరాలతో ప్రతీ మహిళకు ఇందిరమ్మ చీరలు అందేలా అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలన్నారు గ్రామీణ ప్రాంతాల్లో ఇవాల్టి నుంచి డిసెంబర్ 9 వరకు ఇందిరమ్మ చీరల పంపిణీ ఉంటుందన్నారుమార్చి 1 నుంచి 8 వరకు పట్టణ ప్రాంతాల్లో ఇందిరమ్మ చీరల పంపిణీ ఉంటుందన్నారు. కోటి మంది మహిళలకు కోటి చీరలు పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. వీసీ అనంతరం కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులతో మహిళా సమాఖ్య వారితో మాట్లాడుతూ జిల్లా లో ఉన్న 13 వేల స్వయం సహాయక సంఘాలలో 1, లక్ష 35 వేల మంది సభ్యులు ఉన్నారని. ఇందిరమ్మ చీరల పంపిణీ జరగాలన్నారు. ముందుగా గ్రామీణ ప్రాంతాల్లో జరిగే ఇందిరమ్మ చీరల పంపిణి కార్యక్రమాన్ని



పండుగ వాతావరణం లో జరుపుకోవాలన్నారు. మండల స్థాయి, గ్రామ స్థాయి లో ఒక కమిటీ ని ఏర్పాటు చేసి చీరల పంపిణి సజావుగా జరగాలన్నారు. ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక అధికారిని నియమిస్తా మన్నారు ప్రతీ గ్రామం లో డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను,ప్రతీ గోదాం కి ఇంచార్జి లను పెట్టాలన్నారు. చీరల పంపిణీ చేయగానే సంబంధిత మహిళ అక్విటెన్స్ ను, ఫేషియల్ రికగ్నైజేషన్ వివరాలని పంపించాలని జిల్లా, మండల మహిళా సమాఖ్య అధ్యక్షులకు కలెక్టర్ తెలిపారు . ఈ వీసీ లో డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు, డిపిఓ యాదయ్య డీపీఎం లు, ఏపీఎం లు, జిల్లా,మండల సమాఖ్య అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు

# మహిళల ఉన్నతి - తెలంగాణ ప్రగతి. - జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్.


( అక్షర కలం నారాయణపేట జిల్లా ప్రతినిధి, నవంబర్,19.)

నారాయణపేట తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో మహిళల ఉన్నతి..తెలంగాణ ప్రగతి పేరిట "ఇందిరా మహిళ శక్తి చీరల పంపిణీ" కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి హైదరాబాద్ నుంచి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ,సహచర మంత్రులు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావుల తో కలిసి ఇందిరా మహిళ శక్తి చీరల పంపిణీ కార్యక్రమం పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దేందుకు అన్ని రకాలుగా అవకాశాలు కల్పిస్తున్నదని అన్నారు. 18 సం లు నిండిన ప్రతి మహిళకు ఇందిరా మహిళ శక్తి చీరల ను పంపిణీ చేసేందుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలన్నారు. ప్రతి గ్రామంలోని మహిళలకు చీరల పంపిణీ జరగాలన్నారు. ఈ పంపిణీ కార్యక్రమం లో అందరూ ప్రజా ప్రతినిధులకు సమాచారం అందించాలన్నారు. మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు ఐక్యతతో ఉండి వాటిని సద్వినియోగం చేసుకోవాలని ,రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన ఇందిరా మహిళ శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేయాలని కోరారు. అంతకు ముందు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడుతూ... ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా కోటి మంది మహిళలకు కోటి ఇందిరమ్మ చీరల పంపిణీని ప్రారంభించుకున్నామని తెలిపారు. ఆడబిడ్డలకు సారె, చీర పెట్టడం తెలంగాణ సంప్రదాయం అని, ఇందులో భాగంగా ఆడబిడ్డలకు ఇందిరమ్మ చీరలను పంచాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రక్రియకు సంబంధించి ప్రతీ నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించాలని ఆదేశించారు. నియోజకవర్గాల్లోని అన్ని మండల కేంద్రాల్లో విడతల వారీగా ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో ఇందిరమ్మ చీరల పంపిణీ చేపట్టాలన్నారు. పండగ వాతావరణంలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టాలన్నారు.

## మహిళల ఉన్నతి– తెలంగాణ ప్రగతి

ఇందిరా మహిళా శక్తి పేరిట చీరల పంపిణీ" కార్యక్రమం



నిర్వహించాలని సీఎం సూచించారు. ప్రతి ఒక్కరికి చీరల పంపిణీ సమాచారాన్ని అందించాలన్నారు. స్వయం సహాయక మహిళా సంఘాలకు ఇప్పటివరకు 27 వేల కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు ఇచ్చామని వెల్లడించారు. ఉచిత బస్సు సౌకర్యం కల్పించడమే కాకుండా మహిళలనే బస్సులను నిర్వహించుకునేలా ఇందిరా మహిళా శక్తి పేరుపై మహిళా సంఘాలకు బస్సులు అందజేయడం జరిగిందన్నారు. స్కూల్స్ లో యూనిఫారం కుట్టే బాధ్యత మహిళా సంఘాలకే అప్పగించామని, దీని ద్వారా వారికి 30 కోట్ల రూపాయల ఆదాయం వచ్చిందని చెప్పారు. రూ. 554 కోట్ల రూపాయల విలువ చేసే అమ్మ ఆదర్శ పాఠశాల పనులను మహిళా సంఘాలకు అప్పగించామని, అలాగే మహిళా సంఘాలకు పెట్రోల్ పంపులు, సోలార్ విద్యుత్ యూనిట్లు ఏర్పాటు చేసి వారిని ఆర్థికంగా నిలబెట్టేలా చేశాం అన్నారు. పాడి కొనుగోలు ద్వారా 80 కోట్ల రూపాయలు అర్జించేలా చేశాం అని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలలో ఇందిర మహిళా శక్తి క్యాంటీన్లు, శిల్పారామంలో 3 ఎకరాల్లో ఇందిరా మహిళా శక్తి బజార్ ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. స్వయం సహాయక మహిళా సంఘాలు తయారుచేసిన ఉత్పత్తులకు ఆన్ లైన్ మార్కెట్ కల్పించేందుకు అమెజాన్ తో సంప్రదింపులు చేస్తున్నామని అదేవిధంగా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మహిళలు తయారు చేసిన ఉత్పత్తులకు గుర్తింపు తెచ్చే ప్రయత్నం చేస్తున్నామని, కోటి మంది మహిళలలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళుతోందని సీఎం స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్లు మహిళలకు సంబంధించిన పూర్తి వివరాలతో ప్రతీ మహిళకు ఇందిరమ్మ చీరలు అందేలా పారదర్శకంగా పంపిణీ చేయాలనీ సూచించారు. ఈ సమాచారం భవిష్యత్తులో అందించే మరిన్ని పథకాలకి ఉపయోగపడాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో బుధవారం నుండి డిసెంబర్ 9 వరకు ఇందిరమ్మ చీరల పంపిణీ ఉంటుందని, అలాగే మార్చి 1 నుంచి 8 వరకు పట్టణ ప్రాంతాల్లో ఇందిరమ్మ చీరల పంపిణీ ఉంటుందని, వివాదాలకు తావు లేకుండా ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రక్రియ పూర్తి చేయాలని చెప్పారు. వీసీలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నన్ను బట్టి విక్రమార్క, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్, సెక్రటరీ దేవసేన తదితరులు మాట్లాడారు. జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్ కు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు సంచిత్ గంగ్వార్, శ్రీను, డిఆర్డిఏ మొగులప్ప, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు అరుంధతి, అన్ని మండల సమాఖ్య పాల్గొన్నారు.

# సాండ్ బజార్ ద్వారా ఇసుక అక్రమ రవాణా నియంత్రణ

## రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 19:

సాండ్ బజార్ ఏర్పాటు ద్వారా ఇసుక అక్రమ రవాణా నియంత్రించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. బుధవారం జిల్లాలోని చెన్నూరు మండలం బావురావుపేట గ్రామంలో ఏర్పాటు చేసిన సాండ్ బజార్ ను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య, అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ, ఇసుక అక్రమ రవాణాను నియంత్రించేందుకు సాండ్ బజార్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఇసుక అక్రమ రవాణా చేసే వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గత సంవత్సరం కంటే 18 శాతం అధికంగా పన్ను వసూలు జరిగిందని, ఈ అభివృద్ధిలో అధికారుల పాత్ర అభినందనీయమని తెలిపారు. ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమం ద్వారా అర్హులైన నిరుపేదలకు సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని, ఇందులో భాగంగా గృహజ్యోతి పథకం ద్వారా అర్హులైన లబ్ధిదారులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తుందని తెలిపారు. 500 రూపాయలకు రాయితీ గ్యాస్ సిలిండర్ అందించడంతో పాటు మహిళల కొరకు చేపట్టిన ఉచిత బస్సు ప్రయాణం పథకంలో ఇప్పటి వరకు 8 వేల కోట్ల రూపాయలు ప్రభుత్వం రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థకు అందించిందని తెలిపారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా వైద్యసేవల విలువను 10 లక్షల రూపాయలకు పెంచి అందించడంతో పాటు ముఖ్యమంత్రి సహాయ నిధి అందించడం జరుగుతుందని తెలిపారు. నిరుపేదల సంక్షేమం కోసం రేషన్ కార్డుల పంపిణీ చేపట్టి జిల్లాలో దాదాపు 20వేల నూతన రేషన్ కార్డులను అందించడంతో పాటు చౌక ధరల దుకాణాల ద్వారా రేషన్ కార్డుదారులకు 12 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి సన్న బియ్యం అందించడం జరిగిందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా 8 వేల ఇండ్లు గ్రౌండింగ్ చేయబడి, 5 వేల ఇండ్లు బేస్ మెంట్ స్థాయి వరకు నిర్మాణాలు జరిగి బిల్లుల చెల్లింపులు జరిగాయని తెలిపారు. నిరుపేదలకు విద్య, వైద్యం భారం కాకూడదని లక్ష్యంతో ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో చెన్నూరు నియోజకవర్గంలోని సోమనపల్లిలో 250 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ఇంటిగ్రేటెడ్ పాఠశాలను మంజూరు చేసి పనులు కొనసాగుతున్నాయని, ప్రభుత్వ పాఠశాలలలో అవసరమైన మరమ్మత్తులు, ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. చెన్నూరు లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అభివృద్ధి పనుల కొరకు 2 కోట్ల 50 లక్షల రూపాయలు, జూనియర్ కళాశాల కొరకు 1 కోటి 50 లక్షల రూపాయలు మంజూరు చేసి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. చెన్నూరు లో 50 పడకల ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు ప్రభుత్వానికి సమర్పించడం జరిగిందని తెలిపారు. చెన్నూరు ప్రాంతంలో డయాలసిస్ ప్లాంట్ ఏర్పాటు చేసి 6 యంత్రాల ద్వారా బాధితులకు వైద్య సేవలు



అందించడం జరుగుతుందని, గ్రామాలలో సోలార్ లైట్లు ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, సాండ్ బజార్ ద్వారా ఇసుక అక్రమ రవాణాను అరికట్టి ప్రణాళిక బద్ధంగా వినియోగదారులకు ఇసుకను అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ఇసుకను ఉచితంగా అందిస్తుందని, ప్రభుత్వ భవనాల నిర్మాణాలకు ఇసుక తరలింపులో జాగ్రత్తలు వహిస్తున్నామని తెలిపారు. ఇందారం ప్రాంతం నుండి మందమర్రి, భీమారం, జైపూర్ ప్రాంతాలకు, కోటపల్లి నుండి టిజిఎండిసి ద్వారా వినియోగదారులకు ఇసుకను అందించడం జరుగుతుందని తెలిపారు. ఆన్ లైన్ బుకింగ్ లో అందిన వివరాల ప్రకారం వినియోగదారులకు ఇసుక పంపిణీ జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. చెన్నూరు మండలం కిష్టంపేట గ్రామంలోని రైతు వేదికలో అధికారులతో కలిసి మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ, ప్రభుత్వం మహిళల అభివృద్ధి, సంక్షేమం కొరకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. గడిచిన 2 సంవత్సరాలలో ఉచిత బస్సు ప్రయాణం ద్వారా మహిళలకు 8 వేల కోట్ల రూపాయల లబ్ధి చేకూరిందని తెలిపారు. స్వయం సహాయక సంఘాలకు 21 వేల కోట్ల రూపాయలు వడ్డీ లేని రుణ సదుపాయాన్ని కల్పించి ఆర్థిక అభివృద్ధికి ప్రోత్సహించిందని, 30 లక్షల రూపాయల చొప్పున 16 ఎలక్ట్రిక్ బస్సులను అందించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థినీ, విద్యార్థులకు ఏకరూప దుస్తుల తయారీకి స్వయం సహాయక సంఘాల మహిళలకు అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు. మహిళలు ఆర్థిక స్వావలంబన పొందే విధంగా అనేక కార్యక్రమాలు చేపట్టి అమలు చేస్తుందని తెలిపారు. అనంతరం చెన్నూరు మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో డివిజన్, మండల స్థాయి అధికారులతో ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ, ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి దిశగా ప్రభుత్వం అనేక కార్యక్రమాలను చేపడుతుందని, ప్రతి పథకాన్ని మారుమూల ప్రాంతాలకు తీసుకువెళ్లి అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ ఫలాలు అందే విధంగా అధికార యంత్రాంగం సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు, గృహ జ్యోతి, ఆసరా పింఛన్లు, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, గ్రామాలలో అంతర్గత రహదారులు, పారిశుద్ధ్యం ఇతర అన్ని రంగాలపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సదుపాయాల కల్పన దిశగా అధికారులు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు పుస్తక పఠన నైపుణ్యం పెంపొందించుకోవాలి

**జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైని**

గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా మెహేంది , ముగ్గుల పోటీలు







అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

ఖమ్మం : విద్యార్థులు పుస్తక పఠన నైపుణ్యం పెంపొందించుకోవాలని గ్రంథాలయాలలో విస్తృతమైన పరిజ్ఞానం కలిగే పుస్తకాలు అందుబాటులో ఉంటాయని గ్రంథాలయ సేవలు వినియోగించుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైని సూచించారు . గ్రంథాలయ వారోత్సవాల ఆరవ రోజు విశిష్ట అతిథిగా హాజరై మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన సర్వసాలని పుస్తకాలు వార్త పత్రికలు చదివి జ్ఞానం పెంచుకోవాలని అన్నారు . అనంతరం పాఠశాల విద్యార్థులకు గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా ముగ్గుల పోటీలు , మెహేంది పోటీలు నిర్వహించారు . ఖమ్మం నగరం కి చెందిన పలు ప్రభుత్వ ప్రవేట్ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు . ఈ గ్రంథాలయ వారోత్సవాలలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కరుణ కుమారి , గ్రంథాలయ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కేవిఎస్ఎల్ ఎన్ రాజు , సెక్రటరీ ఇమామ్ , గ్రంథాలయ సంస్థ ఉద్యోగులు జె భాస్కర్ , సిహెచ్ శ్రీనివాస్ , ఎస్ లలిత , కుమారి , అఖిల్ , సుమలత , విజయ కుమారి , నాగలక్ష్మి , రవిబాబు , భూక్యా బాబు , రోహిత్ తదితరులు పాల్గొన్నారు .

# వయో వృద్ధులు తమ శేష జీవితాన్ని ఆనందంగా గడిపేందుకు తోడ్పాటు అందివ్వాలి

(అక్షర కలం, నారాయణపేట, జిల్లా, ప్రతినిధి నవంబర్,19.)

నారాయణపేట: వయోవృద్ధుల పట్ల ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ చూపాలని, వారు తమ శేష జీవితాన్ని ఆనందంగా గడిపేందుకు మనందరం వారికి తోడ్పాటు అందివ్వాలని నారాయణ పేట ఆర్డీఓ రామచంద్రనాయక్ కోరారు. అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వారోత్సవాలలో భాగంగా బుధవారం మహిళా, శిశు,దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఆర్డీఓ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ వయోవృద్ధుల వేడుకలు -2025 కార్యక్రమంలో పాల్గొన్న ఆర్డీఓ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతీ ఇంట్లో ఉన్న వయోవృద్ధుడు ఒక జ్ఞాన భాండాగారమని పేర్కొన్నారు. ముసలోళ్ళు అయిపోయారు వాళ్ళేకేం తెలుసులే అనే ధోరణి అందరిలో ఉంటుందని, ఈ అభిప్రాయాన్ని తాను ఏకీభవిస్తానని అన్నారు. కానీ వారి అనుభవం నేర్పిన పాఠాల ముందు మనం దేనికి సరి తూగం అన్నారు. ఏ తల్లిదండ్రి అయినా తమ పిల్లలు తమ వృద్ధాప్యంలో తమకు ఏదో చేస్తారని ఆశించరని, తమ కొడుకులు గొప్పగా ఉండాలని, కీర్తి ప్రతిష్టలతో జీవించాలని కోరుకుంటారని తెలిపారు. కానీ ఈ మధ్య పత్రికలలో డబ్బు కోసం తల్లి ని చంపిన తనయుడు, ఆస్తి కోసం తండ్రిని కడతేర్చిన తనయుడు అనే వార్తలు వస్తుండటం చూసి ఎంతో బాధ కలుపుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబంలో తల్లి తండ్రి, కొడుకు,కోడలు, మనవడు, మనవరాలు ఇలా అందరూ కలసి ఉండటంలో ఉన్న ఆనందం వేరేలా ఉంటుందని ఆయన అభిప్రాయ పడ్డారు. వయోవృద్ధులకు కూడా కొన్ని హక్కులు ఉన్నాయని, వాటిపై అవగాహన పెంచుకోవాలని ఈ సందర్భంగా ఆర్డీఓ సూచించారు. వయో వృద్ధులైన తల్లిదండ్రులను పట్టించుకోని వారిపై చర్యలు తీసుకునే అధికారం సిటిజన్ యాక్ట్ లో ఉందని ఆయన చెప్పారు. పిల్లలకు ఇచ్చిన ఆస్తిని కూడా వయో వృద్ధులు తిరిగి తాము పొందే అవకాశం ఆ యాక్ట్ కల్పిస్తుందని తెలిపారు. అలాగని అందరూ అలా ఉంటారని తాను అనుకోవడం లేదన్నారు. ఒకవేళ వయో వృద్ధులను పట్టించుకోకుండా, వారి పోషణ భారం చూసుకోకుండా ఉండే వారిపై ఆర్డీఓ కార్యాలయంలో ఫిర్యాదు చేస్తే విచారించి వయోవృద్ధులకు తగిన న్యాయం చేస్తామని ఆర్డీఓ భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ కలెక్టర్ ఫణి కుమార్ మాట్లాడుతూ.. మీకు, మీ వయసుకు ఉన్న అనుభవం ముందు ఏమీ మాట్లాడలేను అన్నారు. వయోవృద్ధులు తమ శక్తి మేరకు చిన్న చిన్న ఆరోగ్య చిట్కాలు, వ్యాయమం, నడక వంటివి చేయాలని, జిల్లా కేంద్రంలో వయోవృద్ధుల కోసం ప్రత్యేకంగా ఒక పార్కు కూడా ఉందని గుర్తు చేశారు. వయోవృద్ధులు తమకు ఎలాంటి సమస్య ఉన్నా ఎల్డర్ లైన్ 14567 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి చెప్పాలని కోరారు. సీనియర్ సిటిజన్స్ ఆత్మారాం ఏడికే, సుదర్శన్ రెడ్డి సీనియర్ సిటిజన్స్ యాక్ట్ గురించి క్లుప్తంగా వివరించారు. ఒకరిద్దరు సీనియర్ సిటిజన్స్ జిల్లా కేంద్రంలో ఏదైనా ప్రభుత్వ స్థలం ఉంటే అందులో వయోవృద్ధుల సంక్షేమ భవనాన్ని నిర్మించే ఏర్పాటు చేయాలని ఆర్డీఓను కోరారు. అనంతరం వయోవృద్ధుల వారోత్సవాలలో భాగంగా నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన విజేతలకు అతిథులందరూ బహుమతులను అందజేశారు. కార్యక్రమ అనంతరం వయోవృద్ధులకు భోజన వసతి కల్పించారు. ఈ



కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ శైలజ, డిపిఆర్ఓ ఎం. ఏ. రషీద్, ఐఎంఏ జిల్లా అధ్యక్షుడు డా. మల్లికార్జున్, డీ డబ్ల్యు ఓ ఉద్యోగులు సాయి, డిసిపివో కరిష్మా, చైల్డ్ లైన్ సమన్వయకర్త నర్సింలు, భారతి, సఖి కేంద్రం, వృద్ధాశ్రమం సిబ్బంది, అంగన్ వాడీ సూపర్ వైజర్లు, టీచర్లు పాల్గొన్నారు.

# 'సామినేని హత్య'పై దశలవారీ పోరాటాలు

## నిందితుల అరెస్ట్ కు 25న నిరసన దీక్ష

## ఇది ముమ్మాటికీ రాజకీయ హత్యే..!

## రాష్ట్రవ్యాప్త ఉద్యమాలకు పార్టీల నిర్ణయం

## సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం

## హాజరైన బీఆర్ఎస్, సీపీఐ, సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్, న్యూడెమోక్రసీ నేతలు

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

చింతకాని మండలం పాతర్లపాడు గ్రామ మాజీ సర్పంచ్, సీపీఐ(ఎం) ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ మాజీ సభ్యులు సామినేని రామారావు హత్యకేసు విచారణ పక్కదోవ పట్టేలా సాగుతోందని, ఘటన జరిగి 20 రోజులైనా నిందితులను అరెస్టు చేయటంలో పోలీసుల నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ 25వ తేదీన దీక్ష చేపట్టాలని వివిధ పార్టీలు, ప్రజాసంఘాల నేతలు పిలుపునిచ్చారు. సీపీఐ(ఎం) మధిర డివిజన్ కమిటీ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు అధ్యక్షతన ఖమ్మంలోని సుందరయ్య భవనంలో బుధవారం ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్




సమావేశానికి (బీర్ఎస్, సీపీఐ, సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్, న్యూడెమోక్రసీ, వివిధ ప్రజాసంఘాల నేతలు హాజరయ్యారు. రామారావు హత్యపై దశలవారీ పోరాటాలు చేపట్టాలని నిర్ణయించారు. రాష్ట్రవ్యాప్తంగా సమష్టి ఉద్యమానికి పిలుపునిచ్చారు.

### కుట్రపూరిత కోణంలో విచారణ: పోతినేని సుదర్శన్ రావు

కుట్రపూరిత కోణంలో రామారావు హత్యకేసు విచారణ సాగుతోందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు ఆరోపించారు. హత్య జరిగిన అక్టోబర్ 31వ తేదీన రామారావు సతీమణి స్వరాజ్యం ఫలానా వారు ఈ హత్యకు పాల్పడ్డారని పోలీసులకు ఫిర్యాదు చేసినా హంతకులను, కుట్రపన్ని హత్య చేయించిన వారిని ఇంతవరకూ అరెస్టు చేయలేదన్నారు. పోలీసు విచారణ హంతకులను, హత్యకు కుట్రదారులను పట్టుకునే పద్ధతిలో కాకుండా రామారావు కుటుంబం పైనో, ఆయన జీవితకాలం విశ్వసించిన పార్టీపైననో నేరం మోపే పద్ధతిలో సాగుతోందన్నారు. పిటిషన్ లో పేర్కొన్న నేరస్తులను ఇప్పటి వరకూ ఒక్కసారి కూడా విచారించలేదన్నారు. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ఒత్తిడి వల్ల నిందితుల నిర్ధారణలో జాప్యం జరుగుతోందన్నారు. నిందితులు అధికార పార్టీకి చెందిన వారు కావటంతో కేసు విచారణ సరిగా చేయకుండా పోలీసులు నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. రామారావు హంతకులను వెంటనే అరెస్టు చేయని పక్షంలో రాష్ట్రవ్యాప్త ఆందోళనలకు పిలుపునిస్తామని, ఈ నిరసనలకు కలిసి రావాల్సిందిగా ఆయా పార్టీల నేతలకు పోతినేని విజ్ఞప్తి చేశారు.

### కిరాయి హత్యం సంస్కృతి




### ప్రమాదకరం : తాతా మధుసూదన్

కిరాయి హత్యల సంస్కృతిని ఆదిలోనే తుంచకపోతే మిగతాపార్టీల నాయకులకూ ప్రమాదమని ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్ ఆందోళన వ్యక్తం చేశారు. రామారావు హత్యను రాష్ట్ర సమస్యగా పరిగణించి తీవ్రంగా ఖండించాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ భావ ఘర్షణకు మాత్రమే ప్రాధాన్యం ఇస్తుంది తప్ప భౌతిక దాడులకు తమపార్టీ మద్దతు ఉండదన్నారు. హత్య జరిగి 20 రోజులైనా నిందితులను అరెస్టు చేయకపోగా.. పక్కదోవ పట్టేలా విచారణ సాగిస్తున్న పోలీసు అధికారులను బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. మధిర, పాలేరు నియోజకవర్గంలో అక్రమ పద్ధతుల్లో కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. ఉపముఖ్యమంత్రి సతీమణి మల్లు నందిని షాడో ఎమ్మెల్యేగా వ్యవహరిస్తున్నదన్నారు. విచారణలో జాప్యం ప్రభుత్వ, పోలీసుయంత్రాంగానికి సిగ్గు చేటన్నారు. జిల్లాలో ముగ్గురు మంత్రులుండి ఓ మంచి మనిషిని పొట్టన పెట్టుకున్న నిందితులను అరెస్టు చేయలేకపోతుండటాన్ని తప్పుబట్టారు. రామారావు హత్యోదంతంపై చేసే ఎలాంటి కార్యక్రమాలకైనా బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రకటించారు.

### ఇదీ ముమ్మాటికీ రాజకీయహత్యే: సండ్ర వెంకటవీరయ్య

రామారావుది ముమ్మాటికీ రాజకీయహత్యేనని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. కిరాయి హత్యల సంస్కృతిని ఖండించాల్సిందేనన్నారు. మధిర నియోజకవర్గంలోనే మరో హత్యోదంతం గోవిందాపురం కేసు విచారణ ట్రయల్ రన్ జరుగుతుంటే పబ్లిక్ ప్రాసిక్యూటర్ ను తప్పించటాన్ని బట్టి అధికారపార్టీ కేసుల విచారణను ఏరకంగా పక్కదోవ పట్టిస్తుందో అర్థం చేసుకోవచ్చన్నారు.

### న్యాయబద్ధ విచారణ చేయాలి : లింగాల కమలరాజ్

రాజకీయ హత్య కాదేమో..! అని ప్రజలను నమ్మించే ధోరణిలో కాంగ్రెస్ తీరు ఉందని జడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమలరాజ్ ఆరోపించారు. ఈ కేసు విచారణ న్యాయబద్ధంగా సాగటం లేదన్నారు. తలైవీ (భట్టి సతీమణి) మెప్పు కోసం పోలీసు యంత్రాంగం పని చేస్తోందన్నారు. ఉన్నత రాజకీయ నాయకునిగా వేషం ఉంటే సరిపోదు... దాని వెనుక ఉన్న ద్వేషానికి నిదర్శనమే మధిర నియోజకవర్గంలో సాగుతున్న హత్యల పరంపర అని వ్యాఖ్యానించారు.

### పక్కదారి పట్టేలా విచారణ: దండి సురేష్

రామారావు హత్యకేసు పక్కదారి పట్టేలా విచారణ సాగుతోందని సీపీఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ ఆరోపించారు. రామారావు హత్యను తమ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. కేసు విచారణలో పోలీసు, ప్రభుత్వయంత్రాంగం తీరు అనుమానించేలా ఉందన్నారు.

విచారణలో ఉద్దేశపూర్వక జాప్యం: గోకినేపల్లి వెంకటేశ్వర్లు

అధికారపార్టీ ఒత్తిడికి తలొగ్గి నిందితులను పట్టుకోవటంలో పోలీసులు ఉద్దేశపూర్వక జాప్యం చేస్తున్నట్టుగా కనిపిస్తోందని సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వర్లు ఆరోపించారు. ఆధిపత్యం కోసం హత్యచేసినట్టు స్పష్టంగా కనిపిస్తున్నా.. ఇలా రాజకీయ హత్యకాదని అంటే మరి ఎలాంటి హల్యో నిరూపించాల్సిన బాధ్యత ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క పైనే ఉందన్నారు.

### హత్యలతో కమ్యూనిస్టుల వెనక్కు నెట్టలేరు : లక్ష్మీనారాయణ

రాజకీయ హత్యకాకపోతే మకేంటనేది? నిరూపించాల్సిన బాధ్యత పోలీసులపై ఉందని సీపీఐ(ఎంఎల్ ) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి కోలా లక్ష్మీనారాయణ ప్రశ్నించారు. హత్యలతో కమ్యూనిస్టులను వెనక్కునెట్టలేదని అన్నారు. మధిర నియోజకవర్గంలో ఇరుగుతున్న హత్యలకు భట్టి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో సామినేని రామారావు కుమారుడు విజయ్, టీడీపీ జిల్లా నాయకులు కేతినేని హరీశ్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాచెర్ల భారతి, బండి రమేశ్, కళ్యాణం వెంకటేశ్వరరావు, వై.విక్రమ్, బొంతు రాంబాబు, మాదినేని రమేశ్. యర్రా శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు మెరుగు సత్యనారాయణ, సీనియర్ నాయకులు ఎం. సుబ్బారావు. ఎన్డీ నేతలు పరకాల లక్ష్మి, ముత్యాలు, జాన్ రెడ్డి, బచ్చలకూర రఖాన్సీ, కొల్లేటి నాగేశ్వరరావు, పీడీఎస్ యూ నాయకులు వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ క్రీడాకారులకు ఎల్లవేళలా సహకారం

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎన్ పి ఎల్ 6 పోస్టర్ ఆవిష్కరన

అక్షరకలం ప్రతినిధి, నల్గొండ

గ్రామీణ ప్రాంత క్రీడాకారులకు ఎల్లవేళలా తాను సహకారం అందిస్తానని రాష్ట్ర రోడ్డు, భవనాలు, సినిమాటో గ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. నల్గొండ పట్టణంలోని ఎన్జీ కళాశాలలో ఈ నెల 28 నుంచి డిసెంబర్ 12 వరకు కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగే ఎన్పిఎల్ 6 పోస్టర్ ను నల్గొండ మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ తో పాటు నిర్వాహకులతో కలిసి మంత్రి బుధవారం సెక్రటేరియట్లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ టోర్నమెంట్ కు అన్ని విధాలుగా సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఇలాంటి క్రీడలు గ్రామీణ ప్రాంత క్రీడాకారులకు ఎంతో దోహదం చేస్తాయని అన్నారు. నల్గొండ మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, లు మాట్లాడుతూ మట్టిలో మాణిక్యాలను వెలికి తీయడానికి ఇలాంటి క్రీడలు ఎంతో దోహదం చేస్తాయని అన్నారు. క్రీడాకారులంతా ఈ టోర్నమెంట్ లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. టోర్నమెంట్ పాల్గొనే విజేతలకు మొదటి బహుమతిగా రూ. 2,22,222, ద్వితీయ బహుమతి గా రూ. 1,11,111అందచేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు ఆంగోతు ప్రదీప్ నాయక్, కేసాని వేణుగోపాల్ రెడ్డి, నిర్వాహకులు బోనగిరి ప్రభాకర్, ముత్తినేని నాగేశ్వరరావు, పాలకూరి శ్రీధర్, గంజి గిరి, కోమటిరెడ్డి శేఖర్ రెడ్డి, సాయి, చిన్ని రంగ, మధు,నవీన్ రెడ్డి నాని తదితరులు పాల్గొన్నారు.



# వయోవృద్ధుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

## తల్లిదండ్రులను చూసుకోవలసిన బాధ్యత పిల్లలదే

### డిఆర్ఓ అశోక్ రెడ్డి

### త్వరలోనే డే కేర్ సెంటర్ ప్రారంభం

అక్షరకలం ప్రతినిధి, నల్గొండ



వయోవృద్ధుల సంక్షేమం కోసం తీవ్ర ప్రయత్నాలుచేయడం జరుగుతుందని వారి సంక్షేమం పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరిస్తుందని ఇంచార్జి డిఆర్ఓ అశోక్ రెడ్డి తెలిపారు. ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయిలో నవంబర్ 12 నుండి 19 వరకు వారోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. బుధవారం జిల్లా స్థాయి సమావేశాన్ని కలెక్టరేట్ కాన్ఫరెన్స్ నందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా రెవిన్యూ అధికారి వై. అశోక్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. జిల్లాలో వయోవృద్ధుల సంక్షేమం కోసం తీవ్రంగా ప్రయత్నాలు చేయడం జరుగుతుందని వారి సంక్షేమం పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరిస్తుందని వీరికి ఆసరా పెన్షన్ తో పాటు మెరుగైన జీవనశైలి కోసం, సౌకర్యాలు కల్పించడం కోసం ప్రభుత్వం అన్ని శాఖల సమన్వయం తో పని చేస్తుందని వయోవృద్ధుల కోసం ఉచిత ఆశ్రమం స్థల కేటాయింపు జరిగిందని అన్నారు. అదేవిధంగా తల్లిదండ్రులను చూసుకోవలసిన బాధ్యత వారి పిల్లలదేనని వారి పట్ల రెవెన్యూ మరియు పోలీస్ శాఖ ప్రత్యేక చొరవతో వీరి కేసుల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. వయవృద్ధుల సంక్షేమం కోసం త్వరలోనే డే కేర్ సెంటర్ ని ప్రారంభం కోసం సన్నాహాలు జరుగుతున్నాయని ఆయన అన్నారు. జిల్లా సంక్షేమ అధికారిని కృష్ణవేణి మాట్లాడుతూ కుటుంబ సభ్యుల ప్రేమ అనురాగాలు ఉన్నప్పుడు వృద్ధులకు మరో బాల్యం లాంటిదని అన్నారు. వీరి కోసం జిల్లాలో టోల్ ఫ్రీ నెంబర్ పని చెస్తుందని కేసులను సత్వర పరిష్కారం కోసం కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా విశిష్ట సేవలు అందించిన వయోవృద్ధులకు సన్మాన కార్యక్రమని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సముద్రాల మల్లికార్జున్, కార్యదర్శి సుదర్శన్ రెడ్డి, సీనియర్ సిటిజన్ అసోసియేషన్ నాయకులు, జిల్లా అదనపు వైద్యాధికారి వేణుగోపాల్ రెడ్డి, మహిళా శిశు వికలాంగుల వయోవృద్ధుల శాఖ ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ మునగాల నాగిరెడ్డి, శ్రీకాంత్, సునీల్, కార్యాలయ సిబ్బంది వెంకట్ రెడ్డి, బాలయ్య, సునీత, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి



అక్షరకలం - నల్గొండ టౌన్

భారత దేశ మొట్టమొదటి మహిళా మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతిని బుధవారం నల్గొండ పట్టణంలోని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ తదితరులు ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, మార్కెట్ చైర్మన్ జూకూరి రమేష్, డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, పలువురు మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్,యువజన కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన విత్తన చట్టం 2025 పై అవగహన మరియు సూచన సలహాలు సేకరణ కార్యక్రమం .



సూర్యాపేట అక్షర కలం



జిల్లా కలెక్టరేట్ కార్యాలయం సూర్యాపేట నందు నూతన విత్తన చట్ట ముసాయిదా బిల్లు 2025 కు సంబంధించి రైతులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు, విత్తన డీలర్లు సీడ్ ప్రొడక్షన్ ఆర్గనైజర్స్, డిస్ట్రిబ్యూటర్లు , వ్యవసాయ అధికారులు మరియు ఉద్యాన శాఖ అధికారుల సమక్షంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విద్యాలయం, కంప సాగర్ కృషి విజ్ఞాన కేంద్రం వారు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించబడినది కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త చంద్రశేఖర్ గారు మరియు డాక్టర్ శ్రీధర్ గారు సీనియర్శాస్త్రవేత్త వ్యవసాయ పరిశోధన స్థానం కంపసాగర్ గారు నూతన విత్తన చట్ట విధివిధానాలు విశదీకరించారు. హాజరైన అధికారులు , విత్తన డీలర్లు, విత్తన ఉత్పత్తిదారులు మరియు రైతులు, నాణ్యమైన విత్తనము రైతులకు అందించుటకు కావలసిన సలహాలు సూచనలు తెలియజేయడం జరిగింది. ఈ సలహాలను సూచనలను వ్యవసాయ యూనివర్సిటీ ద్వారా భారత ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో డిఏఓ శ్రీధర్ రెడ్డి గారు డిహెచ్ఎస్ఓ నాగయ్య గారు వ్యవసాయ అధికారులు, ఉద్యాన శాఖ రైతులు ఇతరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యం తీసుకొచ్చి మద్దతు ధర పొందాలి

### కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

అక్షరకలం సూర్యాపేట

పి ఏ సి ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే పెన్ పహాడ్ మండలం అనంతారం, నారాయణగూడెం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ సందర్శించి తేమ శాతాన్ని పరిశీలించారు. ధాన్యం లో గడ్డి, తాలు, దుమ్ము, మట్టి పెల్లలు లేకుండా శుభ్రపర్చి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకొని రావాలని కోరారు. ధాన్యం మిల్లులకు తరలించిన వెంటనే కొనుగోలు వివరాలను ట్యాబ్ లో నమోదు చేస్తే వేగవంతంగా రైతులకు డబ్బులు అకౌంట్ లో జమ చేయవచ్చు అని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక ఉచితం ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక ఉచితంగా అందజేయటం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.అనంతారం గ్రామంలో ఇందిరమ్మ లబ్ధిదారులు రాపర్తి రేణుక, తాళ్లూరి రమాదేవి ల ఇంటి నిర్మాణమును పరిశీలించారు.ఇందిరమ్మ ఇండ్లు మంజూరైనా లబ్ధిదారులు సంబంధిత తహసీల్దార్ కార్యాలయం లో దరఖాస్తు ఇస్తే ఇసుక ఉచితంగా ఇస్తారని రవాణా ఖర్చులు లబ్ధిదారులు భరించాలని తెలిపారు. ఇంకా ఎన్ని రోజులలో ఇల్లు పూర్తి అవుతుంది? ఎన్ని డబ్బులు అకౌంట్ లో జమ అయినాయి? అని కలెక్టర్ లబ్ధిదారులను అడగగా రెండు రోజుల క్రితమే స్లాబ్ వేశామని ఇంకో 40 రోజులలో పూర్తి చేస్తామని,ఇప్పటికి రెండు విడతలలో రెండు లక్షల రూపాయలు అకౌంట్ లో జమ అయ్యాయని కలెక్టర్ కు తెలిపారు.స్లాబ్ కు, ఇంటి గోడలకు ఎక్కువ రోజులు నీరు పెట్టి క్యూరింగ్ చేస్తే గోడలు, స్లాబ్ మన్నికగా ఉంటాయని కలెక్టర్ సూచించారు.అక్కడే ఉన్న విద్యార్థిని నీ పేరేంటి? ఎక్కడ, ఏ తరగతి చదువు తున్నావ్? అని అడగగా పేరు వంశీ అని, ప్రభుత్వ పాఠశాలలో నాల్గవ తరగతి చదువుతున్నాను అని కలెక్టర్ కు తెలిపాడు. బాగా చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని నోట్ బుక్స్, పెన్నులు ఇచ్చారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ లాల్ నాయక్, ఎంపిడిఓ జానయ్య, ఏ ఓ అనిల్, హౌసింగ్ ఏ ఈ నాగరాజు, ఏ ఈ ఓ శ్రావణి, పంచాయతీ కార్యదర్శి సోమయ్య, పి ఏ సి ఎస్ కార్యదర్శి సైదులు తదితరులు ఉన్నారు.





## జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా వాహనాల తనిఖీలు..

అనుమానాస్పద వ్యక్తుల ఫింగర్ ప్రింట్ మొబైల్ చెక్ ద్వారా వేలిముద్రలు సేకరణ..

మద్యం మత్తులో పట్టుబడిన వారిపై కేసులు నమోదు..

రోడ్డు ప్రమాదాలను అరికట్టే దిశగా మరింత పటిష్టమైన భద్రత చర్యలు..

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:





రాత్రివేళల్లోపెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను అరికట్టే దిశగా మరింత పటిష్టమైన భద్రత చర్యలు చేపట్టాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పోలీస్ ఆదేశాల మేరకు మంగళవారం రాత్రి పోలీసులు ఎక్కడికక్కడ మోహరించి డ్రంకన్ అండ్ డ్రైవ్, వాహన తనిఖీలు చేపట్టారు.అనుమానాస్పద వ్యక్తుల ఫింగర్ ప్రింట్ మొబైల్ చెక్ ద్వారా వేలిముద్రలు సేకరించారు. మద్యం సేవించి పట్టుబడిన వాహనదారులను న్యాయస్థానంలో జైలు శిక్ష, జరిమానాలు విధించేలా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నారు.జిల్లాలో గుర్తించిన బ్లాక్ స్పాట్లలో బ్యారికేడింగ్, ప్రమాద సంకేత సూచిక బోర్డులు, స్టాపర్స్, సిగ్నల్ లైట్స్, బ్లింకింగ్ లైట్స్ ఏర్పాటు చేసి ప్రమాద నివారణ చర్యలను చేపట్టారు.జాతీయ రహదారులపై నియంత్రణ లేని నిర్లక్ష్యమైన రాష్ డ్రైవింగ్, హెల్మెట్ ధరించకపోవడం, మద్యం మత్తులో డ్రైవ్, ట్రిబుల్ రైడింగ్ చేయడం ద్వారానే ద్విచక్ర వాహనదారులు ఎక్కువ సంఖ్యలో ప్రమాదానికి గురై మరణిస్తున్నారని నివేదికలు చెపుతున్న నేపథ్యంలో అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రతి రోజు ఖచ్చితంగా డ్రంకెన్ %డ% డ్రైవ్ తనిఖీలు, హెల్మెట్లు ధరించని వాహనదారులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని, తద్వారా ప్రమాదల సంఖ్య తగ్గించవచ్చని పోలీస్ అధికారులకు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశించారు.ముఖ్యంగా మద్యం మత్తులో రోడ్లపైకి వస్తున్న కొందరు వాహనదారులు, ఇతరుల ప్రాణాలకు ముప్పు తెస్తున్నారని, ఈ క్రమంలోనే ఇలాంటి వారిపై పోలీసులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు.ఎక్కడైనా వాహనం బ్రేక్డౌన్ అయిన అప్పుడు పక్కన రాళ్లు చెట్టుకొమ్మలు పెడుతున్నారని, రాత్రి సమయాలలో అవి కనపడక ఆగి ఉన్న వాహనాలను ఢీకొట్టడం జరుగుతోందని, దానివల్ల కూడా ప్రమాదాల తీవ్రత పెరుగుతోంది అన్నారు..

## ఘనంగా మైనార్టీ సెల్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ జయంతి వేడుకలు

అక్షర కలం/భద్రాచలం



భారతదేశ తొలి మహిళా ప్రధాని ఇందిరాగాంధీ నూట ఎనిమిదో వ జయంతి సందర్భంగా భద్రాచలం స్థానిక బ్రిడ్జి సెంటర్లో గల ఇందిరాగాంధీ విగ్రహానికి భద్రాచలం పట్టణ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ ఆధ్వర్యంలో పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. భద్రాచలం పట్టణ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్కే అలీమ్, మాట్లాడుతూ భారతదేశ తొలి మహిళా ప్రధాని ఇందిరాగాంధీ హరితవిప్లవం. పేదరిక నిర్మూలనకు ఎంతో కృషి చేసిన ఘనత ఆమెకే దక్కిందని ఇందిరమ్మ అంటే ఇప్పటికీ పేదల సంక్షేమ సిద్ధాంతం ఈ ప్రజాపాలనకు ఆమెస్ఫూర్తిదాయకంఅనితెలియ జేశారు. ఈ కార్యక్రమానికి భద్రాచలం నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు యం డి ఆరీఫ్, భద్రాచలం పట్టణ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ గౌరవ అధ్యక్షులు ఎస్కే ఉస్మాన్, పట్టణ అధ్యక్షులు ఎస్కే అలీమ్. ప్రధాన కార్యదర్శి ఎస్కే ఖాసీం పాషా, ఉపాధ్యక్షులు మొహమ్మద్ అలీ, రియాజ్ .సీనియర్ నాయకులు ఎస్కే మస్తాన్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ యమ్ డి బాబాజీ, తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

## రూ. 40 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి



అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

ఖమ్మం: ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటళ్లలో అత్యవసర వైద్య చికిత్స పొందిన పేదలను ఆర్థికంగా ఆదుకునేందుకు.. తన సిఫారసుతో మంజూరైన 125 సిఎంఆర్ఎఫ్ చెక్కులను ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి బుధవారం నగరంలోని గట్టయ్య సెంటర్ లో గల క్యాంప్ కార్యాలయంలో పంపిణీ చేశారు. తద్వారా.. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల లబ్ధిదారులకు రూ.40లక్షల మేరకు లబ్ధి చేకూరింది. ఈ సందర్భంగా ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. పేదల ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం భరోసాగా నిలుస్తోందని అన్నారు. అత్యవసర వైద్య చికిత్సల కోసం ఇప్పటికే అనేకమందికి ఎల్ ఓ సి లు మంజూరు చేసామని పేర్కొన్నారు. అర్హులైన పేదలందరికీ.. ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి లబ్ధి కలిగేలా కృషి చేస్తానని అభయమిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు మానుకొండ రాధాకిషోర్, మద్ది మల్లారెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, టీపీసీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ, ఇమామ్ భాయ్, పలువురు కార్పొరేటర్లు, ప్రజా సంఘాల బాధ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు



అక్షర కలం/ భద్రాచలం



చర్ల మండలం కుదునూరు మరియు సత్యనారాయణ పురం మరియు చర్ల మరియు మేడివాయ మరియు గొమ్ముగూడెం గ్రామంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్నరకం ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావురైతులు, మండల అధికారులు, మండల నాయకులు సమన్వయంతో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు చేతుల మీదుగా కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారుయం ఎల్ ఎ మాట్లాడుతూ రైతే రాజు అన్న నినాదంతో రైతు కష్టపడి పండించిన పంటను కొనుగోలు కేంద్రానికి తీసుకొచ్చిన వెంటనే అధికారులు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మండల అధికారులు, మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పేదవాడి ఆకలి తీర్చిన ఇందిరాగాంధీ.

- ఘనంగా ఇందిరా గాంధీ జయంతి ఉత్సవాలు.

- నారాయణపేట జిల్లా కాంగ్రెస్ నాయకులు, సూర్య మోహన్ రెడ్డి.



(అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి, నవంబర్,19.)

మరికల్: నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలో బుధవారం, ఇందిరా గాంధీ కూడలిలో, ఇందిరా గాంధీ జయంతి వేడుకలు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు సూర్య మోహన్ రెడ్డి, ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ విషయమై నాయకులు సూర్య మోహన్ రెడ్డి,బెలగొంది వీరన్న, పట్టణ అధ్యక్షులు, హరీష్ కుమార్, మాట్లాడుతూ ఇంద్ర గాంధీ సేవలు చిరస్మరణీయమని, భారత తొలి మహిళా ప్రధానిగా ఆమె చేసిన సేవలు చిరస్మరణీయమని గుర్తు చేసారు. బీద బలహీన వర్గాల కోసం రోటి , కప్డ, మకాన్, అనే నినాదంతో బీదవారికి ఉచిత భూములను సొంత ఇంటి నిర్మాణాలు పై కృషిచేసిన ఒక గొప్ప ప్రధానిగా పేరు ప్రఖ్యాతలు సంపాదించారు. ఇంతటి మహాను భావురాయులైన ఆమెను కొంతమంది చంపడం చాలా బాధాకరమని వారు గుర్తు చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ పరిపాలన లో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయించి ప్రతి గ్రామంలో ఎంతోమంది ఇల్లు లేని వారికి ఇండ్ల నిర్మాణానికి సహకారం ఇవ్వడం చాలా గొప్ప విషయమని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు కాటెకొండ ఆంజనేయులు,అంజిల్ రెడ్డి, ఒబిసి జిల్లా అధ్యక్షులు గొల్ల కృష్ణయ్య, రాజు, జంగిటి రవి, టైసన్ రాఘవేంద్ర, పెంట మీది రాఘవేందర్, పోలమని రామకృష్ణ, బొంత మొగిలి, పి. రామకృష్ణారెడ్డి, గోవర్ధన్ , చెన్నయ్య, మంగలి రఘు, బి. రఘు, మేస్త్రి కురుమన్న, శ్రీనివాసులు, గొల్ల ఆంజనేయులు, అల్లా బకష్, షాకీర్, తదితర నాయకులు పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్ పట్టివేత: ఏ ఎస్ ఐ అరుణ్

(అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి, నవంబర్,19.)



దామరగిద్ద: దామరగిద్ద పోలీస్ స్టేషన్ పరిధిలో ఏలాంటి పర్మిషన్ లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్ యజమాని, డ్రైవర్ లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఏఎస్ఐ అరుణ్ తెలిపారు. టిప్పర్ డ్రైవర్ సవారి అశోక్ , తండ్రి, రాములు, షేర్నపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి షేర్నపల్లి నుండి మొగల్మడకకు అక్రమంగా ఇసుక తరలిస్తుంటే లోకుర్తి వద్ద దామరగిద్ద పోలీసులు పట్టుకొని పోలీస్ స్టేషన్ కి తరలించి డ్రైవర్ సవారి అశోక్, ఓనర్ ఏం శివకుమార్ గౌడ్, జాజాపూర్ గ్రామానికి చెందిన వ్యక్తులపై కేసు నమోదు చేయడం జరిగిందని ఏ ఎస్ ఐ తెలిపారు.

# బాలల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలి

- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

(అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి, నవంబర్ 19.)

నారాయణపేట: నారాయణ పేట జిల్లాలోని బాలల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా పని చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు అన్నారు. మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ- జిల్లా బాలల సంరక్షణ విభాగం ఆధ్వర్యంలో బాలల హక్కుల వారోత్సవాల్లో భాగంగా బుధవారం కలెక్టరేట్ లో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా స్థానిక సంస్థ హాజరై స్ఫూర్తిదాయక అభిప్రాయంతో సంతకం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... బాలల హక్కుల సంరక్షణలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంచిత్ గా%శీ%గ్వర్, డిప్యూటీ కలెక్టర్లు శ్రీరామ్ ప్రణీత్, ఫణి



కుమార్, ఎస్. డీ.సీ రాజేందర్ గౌడ్, మిషన్ భగీరథ ఈ ఈ రంగారావు, డీ పీ ఆర్ వో ఎం.ఏ. రషీద్, ఇతర శాఖల జిల్లా అధికారులు, డిసిపివో కరిష్మా , చైల్డ్ హెల్ప్ లైన్ సమన్వకర్త నర్సింహులు, జిల్లా బాలల సంరక్షణ సిబ్బంది, చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బంది, సఖి సిబ్బంది ఈ సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో "ఇందిర మహిళ శక్తి చీరల పంపిణీ"

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

అక్షరకలం సూర్యాపేట



బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి హైదరాబాద్ నుండి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ,సహచర మంత్రులు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావుల తో కలిసి ఇందిర మహిళ శక్తి చీరల పంపిణీ కార్యక్రమం పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళలను ఆర్థికంగా స్థిర



పడేందుకు పెట్రోల్ బంక్ లు, సోలార్ పవర్ ప్లాంట్స్, ఆర్ టి సి లో బస్సుల లీజ్,వడ్డీలేని రుణాలు,బ్యాంక్ లింకేజి ద్వారా రుణాలు,స్త్రీ నిధి ద్వారా రుణాలు,యూనిఫామ్స్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు ఇలా అన్ని రకాలుగా అవకాశాలు కల్పిస్తున్నదని, మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు ఐక్యతతో ఉండి వాటిని సద్వినియోగం చేసుకోని ఆదాయం వచ్చేలా ఉపయోగించుకోవాలని కోరారు. ఇప్పటికే జిల్లాలో కొత్తగా 7,000 మంది మహిళలు ఎస్ హెచ్ జి లో చేరారని ఇంకా ఎవరైనా ఉంటే ఎస్ హెచ్ జి లో చేరేలా కృషి చేయాలని అన్నారు.బ్యాంకు లో, ఏ పి ఎం, వి ఏ ఓ లతో ఏమైనా సమస్య వస్తే వెంటనే పిర్యాదు చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన ఇందిర మహిళ శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని సమన్వయము చేసుకుంటూ ఎవరికీ అసౌకర్యం కల్గకుండా విజయవంతం చేయాలని కోరారు. అంతకు ముందు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫెరెన్స్ లో మాట్లాడుతూ ఇందిరాగాంధీ సందర్భంగా కోటి మంది మహిళలకు కోటి ఇందిరమ్మ చీరల పంపిణీని ప్రారంభించుకున్నాం. ఆడబిడ్డలకు సారె, చీర పెట్టడం తెలంగాణ సంప్రదాయం . ఇందులో భాగంగా ఆడబిడ్డలకు ఇందిరమ్మ చీరలను పంచాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రక్రియకు సంబంధించి ప్రతీ నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించాలి. నియోజకవర్గాల్లోని అన్ని మండల కేంద్రాల్లో విడతల వారీగా ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో ఇందిరమ్మ చీరల పంపిణీ చేపట్టాలి. పండగ వాతావరణంలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టాలి . "మహిళల ఉన్నతి- తెలంగాణ ప్రగతి- ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ" కార్యక్రమం పేరుతో ఇందిరమ్మ చీరల పంపిణీ చేపట్టండి. ప్రతి ఒక్కరికి చీరల పంపిణీ సమాచారాన్ని అందించండి.స్వయం సహాయక మహిళా సంఘాలకు ఇప్పటివరకు 27 వేల కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు ఇచ్చాము. ఉచిత బస్సు సౌకర్యం కల్పించాము. అంతేకాక మహిళలే బస్సులను నిర్వహించుకునేలా ఇందిరా మహిళా శక్తి పేరుపై మహిళా సంఘాలకు బస్సులు ఏర్పాటు చేశాము. స్కూల్స్ లో యూనిఫారం కుట్టే బాధ్యత మహిళా సంఘాలకే అప్పగించాం . దీని ద్వారా వారికి 30 కోట్ల రూపాయల ఆదాయం వచ్చింది. 554 కోట్ల రూపాయల విలువ చేసే అమ్మ ఆదర్శ పాఠశాల పనులను మహిళా సంఘాలకు అప్పగించాము. మహిళా సంఘాలకు పెట్రోల్ పంపులు, సోలార్ విద్యుత్ యూనిట్లు ఏర్పాటు చేసి వారిని ఆర్థికంగా నిలబెట్టేలా చేసాము. పాడి కొనుగోలు ద్వారా 80 కోట్ల రూపాయలు అర్జించేలా చేసాం. ప్రభుత్వ కార్యాలయాలలో ఇందిర మహిళా శక్తి క్యాంటీన్లు, శిల్పారామంలో 3 ఎకరాల్లో ఇందిరా మహిళా శక్తి బజార్ ఏర్పాటు చేశాం. స్వయం సహాయక మహిళా సంఘాలు తయారుచేసిన ఉత్పత్తులకు ఆన్ లైన్ మార్కెట్ కల్పించేందుకు అమెజాన్ తో సంప్రదింపులు చేస్తున్నాం . జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మహిళలు తయారు చేసిన ఉత్పత్తులకు గుర్తింపు తెచ్చే ప్రయత్నం చేస్తున్నాం. కోటి మంది మహిళలలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళుతోంది . జిల్లా కలెక్టర్లు మహిళలకు సంబంధించిన పూర్తి వివరాలతో ప్రతీ మహిళకు ఇందిరమ్మ చీరలు అందేలా పారదర్శకంగా పంపిణీ చేయాలి. ఈ సమాచారం భవిష్యత్తులో అందించే మరిన్ని పథకాలకి ఉపయోగపడాలి. గ్రామీణ ప్రాంతాల్లో బుధవారం నుండి డిసెంబర్ 9 వరకు ఇందిరమ్మ చీరల పంపిణీ ఉంటుంది. మార్చి 1 నుంచి 8 వరకు పట్టణ ప్రాంతాల్లో ఇందిరమ్మ చీరల పంపిణీ ఉంటుంది . వివాదాలకు తావు లేకుండా ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రక్రియ పూర్తి చేయాలని చెప్పారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్, సెక్రటరీ దేవసేన తదితరులు మాట్లాడారు.జిల్లా నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ కు అదనపు కలెక్టర్ కే సీతారామారావు,ఇంచార్జి డి ఆర్ డి ఓ శిరీష ,డి పి ఓ యాదగిరి, అదనపు డి ఆర్ డి ఓ సురేష్,ఇతర జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు,జిల్లా సమాఖ్య బాధ్యులు, పలువురు సహాయక మహిళా సంఘాల అధ్యక్షులు హాజరయ్యారు.

# బాల్య వివాహాల నిర్మూలన అందరి బాధ్యత



(అక్షర కలం, నారాయణపేట జిల్లా, ప్రతినిధి, నవంబర్,19.)

నారాయణ పేట: జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలన అందరూ సమిష్టిగా కృషి చేసి బాల్య వివాహ రహిత జిల్లాగా నారాయణపేటను మార్చాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. మహిళాభివృద్ధి- శిశు సంక్షేమ శాఖ-జిల్లా బాలల సంరక్షణ విభాగం ఆధ్వర్యంలో జిల్లాలో బాల్యవివాహాల నిర్మూలనే లక్ష్యంగా బాలల రక్షణ పట్ల, వారి విద్య , సంరక్షణ,ఎదుగుదల, జిల్లా ఆకృతిని ప్రతిబింబించేలా రూపొందించిన లోగోను కలెక్టర్ తన ఛాంబర్ లో బుధవారం ఆవిష్కరించారు. బాల్య వివాహాలను అరికట్టేందుకు అందరూ సహకరించాలని, బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలను క్షేత్రస్థాయిలో అందరికీ అవగాహన కల్పించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సంచిత్ గాంగ్వర్, శ్రీను, ఆర్డిఓ రామ్ చందర్, డిప్యూటీ కలెక్టర్లు శ్రీరామ్ ప్రణీత్, ఫణి కుమార్, డీ పీ ఆర్ వో రషీద్, భగీరథ ఈ ఈ రంగా రావు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ శ్రీధర్, కోస్గి తహసిల్దార్ బక్క శ్రీనివాస్, జిల్లా బాలల సంరక్షణ అధికారిని కరిష్మా పాల్గొన్నారు.

# ప్రజానాట్యమండలి ఎనిమిదవ మహాసభల కరపత్రం ఆవిష్కరణ

అక్షరకలం - నల్గొండ టౌన్

నల్లగొండ జిల్లా కేంద్రంలో దొడ్డి కొమరయ్య భవన్ ముందు ప్రజానాట్యమండలి నల్లగొండ జిల్లా ఎనిమిదవ మహాసభల కరపత్రని బుధవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి కుమ్మరి శంకర్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున మాట్లాడుతూ దశాబ్దాల ప్రజా చైతన్య ప్రవాహం ప్రజానాట్యమండలి ప్రజానాట్యమండలని అన్నారు. నీటికి చలనం ఉంటేనే ఏటికి వరదొస్తుంది నిప్పున జ్వలనం ఉంటేనే గుప్పున మంటొస్తుంది అన్నారు.. సినారే. నీటికి చైతన్యం, చలనం, నిప్పుకు చైతన్యం జ్వలనం ప్రకృతికైనా సమాజానికైనా ఈ చైతన్యమే పూర్వ గమన సాధనం. ఆ చైతన్యానికి ప్రతిరూపంగా 82 సంవత్సరాలు ప్రజల జీవితంలో విడదీయరాని భాగమై వ్యక్తికరించే సువిశాల మధ్యమం ప్రజానాట్యమండలి అన్నారు. అక్కడ విజ్ఞానం వికాసం, వినోదం, విషాదం, సంతోషం, సుఖం, దుఃఖం, సాహసం, సౌందర్యం వంటి అనేక చైతన్యాలకు దర్శిస్తాడు మనిషి ఆ దర్శనం ఎంత విస్తృతమైతే ఎంత ఉన్నతమైతే చైతన్యం అంతటి ప్రవాహ వేగం అందుకుంటుంది. అది నేటికీ అతి ముఖ్య సామాజిక అవసరం అని వారన్నారు. ఈ నేపథ్యంలో నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఉన్న గ్రామీణ జానపద



కళాకారులకు తట్టి లేపేందుకు కళాకారుల్లోని చైతన్యాన్ని నింపేందుకు నైజాం నిరంకుశంతో పై పాటలతో తూటాలై పేలిన మాడుగులపల్లి మండల కేంద్రంలో 2025 డిసెంబర్ డిసెంబర్ 6, 7 తేదీలలో జిల్లా ఎనిమిదవ మహాసభలు, ప్రజా సంస్కృతిక ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ ఉత్సవాలకు గ్రామీణ జానపద కళాకారులు ఆటపాట పల్లె సిద్ధులు డప్పుల దరువులు, కోలాటం, బుర్రకథలు, ఒగ్గు కథలు పాటలతో సాంస్కృతిక జాతర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డిసెంబర్ 6న మొదటిరోజు వెయ్యి మందితో ప్రజాసంస్కృతిక జానపద ఉత్సవాలు నిర్వహిస్తున్నట్టు డిసెంబర్ 7న మహాసభ 500 మందితో నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. ఈ మహాసభలు విజయవంతం చేయాలని కరపత్ర ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమడలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి, పాల్గొన్నారు.

# పదవతరగతి వార్షిక పరీక్షలో ప్రతి ఒక్కరు ప్రతి సబ్జెక్ట్ లో 70 శాతం మార్కులు సాధించేలా పరీక్షలకు సిద్ధం అవ్వాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

అక్షరకలం సూర్యాపేట

మంగళవారం పెన్ పహాడ్ మండలం అనంతారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి పదవ తరగతి విద్యార్థులతో తెలుగు, ఇంగ్లీష్ చదివించి నోట్ బుక్స్ పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ చదువు ప్రాధాన్యత, పదవ తరగతి ప్రాముఖ్యతను ఆయన తెలియజేస్తూ పదవ తరగతిలో మంచి మార్కులు వచ్చేందుకు బాగా కష్టపడి చదవాలని, జీవితంలో ఏదైనా సాధించేందుకు పదవ తరగతి తొలిమెట్టు అని అన్నారు. దీనివల్ల అనుకున్న కళాశాలలో ఇంటర్లో సీటు వస్తుందని, అంతేగాక ఉపాధి ,ఉద్యోగాలకు పదవ తరగతి మార్కులే ముఖ్యమని చెప్పారు. పరీక్షల పట్ల భయం లేకుండా చదవాలని, దానివల్ల తప్పులు లేకుండా రాస్తే మంచి మార్కులు వస్తాయని, ఇందుకు భయాన్ని వదిలివేయాలని, ఏ రోజు పాఠాలు ఆరోజు సాయంత్రం తిరిగి ఒకసారి చదువుకోవాలని, ఎక్కువ సార్లు ప్రాక్టీస్ చేయాలని సూచించారు.. ఒక అంశం పట్ల సమాచారం తెలిస్తే భయం అనేది ఉండదని, ఆత్మవిశ్వాసంతో చదవడం వల్ల అనుకున్నది సాధించవచ్చని అన్నారు. అదనపు



తరగతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకువాలని ఏదైనా సబ్జెక్ట్ లో సందేహాలుంటే ఉపాధ్యాయులు ద్వారా నివృత్తి చేసుకోవాలని, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. జీవితంలో ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ఆ లక్ష్య సాధన కోసం కృషి చేయాలని ఆయన విద్యార్థులకు సూచించారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ లాలు నాయక్, ఎంపిడిఓ జానయ్య, ఎం ఈ ఓ రవి,ప్రధాన ఉపాధ్యాయులు రవీందర్, ఉపాధ్యాయులు ,తదితరులు ఉన్నారు.



# సచివాలయం లో హెల్త్ క్యాంప్ ను ప్రారంభించిన మంత్రి దామోదర్ రాజనర్సింహా:





**హైదరాబాద్: నవంబర్ 19 ,**

( అక్షర కలం న్యూస్): రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా హైదరాబాద్ లోని డా. బి ఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం లోని మూడో అంతస్థులో సెక్రటేరియట్ ఉద్యోగుల ఆరోగ్య సంరక్షణ కోసం రేనోవా హాస్పిటల్స్ అద్వర్యం లో ఏర్పాటు చేసిన ఆల్ బేస్డ్ గా మెగా కార్డియాక్ హెల్త్ క్యాంపు ను ప్రారంభించారు. ఈ హెల్త్ క్యాంపు లో సచివాలయ ఉద్యోగుల అసోసియేషన్ ఆద్వర్వం లో వచ్చిన ఉద్యోగులకు రేనోవా హాస్పిటల్ అద్వర్యం లో వచ్చిన వైద్య సిబ్బంది అత్యాధునిక ఎక్విప్ మెంట్ సాయం తో బీపి , జిఆర్బిఎస్, ఈసిజీ , టూడి ఈకో పరీక్షలను నిర్వహించారు . కార్డియాలజీ , జనరల్ ఫీజిషన్ సేవలను ఉచిత కన్సల్టేషన్ సేవలను ఉద్యోగులకు అందించారు .ఈ సందర్బంగా మంత్రి దామోదర్ రాజనర్సింహా మాట్లాడుతూ ..మారుతున్న జీవన శైలిలలో భాగంగా ఉద్యోగులు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు . ఉద్యోగుల ఆరోగ్యాన్ని కాపాడే బాధ్యత ప్రభుత్వానికుందన్నారు మంత్రి దామోదర్ రాజనర్సింహా. సచివాలయ ఉద్యోగులకు హెల్త్ క్యాంపు పెట్టి వైద్య సేవలను , పరీక్షలను ఉచితంగా అందించిన రేనోవా ఆసుపత్రి వైద్య సిబ్బంది ని మంత్రి దామోదర్ రాజనర్సింహా అభినందించారు.

# తల్లిదండ్రుల పోషణ, సంరక్షణ తీసుకోవాల్సిన భాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**అక్షరకలం సూర్యాపేట**

సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని సమావేశం మందిరంలో నిర్వహించిన అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవం -2025 కు ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో వయో వృద్దులకు సంబందించిన చట్టాలు, పథకాలు అమలుకు జిల్లా యంత్రాంగం ప్రత్యేక చొరవ తీసుకొని ముందుకు వెళ్తున్నామని తెలిపారు. పెన్షన్ కు సంబంధించిన అకౌంట్ లోని డబ్బులను సైబర్ నేరగాలు ఫోన్ చెసి ఓటీపీ ద్వారా డబ్బులు దొంగలిస్తున్నారని, సైబర్ మోసాల పట్ల సీనియర్ సిటిజన్స్ అప్రమత్తం గా ఉండాలని సూచించారు. సూర్యాపేట జిల్లాలో 50 లక్షల రూపాయలతో ఓల్డ్ ఏజ్ హెూం త్వరలో పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొస్తామని అలాగే మల్టి సర్వీస్ డే కేర్ సెంటర్ ను కూడా ప్రారంభిస్తామని తెలిపారు. అత్యవసర వైద్య చికిత్స అవసరం ఉన్న వారికోసం ఆలనా పాలన ద్వారా ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్నామని, పి హెచ్ సి ల ద్వారా బి పి, షుగర్ ల వైద్య పరీక్షలుచేసి ఉచితంగా మందులు అందజేస్తున్నామని,డోర్ టూ డోర్ ఫివర్ సర్వే చేసినప్పుడు సీనియర్ సిటిజెన్స్ యొక్క వివరాలు సేకరిస్తున్నాన్నామని అలాగే అల్నికో ద్వారా ఏక్విప్ మింట్స్ అందజేస్తున్నామని అన్నారు. వయస్సు పెరిగే కొద్దీ సంతోషంగా జీవించాలి కాబట్టి పెద్దల ను కుటుంబ సభ్యులు ఆప్యాయతతో, ప్రేమ తో పలకరిస్తే వారు చాలా సంతోషంగా ఉంటారని సూచించారు. జిల్లాలో చాలా మంది స్వతంత్ర సమర యోధులు ఉన్నారని అభివృద్ధిలో



మీ పాత్ర ఉందని మీ అనుభవాలు యువతకు తెలియజేసి వారిని ముందుకు తీసుకెళ్లాలని ఈ సందర్బంగా కలెక్టర్ కోరారు. తదుపరి వివిధ రంగాలకు చెందిన ప్రముఖ సీనియర్ సిటిజెన్స్ ను ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమమునకు జిల్లా అదనపు కలెక్టర్ కే సీతారామారావు, అదనపు ఎస్పి రవీందర్ రెడ్డి, డి డబ్ల్యూ ఓ నరసింహారావు,డి పి ఓ యాదగిరి, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ చంద్ర శేఖర్, డి సి హెచ్ ఎస్ వెంకటేశ్వర్లు, సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ ఆర్.సీతారామయ్య, బోల్లు రాంబాబు ,విద్యాసాగర్, హమీద్ ఖాన్, క్రిష్ణ రెడ్డి,అధికారులు సిబ్బంది తదితరులు హాజరైనారు.



# చదువుతోనే “సమస్తం”

### కష్టపడి ఇందిరాగాంధీ ప్రధాని అయ్యారు

### పేద ప్రజల సంక్షేమానికి గరీబి హఠావో నినాదాన్ని తీసుకువచ్చారు

### ఇందిరాగాంధీ లాగా కష్టపడి చదివి ఉన్నత స్థానానికి వెళ్ళాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



### గ్రంథాలయ వారోత్సవాలలో పాల్గొన్న కలెక్టర్

### వివిధ పోటీలలో గెలుపొందిన విధార్థులకు బహుమతులు అందజేత



**అక్షరకలం ప్రతినిధి, నల్గొండ**

చదువుతోనే అన్ని సాధ్యమవుతాయని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ఈనెల 14 నుండి 20 వరకు నిర్వహిస్తున్న 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా బుధవారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రంలోని జిల్లా గ్రంథాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా జిల్లా కలెక్టర్ స్వర్గీయ భారత ప్రధాని ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకొని ఏర్పాటుచేసిన ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థినులనుద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎంతో కష్టపడి ఇందిరాగాంధీ ప్రధాని అయ్యారని, పేద ప్రజల సంక్షేమానికి గరీబి హఠావో నినాదాన్ని తీసుకువచ్చారని, ఆమెకు అనేక భాషలలో ప్రావీన్యురాలని, తండ్రి జవహర్లాల్ నెహ్రూ ప్రధాని అయినప్పటికీ ఆమె స్వయంగా కష్టపడి ప్రధానమంత్రి అయ్యారని, ఇందిరాగాంధీ లాగా కష్టపడి చదివి సమాజంలో మంచి స్థానానికి రావాలని ఆమె విద్యార్థినిలకు పిలుపునిచ్చారు. చదువు ద్వారానే ఇవన్నీ సాధ్యమవుతాయని, ఏదైనా సాధించాలనే తపన, కోరిక ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలని, చిన్నప్పుడు కష్టపడితే పెద్దయ్యాక సంతోషంగా ఉంటారని, గొప్ప ఆలోచనలు, కష్టాలు ఎదుర్కొనే మనస్తత్వం కలిగి ఉంటే తప్పనిసరిగా భవిష్యత్తులో ఉన్నత స్థానంలో ఉంటారని అన్నారు. మనసుకు ఎంతో శక్తి ఉంటుందని, మనసులో ఏమనుకుంటే అది సాధ్యమవుతుందని తెలిపారు. జిల్లా గ్రంథాలయ సంస్థ ప్రస్తుత భవనం సరిపోనందున గతంలో ఉన్న టౌన్ హాల్ స్థానంలో బాలికలకు, బాలురకు వేరు వేరుగా ప్రత్యేకంగా ఫ్లోర్లు నిర్మించి అక్కడ గ్రంథాలయాన్ని ఏర్పాటు చేసే ఆలోచనలో ఉన్నామని, ఇందుకు సంబంధించిన పూర్తి ప్రాజెక్ట్ రిపోర్ట్ సిద్ధం చేయడం జరిగిందని కలెక్టర్ వెల్లడించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు డాక్టర్ ఎం. ఆఫీస్ ఖాన్ మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞానాన్ని అందిస్తాయని, నల్గొండ జిల్లా కేంద్ర గ్రంథాలయ ప్రస్తుత భవనం సరిపోనందున కొత్త బిల్డింగ్ మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. జిల్లా గ్రంథాలయ సంస్థ సెక్రటరీ బాలమ్మ, బాలుర, బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్ సిబ్బంది, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్తినిలకు బహుమతులు అందజేశారు.

# ఆడబిడ్డలకు సారె, చీర పెట్టడం తెలంగాణ సంప్రదాయం

### ఆడబిడ్డలకు ఇందిరమ్మ చీరలను పంచాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం

### పంపిణీ ప్రక్రియకు నియోజకవర్గానికి ప్రత్యేక అధికారిని నియమించాలి


### స్వయం సహాయక మహిళా సంఘాలకు 27 వేల కోట్ల రుణాలు

### కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యం

### రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**అక్షరకలం ప్రతినిధి, నల్గొండ**

ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా కోటి మంది మహిళలకు కోటి ఇందిరమ్మ చీరల పంపిణీని ప్రారంభించుకున్నాం. ఆడబిడ్డలకు సారె, చీర పెట్టడం తెలంగా ణ సంప్రదాయమని సిఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. భాగంగా ఆడబిడ్డలకు ఇందిరమ్మ చీరలను పంచాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రక్రియకు సంబంధించి ప్రతీ నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించాలి. నియోజకవర్గాల్లోని అన్ని మండల కేంద్రాల్లో విడతల వారీగా ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో ఇందిరమ్మ చీరల పంపిణీ చేపట్టాలి. పండగ వాతావరణంలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టాలని వీడియో కాన్ఫిరెన్స్ లో జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి హైదరాబాద్ నుండి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, సహాచర మంత్రులు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావుల తో కలిసి ఇందిర మహిళ శక్తి చీరల పంపిణీ కార్యక్రమం పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్బంగా సిఎం మాట్లాడుతూ మహిళల ఉన్నతి- తెలంగాణ ప్రగతి- ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం పేరుతో ఇందిరమ్మ చీరల పంపిణీ చేపట్టండి. ప్రతి ఒక్కరికి చీరల పంపిణీ సమా చారాన్ని అందించండి. స్వయం సహాయక మహిళా సంఘాలకు ఇప్పటివరకు 27 వేల కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు ఇచ్చాము. ఉచిత బస్సు సౌకర్యం కల్పించాము. అంతేకాక మహిళలే బస్సులను నిర్వహించుకునేలా ఇందిరా మహిళా శక్తి పేరుపై మహిళా సంఘాలకు బస్సులు ఏర్పాటు చేశామని తెలిపారు. స్కూల్స్ లో యూనిఫారం కుట్టే బాధ్యత మహిళా సంఘాలకే అప్పగించాం. .దీని ద్వారా వారికి 30 కోట్ల రూపాయల ఆదాయం వచ్చింది. 554 కోట్ల రూపాయల విలువ చేసే అమ్మ ఆదర్శ పాఠశాల పనులను మహిళా సంఘాలకు అప్పగించాము. మహిళా సంఘాలకు పెట్రోల్ పంపులు, సోలార్ విద్యుత్ యూనిట్లు ఏర్పాటు చేసి వారిని ఆర్థికంగా నిలబెట్టేలా చేసాము. పాడి కొనుగోలు ద్వారా 80 కోట్ల రూపాయలు అర్జించేలా చేసాం. ప్రభుత్వ కార్యాలయాలలో ఇందిర మహిళా శక్తి క్యాంటీన్లు, శిల్పారామంలో 3 ఎకరాల్లో ఇందిరా మహిళా శక్తి బజార్ ఏర్పాటు చేశాం. స్వయం సహాయక మహిళా సంఘాలు తయారుచేసిన ఉత్పత్తులకు ఆన్ లైన్ మార్కెట్ కల్పించేందుకు అమెజాన్ తో సంప్రదింపులు చేస్తున్నాం అన్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో



మహిళలు తయారు చేసిన ఉత్పత్తులకు గుర్తింపు తెచ్చే ప్రయత్నం చేస్తున్నాం. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళు తోంది. జిల్లా కలెక్టర్లు మహిళలకు సంబంధించిన పూర్తి వివరాలతో ప్రతీ మహిళకు ఇందిరమ్మ చీరలు అందేలా పారదర్శకంగా పంపిణీ చేయాలి. ఈ సమాచారం భవిష్యత్తులో అందించే మరిన్ని పథకాలకి ఉపయోగపడాలి. గ్రామీణ ప్రాంతాల్లో బుధవారం నుండి డిసెంబర్ 9 వరకు ఇందిరమ్మ చీరల పంపిణీ ఉంటుంది. మార్చి 1 నుంచి 8 వరకు పట్టణ ప్రాంతాల్లో ఇందిరమ్మ చీరల పంపిణీ ఉంటుంది. వివాదాలకు తావు లేకుండా ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రక్రియ పూర్తి చేయాలని చెప్పారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నన్ను బట్టి విక్రమార్క, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్, సెక్రటరీ దేవసేన తదితరులు మాట్లాడారు.

## చీరల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంచేయాలి.....

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ఇందిర మహిళ శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి హైదరాబాద్ నుండి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, సహాచర మంత్రులు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావుల తో కలిసి ఇందిర మహిళ శక్తి చీరల పంపిణీ కార్యక్రమం పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దేందుకు అన్ని రకాలుగా అవకాశాలు కల్పిస్తున్నదని, మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు ఐక్యతతో ఉండి వాటిని సద్వినియోగం చేసుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన ఇందిర మహిళ శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. జిల్లా నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ కు స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, ఇతర జిల్లా అధికారులు, జిల్లా సమాఖ్య బాధ్యులు, పలువురు సహాయక మహిళా సంఘాల అధ్యక్షులు హాజరయ్యారు.



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955